# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, జూలై 16, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- V నంబరు -- 1

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 25

## FRIDAY, THE 16th JULY, 2004

**12 L.A. I (II) S. VOL-- V No. - 1**

**25 - Ashada , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

## ( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు పందొమ్మిదవ రోజు )

## శుక్రవారము, జూలై 16, 2004

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**16-7-2004**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. ప్రభుత్వ బిల్లు

    2004, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా సంఘాల బిల్లు

(ప్రతిపాదించబడినది)

5. సభా సమక్షములో పెట్టిన పత్రములు

6. కమిటీల నివేదికలు సమర్పణ

   1. ఫిర్యాదుల సంఘం నివేదిక
   2. పశువులదాణా మరియు కృత్రిమ గర్భధారణకు సంబంధించి సభా సంఘం నివేదిక
   3. శిశువుల రవాణాకు సంబంధించి సభా సంఘం నివేదిక
   4. రాయల సీమలో జి.ఓ.నెం.610 పై రెండవ మధ్యంతర నివేదిక

7. అనధికార తీర్మానము

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   బలహీనవర్గాల ఇళ్ల నిర్మాణ పథకములో జరిగిన అవినీతి అక్రమాల గురించి

----------

## సభా కార్యక్రమము

**( సభాపతి అధ్యక్ష స్థానం వహించగానే తెలుగుదేశం, బి.జె.పి., జనతాపార్టీ సి.పి.ఐ. పార్టీల సభ్యులు తమ స్థానాలలో లేచి నిలుచుని తమ తమ ఎడ్జర్నమెంట్ మోషన్స్‌పై చర్చకు అనుమతించవలసిందిగా కోరారు )**

MR.SPEAKER: I have received Adjournment Motion given notice of by Sri N.Janardhan Reddy and others regarding release of water to Krishna delta with particular reference to release of 50 tmc of water from Almatti reservoir to meet the demands of farmers in the State and it is disallowed.

I have received one more Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding need to bring pressure on Karnataka Government for release of water from Almatti dam to rescue the agitated farmers of delta area of Krishna for supply of water for agriculture purpose and is disallowed.

I have received another Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu regarding the need to shift the Engineering College back to rural Metpalli Assembly Constituency from outskirts of

Hyderabad, or to establish a new college as the local students are facing lot of inconvenience and it is disallowed. You can come under a different rule. I will consider that.

SRI K.RAMULU: I have given a short notice question also. That has been listed.

MR.SPEAKER: Yes, I will look into it. ఎడ్జర్నమెంట్ మోషన్స్ మీద చర్చ వుండదు. Kindly take your seats. Anyway, today, the Floor Leaders' meeting is there on Law and Order. These issues can be sorted out there.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): సర్, ఇది లా అండ్ ఆర్డర్‌కు సంబంధించింది కాదు.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు డిమాండ్స్ ఇరిగేషన్ సబ్జక్ట్ మీదనే వున్నాయి. మీరు డిమాండ్స్‌లో మాట్లాడవచ్చు.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, ఈ ఇస్యూ డిమాండ్స్ మీద చర్చించి కూర్చుంటే సరిపోదు. కృష్ణా పరీవాహక ప్రాంతంలో వుండే రైతులు – రాయలసీమ, కోస్తా, తెలంగాణా ప్రాంతాలలో వుండే వారందరూ తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నారు, ఊరేగింపులు చేస్తున్నారు, ధర్నాలు చేస్తున్నారు. ఆల్ పార్టీ మీటింగ్ కూడా జరిగింది, ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట ఆందోళన జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు ఇరిగేషన్ డిమాండ్స్ వున్నాయి, ఇంకా చాలా ఎజండా వుంది.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, గవర్నమెంట్ కూడా దీనిపై ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నట్లుగా కనపడుతోంది, మంత్రిగారు పాజిటివ్‌గా సంకేతాలు ఇస్తున్నారు. రైతులకు మనం మనోధైర్యం ఇచ్చినట్లుగా కూడా వుంటుంది.

MR.SPEAKER: Please let us get back to the Question Hour. ఈ రోజు నాన్ అఫిషియల్ బిజినెస్ కూడా వుంది. ఈ రోజు అజెండా కూడా చాలా వుంది.

శ్రీ పి.కేశవ్ : నల్గొండ జిల్లా నుంచి కృష్ణా డెల్టా వరకూ రైతులందరూ వెయిట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు డిమాండ్స్ చాలా వున్నాయి. During the reply by the Minister, he will reply to your query also. ఇరిగేషన్ డిమాండ్స్ మీద సమగ్రంగా చర్చించవచ్చు. దాని మీద మినిస్టర్ గారు రిప్లయ్ చెబుతారు. మీ ఆందోళనకు సమాధానం మినిస్టర్ గారి జవాబులో దొరుకుతుంది. Please take your seat now.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ జి.కిషన్ రెడ్డి : ప్రభుత్వం ఇప్పటికే కొంత చొరవ తీసుకుంది ....

MR.SPEAKER: When I have disallowed the Adjournment Motions, let us not bring in a new precedent. Occasionally, once or twice, I will allow. But I cannot do it every day. Kindly take your seat. Let me go to the Question hour.

శ్రీ పి.కేశవ్ : గవర్నమెంట్ కూడా రిప్లయ్ చెప్పడానికి చాలా సిద్ధంగా వుంది. కాబట్టి మీరు మా ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను అలౌ చేస్తే రైతులకు కొంత క్లారిటీ వుంటుంది.

MR.SPEAKER: I have made it very clear. Irrigation demands are listed today. You can discuss it. I cannot allow once the Adjournment Motion is disallowed.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ఆల్ పార్టీ మీటింగ్ పెట్టారు. ...

MR.SPEAKER: Kindly take your seat.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఎస్.సి.ఎస్. పరిశ్రమల కారణంగా పెద్దాపురం నియోజకవర్గంలో కాలుష్యం

ప్రశ్న నెం. 161(190)

శ్రీ తోట గోపాలకృష్ణ (పెద్దాపురం)– గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) పెద్దాపురం నియోజక వర్గం, పెద్దాపురం మండలంలోని చిన్న బ్రహ్మదేవం, ఇతర చుట్టు ప్రక్కల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు ఎన్.సి.ఎస్. డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి వెలువడుతున్న కాలుష్యం వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా ?

బి) అయితే కాలుష్య నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

**పర్యావరణ, అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖా మంత్రి ( శ్రీ ఎస్.విజయరామరాజు ):**

ఎ) అవునండీ

బి) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆ పరిశ్రమకు అనుమతి, నవీకరణను నిలిపివేసింది. అంతే కాకుండా చట్టబద్ధమైన కార్య విధానాన్ని అనుసరించి చర్యను తీసుకోవడమవుతుంది.

శ్రీ తోట గోపాలకృష్ణ: అధ్యక్షా, మా ఉద్దేశ్యం, పరిశ్రమలకు నీటిని ఇవ్వవలసిన పని లేదు, వాటిని మూసివేయాలని కాదు. వారికి ప్రభుత్వం కేటాయించిన ...........

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ స్టార్ అయింది. కైండ్లీ టేక్ యువర్ సీట్స్. Keshav, you have different options. You can come under different Rule. We will take it up.

SRI P.KESHAV: One submission to the Chair. మావి 304లు రావడం లేదు, షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ రావడం లేదు. కాబట్టి దయచేసి ఎడ్జర్నమెంట్ మోషన్‌ను అలౌ చేయండి. Postponed questions are also not being listed.

MR.SPEAKER: I understand your feelings. Kindly take your seats. Let us get on to the Question Hour. Postponed questions will not come next day. Next day means whenever next posting is there. That is what I mean. It will come up. I told you yesterday that the question was postponed. Tomorrow and day after tomorrow, the House will not meet. So, it will come up on Monday.

SRI P.RAMULU: One short notice question is there with regard to engineering colleges.

మిస్టర్ స్పీకర్ : ఇది క్వశ్చన్ అవర్. ఈ విధంగా హౌజ్‌ను డిజ్ ఆర్డర్‌లో పెట్టడం మంచిది కాదు. Please Ramulu garu, take your seat. Disorder is not good. I have made it very clear. We have a question on the same subject. The question is postponed on the request of the Member. It will take two days for posting the postponed questions. This question will be posted on the next working day, i.e. on Monday. I f you want to raise it, మీరు కావాలంటే వేరే ఫార్మ్‌లో రండి.

( తిరిగి అంతరాయం )

SRI P.KESHAV: One submission to the Chair. మాకు మన్‌డే దాకా వెయిట్ చేయడానికి అభ్యంతరం లేదు. ఈ రోజు లక్షలాది మంది రైతులు సభవైపు చూస్తున్నారు. నల్గొండ నుంచి కృష్ణా డెల్టా వరకూ రైతులు ఎదురు చూస్తున్నారు.

MR.SPEAKER: Keshav, I made it very clear that the Adjournment Motion is disallowed. Please take your seat.

( శ్రీ ఇ.దయాకర రావుచే తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Dayakar Rao Garu, kindly take your seat. Adjournment Motion is disallowed. Please take your seat.

ఉ.8.40

(అంతరాయం)

MR.SPEAKER : Mr. Komireddy Ramulu, Please sit down.

శ్రీ పి.కేశవ్ :- ప్రభుత్వం సమాధానం చెప్పడానికి గానీ, స్టేట్‌మెంట్ ఇవ్వడానికి గానీ ముందుకు వస్తుందేమో మీరు ఒక పర్యాయం కనుక్కోండి.

MR.SPEAKER : Please sit down. I made it very clear. The Adjournment Motion is disallowed. You come under different Rule. I will examine it and permit it and the subject you raised is already in the questions.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, సమస్య చాలా తీవ్రమైనదే. రైతాంగం తీవ్రమైన ఆందోళనలో ఉందన్న మాట ప్రభుత్వం గమనించింది. ప్రభుత్వం సకాలంలో ప్రయత్నాలు చేస్తోంది. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసి చర్చించడం జరిగింది. మరలా, మరో నాలుగురోజుల్లో రెవ్యూ చేసుకొంటామని చెప్పడం జరిగింది. ఈ సమస్యను తీవ్రమైందిగా గుర్తించే, తగిన ప్రయత్నాలు చేస్తోంది. మీరు ప్రశ్న రూపంలోనో, మరో విధంగానో వస్తే మీకు అవకాశం ఇవ్వవచ్చు. Let us proceed with the Question hour.

MR. SPEAKER : Every day we cannot go on like this. It will become a bad practice. Let us get on to the Question hour.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా, మంత్రి గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు హౌజ్‌లో ఉన్నారు. కర్నాటక వారు ఆల్‌మట్టిలోని నీటిని నారాయణపూర్‌కి రిలీజ్ చేసి, సఫీషియంట్ వాటర్ ఆల్‌మట్టిలో లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో రాజకీయాలు లేవు. మేము రాజకీయాలు మాట్లాడడం లేదు.

MR. SPEAKER : One minute. I will get back to you. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. నేను డిజ్ అలౌ చేశాను. రోశయ్య గారు మాట్లాడారు. Because you wanted the government's reaction on this, the Government reacted. They said that they have called for an All Party Meeting. మీరు ఇదే అంశాన్ని చర్చించాలని అనుకొంటే వేరే రూల్ క్రింద రండి. మీరు సబ్జక్టుపై మాట్లాడితే, మళ్లీ వివిధ ప్రతిపక్ష నాయకులు మాట్లాడతానని అంటారు. It is a bad practice. Kindly listen to me Chandrababu Naidu garu. What I meant was if I allow you to speak, then I have to allow all the Floor Leaders and if all the Floor Leaders' are allowed, then it becomes a discussion. It is a bad practice. I can understand your feelings. You kindly cooperate. The issue is important. Kindly listen to me. You have to listen to me. The Adjournment Motion is disallowed. You can come under a different Rule. I will definitely allow. When I am talking, you have to listen to the Chair. It is the duty of everybody to listen to as to what the Chair is telling. Subsequently, you can put up your queries. When the Chair is speaking, you have to take your seats. The Adjournment Motion is disallowed.

(Interruptions from Dr.N.Janardhana Reddy)

Janardhana Reddy garu, I made it very clear. Once the Adjournment Motion is disallowed, it means it is disallowed. You are definitely entitled to raise that issue under a different rule. Then I will allow it. Everything is important. But I have to run the House as per the agenda fixed. When I said the issue is closed, kindly treat it as closed. You come in a different form. Then it can be allowed. Question hour is very important. I have to really look into the whole issue of Adjournment Motions. In the name of Adjournment Motion, daily you are losing your question hour. It is not a good practice. I am advising everybody once again on the Adjournment Motion issue. Once it is disallowed, you kindly come in a different form. I will definitely allow. Today as per your demand, I asked the Government to react. They said they are convening an All Party Meeting once again. So, let us treat the issue as closed. Let us go to the question hour. My intention is to give chance to everybody. We have to follow certain procedures. I cannot go on like this. Now, let us close the issue.

తోట గోపాలకృష్ణ:-  మా పార్టీ వారికి, మా వారికి పరిశ్రమలను మూసి వేయాలనే ఆలోచన లేదు.

(అంతరాయం)

MR.SPEAKER:  Adjournment disallowed. మీరు వేరే ఫామ్‌లో వచ్చి ఏ ఇష్యూనైనా చర్చించండి.

శ్రీ పి. కేశవ్ :- డిస్కషన్‌కి వచ్చినప్పుడు అది పోస్టుపోన్ ఔతోంది.

MR.SPEAKER: Please sit down.  మీకు ఉన్న ఆప్షన్‌ని ఉపయోగించుకోండి. We are already in the question hour. Kindly take your seat Keshav.  You can definitely discuss the issue if you feel it is important. You come under the right rule. I will allow you. But the Adjournment Motion is disallowed. If you want to raise the subject.......

(అంతరాయం)

శ్రీ ఇ.దయకరరావు (వర్ధన్నపేట):-  అధ్యక్షా, మీరు ఒప్పుకోండి.  వారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :-ఆల్‌పార్టీ మీటింగ్ పిలుస్తామని అన్నారు. What more do you want. అక్కడ మీరు చర్చించండి. I am sorry. You have your own options. Now, let us get back to the question hour.

(Interruptions)

Keshav, from your party side, you have your own options. You utilise those options.

శ్రీ ఇ.దయకరరావు :-  అధ్యక్షా, మాకు మీరు మైక్ ఇవ్వడం లేదు.

MR.SPEAKER: Please sit down.  Let us finish the question hour.  We have to follow certain practices.   ఈ అంశం యొక్క ప్రాధాన్యతను మంత్రి గారు చెప్పారు. They said they will go in for an All Party Meeting. They are thinking of convening of one more All Party Meeting to consider the issue.  Dayakar, the Government has said. You cannot get into the subject. I do not know how to explain to you. Janardhan Reddy garu, I am sorry. I am telling you all. The Government has said that they are convening an All Party Meeting. You can discuss there. What more do you want? Question Hour is important.

SRI N.KIRAN KUMAR REDDY(Vayalpadu): I would like to submit that the Government is seized of the matter. I would like to invite your attention to Page 497 of the Rules which is as follows.

"The crucial test always is as to whether the question proposed to be raised has arisen suddenly and created an emergent situation of such a character that there is no prima facie case of urgency and the House must therefore leave aside all other business and take up the consideration of the urgent matter at an appointed  hour." Sir, here the Government is aware of the fact. The Government has called for an All Party Meeting.  రెండు రోజుల క్రితం దీని విషయమై అఖిలపక్ష సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి గారు మాట్లాడడం జరిగింది.  మంత్రి గారు కర్నాటకు కూడా వెళ్లి వచ్చారు. The Chief Minister has spoken to the other Chief Minister. Sir, it has become a bad practice to the Telugu Desam Party to disturb the question hour every day. I request you to kindly direct them and take up the agenda as per the rules.

MR.SPEAKER: Now the Government stand has been very clear. They are convening an All Party Meeting on the issue. Chandrababu Naidu garu, if you have any other suggestion on this, you can give your suggestions.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– ఇది ముఖ్యమైన సమస్య. ఆల్‌పార్టీ మీటింగ్ ఎప్పుడు పెడతారో తెలియదు. 25లక్షల ఎకరాల రైతాంగానికి నీరు ఎప్పుడు వస్తుందో తెలియదు. ఎప్పుడు నీరు ఇస్తారా అని వారు ఎదురు చూస్తున్నారు. కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టిలో ఉండే నీటిని నారాయణపూర్‌కి విడుదల చేసింది. ఆల్‌మట్టి డ్యామ్‌లో ఎక్కువ నీరలేని చూపిస్తున్నారు. ఇటీవల పంజాబులో ఏదైతే పాత అవార్డులు ఉన్నాయో వాటిని, ట్రిబ్యునల్స్‌ని క్యాన్సిల్ చేశారు. దేశం మొత్తం మీద ఈ అంశంపై చర్చ జరుగుతోంది. రాజకీయాలకు అతీతంగా మనందరం ఒకటి కావాలి. లేకపోతే, ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుంది. మేము మీ వెనక వస్తాము. ఢిల్లీకి వెళదాము. అక్కడ ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి మన రైతులకు న్యాయం చేద్దాం. రోజులు గడుస్తున్నాయి. వర్షాలు లేవు. కరువు సమస్య తలెత్తే పరిస్థితులు ఉన్నాయి. ఇంకా కొన్ని రోజుల్లో ఖరీఫ్ పంట వేస్తారు. మేము రిక్వెస్ట్ చేసేదేమంటే, మీరు లీడ్ చేయండి. మేము మీ వెనక ఉంటాము. పంజాబ్‌లో అన్ని రాజకీయ పార్టీల వారు రాజకీయాలకు అతీతంగా ఒకటయ్యారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోకపోతే ప్రమాదం వస్తుంది.

( మైక్ కట్ చేయబడింది.)

మిస్టర్ స్పీకర్ :– ప్రభుత్వం ముందుకు వచ్చింది. అఖిల పక్ష సమావేశాన్ని మొన్న నిర్వహించారు. మళ్లీ అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని అంటున్నారు. You have made your point. Kindly take your seat.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూల్):– ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. ఆయన్ని మాట్లాడనీయకుండా రోశయ్య గారు ఎందుకు మాట్లాడుతున్నారు.

MR.SPEAKER : I have called Minister for Legislative Affairs.

శ్రీ కె.రోశయ్య :– అధ్యక్షా, సభా మర్యాదలు ఉన్నాయి. తమరు నన్ను జవాబు చెప్పండి అని సూచన ప్రాయంగా సూచించారు. నేను ప్రభుత్వం తరపున జవాబు చెప్పడానికి లేచాను. జనార్ధనరెడ్డి గారు గౌరవనీయులైన మాజీ మంత్రివర్యులు. చదువరులైన జనార్ధనరెడ్డి గారు నా మాటలు వినడానికి ఇష్టం లేకపోతే, దయచేసి వాకౌట్ చేయవచ్చు. బయట కూర్చోవచ్చు, లేకపోతే చెవుల్లో దూది పెట్టుకోమనండి. అంతేకానీ, నన్ను మాట్లాడవద్దనే హక్కు ఆయనకు ఎక్కడ నుండి వచ్చింది. అధ్యక్షా, పదే పదే నేను చదువుకొన్నాను, నేను డాక్టర్ని, నాకు చాలా ప్రాక్టీస్ ఉందని చెప్పి, ఈ రోజున సభా మర్యాద మర్చేపోయి మాట్లాడుతున్నారు. నేను మంత్రిగా తమరి సూచన మేరకు జవాబు చెప్పడానికి లేస్తే, 'ఆయన ఎట్లా లేస్తారు, ఆయనే అన్నిటికి జవాబు చెపుతారా' ఈ మెటికలు విరుపులు ఏమిటి, సభా సాంప్రదాయాలు పాటించక్కరలేదా. ఇది సభేనా, జారులో మాట్లాడుకొన్నట్లా.

(అంతరాయం)

MR.SPEAKER : Please take your seats.

శ్రీ కె. రోశయ్య :– అధ్యక్షా, తమరు ఇచ్చిన అనుమతితో ప్రభుత్వం వైపు నుండి ఒకటే చెపుతున్నాను. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించింది. మేమూ చెప్పాము. We are seriously looking into it. ఏ విధంగా నీటిని రైతులకు సరఫరా చేయాలా అని ఆలోచిస్తున్నామే తప్ప నిర్లక్ష్యం చేయడం, పట్టించుకోకుండా ఉండడం కాదు.

ఇంతవరకు ఒక సమావేశం పెట్టి చర్చించాము. మరల నాలుగు రోజుల తరువాత సమావేశమౌదామని అనుకొన్నాము. ముఖ్యమంత్రి గారు డెయిలీ వాటర్ లెవల్స్ తెలుసుకొంటున్నారు. ఏ రోజు రీడింగ్ ఆ రోజు ఇంటర్నల్‌గా చేసుకొంటున్నారు. దయచేసి అర్థం చేసుకోండి. కేశవ్ గారు ఒక మాట అన్నారు. సభలో తన పార్టీ వారు వివిధ అంశాలపై ప్రస్తావించేందుకు అవకాశం రావడం లేదని చెప్పారు. ఇప్పటికే అరగంటకు పైగా సభా సమయం వృధా అయిపోయింది. క్వశ్చన్ అవర్ అయిపోయాక, మరో విధంగా రెయిజ్ చేయవచ్చు. క్వశ్చన్ అవర్ సాగనీయకుండా, మాకు సమయం దొరకడం లేదంట్లే ఎట్లా? The Government is very seriously looking into it. దానిని అలక్ష్యం చేయడం లేదు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించింది. తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఇది రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్య. రోశయ్య గారు ఎట్లా చెపుతారు. హౌస్‌లో ముఖ్యమంత్రి గారు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :- మీరు కూర్చోండి. Janardhana Reddy Garu one thing. I have called Minister for Legislative Affairs. Please take your seat. Somebody needs to advise you. I have called Minister for Legislative Affairs. Let me not get harsh.

DR.N.JANARDHANA REDDY: We want to hear from the Chief Minister.

MR.SPEAKER: It is a very bad practice. You cannot question like that. I have to set the records straight. Janardhana Reddy garu, you have to take your seat. You are directed to take your seat.
ఉ.9.00

Janardhana Reddy garu, one thing you have to understand. When I called Rosaiah garu, I have called him in his capacity as Minister for Legislative Affairs. The Minister for Legislative Affairs not only takes care of the Legislative Affairs but he is supposed to assist the Chair. కొన్ని సంప్రదాయాలు ఉంటాయి. And whenver I call the concerned Minister, he is supposed to answer. మీరు ఫలానా మంత్రి గారే మాట్లాడాలి, _ వారే చెప్పాలి అని you cannot raise such questions. ఇప్పటికే అరగంట సమయం గడచి పోయింది. It is the Chair which directs the concerned Minister to raise. As per the direction of the Chair, the concerned Minister replies. Now as far as the Adjournment Motion is concerned, I am very sorry to state that everyday we are losing the valuable time of the House in the form of Adjournment Motions. దీని వల్ల క్వశ్చనవర్‌కి సమయం తగ్గిపోతుంది. రోజూ కూడా సింగిల్ సప్లిమెంటరీస్ వచ్చి, ప్రశ్నలు వేసిన వారు తమకు అవకాశం రావడం లేదని ఆందోళన చెందుతున్నారు. మనకు టైం ఫ్యాక్టర్ ఉంది. కాబట్టి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మీద from Monday, definitely, I will re-examine the whole thing and see what best can be done. Adjournment Motion is the right of the Members. ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చిన తర్వాత అది రిజెక్ట్ అయిన తర్వాత స్టేట్‌మెంట్ రూపంగానో, చర్చ రూపంగానో వస్తారు. ఏదో మీరు ఐదు లేక పది నిమిషాలు మీ నిరశన తెలియజేసి కూర్చోవాలి కానీ ప్రతి రోజూ ఈ విధంగా అరగంట, 45 నిమిషాలు సభా సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు. మీరు ఇష్యూ లోకి పోయి మాట్లాడటం, వారు మాట్లాడటం , ఫ్లోర్ లీడర్స్ మాట్లాడటం అనేది it is taking away the valuable time of the House. I want to be very clear. My intention is not to hurt. My intention is purely to complete the agenda fixed for the day. Everybody has to cooperate. The issue is closed. We are going into the question hour. I have made myself very clear. I request the senior Members to advise their Members on the Rules and Procedures.

(INTERRUPTIONS)

Janardhana Reddy Garu, please listen to me. On the Member's request, I have postponed the question. It takes time to post the postponed questions. I said, I will post it tomorrow. I also said

yesterday, whenever the postponed questions will be taken up, I will take up this postponed question. You cannot demand like that. There are certain rules and procedures to be followed. Once the question is postponed, it takes two days' time for posting. Yesterday, it was postponed. The question was postponed at the request of the Member who put the question. He has requested for postponement. You have to understand. ఒకసారి పోస్ట్‌పోన్ అయినతరువాత దాని పోస్టింగ్‌కు మళ్లీ రెండు రోజుల సమయం పడుతుంది.

SRI P.KESHAV: But why it was postponed? Because, the Minister was not in the House.

మిస్టర్ స్పీకర్: అసలు ప్రశ్నలు ఎందుకు పోస్ట్‌పోన్ అవుతున్నాయో సభ్యులకు తెలపాలి . ఏ సభ్యుడు ప్రశ్న వేసాడో ఆ సభ్యుడు పోస్ట్‌పోన్‌మెంట్‌కి అడుగుతాడు, అడిగినప్పుడు వారి రిక్వెస్ట్‌ను బట్టి పోస్ట్‌పోన్ చేస్తాము. అవునండి ఒకసారి క్వశ్చన్ పోస్ట్‌పోన్ అయితే తెల్లవారే రాదు. మీక రూల్స్ తెలియాలి. నిన్న పోస్ట్‌పోన్ అయింది. అవును, సభ్యుని కోరిక మేరకు పోస్ట్‌పోన్ అయింది. సభ్యులు వారి ఇష్టప్రకారం పోస్ట్‌పోన్‌మెంట్ కోసం వారు కోరారు. You please take your seat Keshav. I have made myself very clear. It is a very bad practice. You cannot question the Chair like this. This is not proper. I am sorry. Kindly take your seat. What is it that you are questioning?

SRI P.KESHAV: Hon'ble Minister has commented on that. That is why I am questioning.

MR.SPEAKER: Keshav, please take your seat. Now we shall get back to the question hour.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుని గారికి, సభకు తమకు మనవి చేసేది ఈ సమస్యకు సంబంధించి చంద్ర బాబు నాయుడు గారు చెప్పినటువంటి అంశం బాగుంది. వారు ఇంతకు ముందు, వారు అటు ఉన్నపుడు ‘ అయ్యా, ఇక్కడ దీనిని మనం చర్చించవలసింది కాదు, దీని వలన అనేక రకాల బ్యాడ్ సిగ్నల్స్ వెళతాయి. అవతలి రాష్ట్రం వారు కూడా ఎలర్ట్ అవుతారు . కాబట్టి ఇది మంచి పద్ధతి కాదని చెప్పారు. ఇప్పుడు నా రిక్వెస్ట్ ఏమంటే మైకు ద్వారా లైవ్ వెళ్తూ ఉంది. ఇంత రాద్ధాంతం చేసుకోకుండా, వారు చెప్పినటువంటి విధంగా రాష్ట్రానికి హాని కలుగకుండా చేసిన సూచన బాగుంది. నీళ్లకు సంబంధించి, ఇంతకు ముందు మనం చర్చించుకున్నాము. లేని నీళ్ల కోసం పంచాయితీ కంటే ఉన్న దానిని ఏ విధంగా చేయాలో చూసుకోవడానికి కొంత టైము తీసుకుందామని చెప్పాను. నేననేదేమిటంటే, ‘ ఆలి లేదు, చూలి లేదు, కొడుకు పేరు సోమలింగం’ అని చెప్పి, ఏది పడితే అదే కావాలంటే ఎలా? దయచేసి, వినండి. ఇప్పటికే 35 నిముషాలు అయిపోయింది. చాలా ముఖ్యమైనవి ఉన్నాయి. క్వశ్చనవరు ఉంది, ఇరిగేషను ఉంది. రోశయ్య గారు మాట్లాడితే వారు మాట్లాడేరంటారు. మీరు పెద్దలు, అనుభవం ఉన్నవారు. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వారు. మీరు అడిగేది ఆందోళనతోనే. నాకు కూడా అంతే ఆందోళన ఉంది. దయచేసి, ఓపిక పట్టండి . బిజినెస్‌ను నడవనీయండి .

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, నీళ్లకు సంబంధించి అందరికీ ఆందోళన కలిగిస్తున్న అంశమే. సీజను కూడా దాటి పోయింది. అయితే, మూడు రోజులు ఆల్ పార్టీ మీటింగు జరిగింది. దానిలో నీళ్లు లేవు కాబట్టి, పది రోజుల తర్వాత చర్చలు చేద్దామని అనుకున్నా ము. అందువల్ల లేని నీళ్ల కోసం పంచాయతీ పెట్టుకుని, సభా సమయాన్ని వృథా చేయడం సమంజసం కాదు. నా అభిప్రాయం ఏమిటంటే, ప్రభుత్వం వైపు నుంచి, ఈ మధ్యలో వర్షాలు పడుతున్నాయి కాబట్టి ఏదైనా నీళ్ల మట్టం పెరిగిందా? పెరిగితే లేటెస్టు డెవలప్‌మెంట్సు ఉంటే, అవి సభకు చెప్పండి.. అలా చెప్పడం సమంజసం. సంప్రదాయం. ఆల్మట్టికి సంబంధించి ఇక్కడ చర్చించాము. కర్ణాటక ప్రభుత్వంతో ఏదో విధంగా చర్చించాలన్నది మనం ప్రభుత్వానికే వదలిపెట్ట వలసి ఉంది. అందువల్ల ఈ మధ్య నీళ్ల మట్టం పెరిగితే ప్రభుత్వం ద్వారా సమాచారం ఇక్కడ అందిస్తే బాగుంటుందని, మీ ద్వారా తెలియజేస్తున్నాను.

( అంతరాయం)

MR.SPEAKER: Now, we will go to the Question Hour.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఇటీవల ఆల్ పార్టీ మీటింగు జరిగింది. అందరూ రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఏకాభిప్రాయంతో కూడా ఉన్నారు. మంత్రి గారు కర్ణాటకకు వెళ్లి చర్చించారు. ఈ రోజు కోస్తా జిల్లాలో గాని, రాయలసీమలో గాని, తెలంగాణాలో గాని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇక్కడ సభ జరుగుతున్నది. ఈ తీవ్రమైన విషయం సభలో చర్చించి, రైతుకు మీరు బాధ పడవద్దని, బాధ పడవలసిన అవసరం లేదని ప్రభుత్వం కన్సర్న్ అయ్యారని సందేశం పోవడం కోసం కనీసం మినిస్టరు గారు ఒక స్టేట్‌మెంటు ఇస్తే బాగుంటుంది. మినిస్టరు గారి వద్ద చాలా ఇన్‌ఫర్మేషను ఉంది. వారు చాలా యాక్టివేట్ అయ్యారు దీని మీద. కాబట్టి మినిస్టరు గారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, చాలా సమయం అయిపోయింది. 40 నిముషాలు అయిపోయింది. ముఖ్యమంత్రి గారు ఆల్ పార్టీ మీటింగు పెట్టారు. సభా కార్యక్రమాలు మొదలు పెట్టాలి. నేను ఒక అడ్జర్నమెంటు మోషనును టెక్నికల్ ఎడ్యుకేషను గురించి ఇచ్చాను. మినిస్టరు గారు ఇక్కడున్నారు. ఇంజనీరింగు కౌన్సిల్ మొదలు అయింది. ఇంజనీరింగు కాలేజీలను మార్చడం గురించి మంత్రి గారిని స్టేట్‌మెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల): అధ్యక్షా, మీరు రూల్సు ప్రకారం సరైన నిర్ణయం చేశారు. అడ్జర్నమెంటు మోషను రిజెక్టు అయినాక వెంటనే డిస్కషను చేయడానికి వీలు లేదన్న రూల్సు అందరికీ తెలుసు. ఇది పాత గవర్నమెంటులో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు గారు ఉన్నపుడు కూడా ఈ విధంగా జరిగిన విషయమే. కాని మెసేజ్ పోయింది. ఇప్పుడు మీరు మైకు ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి గారిని ఆ ఇష్యూ చేయకూడదని అన్న తర్వాత, ఏది రెయిజ్ చేయకూడదో ఆ ఇష్యూ మైకు ద్వారా అందరికీ తెలిసిపోయింది. అందువల్ల నేను మనవి చేసేది, ఈ విషయంలో కఠినమైన నిర్ణయం తీసుకోవాలి. అడ్జర్నమెంటు మోషను ఒకసారి రిజెక్టు అయిన తర్వాత allowing the Members to speak on the issue is not desirable. Sir, you have to be very firm about this is issue. Secondly, they are raising one question as to why the questions are being postponed. Sir, it is at the will and pleasure of the Member to withdraw or press for the same. They cannot compel the Government or any Member to keep that question in paper. I would request to clarify these two issues. Whether anybody has got the right to compel the Government to give a Statement or not. After the rejection of Adjournment Motion whether allowing the mike for Members is desirable. These are the two issues to be clarified.

**ఉ.9.10**

క్వొశ్చన్ అవర్ అయిపోయిన తరువాత ఈ ఎడ్జెర్నమెంటు మోషన్సు టేకప్‌చేసి అవకాశం వుంటే చర్చించవచ్చును లేకపోతే రిజక్టు చేయవచ్చును.క్వొశ్చన్ ప్రధానమైన విషయం అపోజిషన్ పార్టీ వాళ్ల క్వొశ్చన్సు ఉంటాయి, మాకు వుంటాయి, క్వొశ్చన్ అవర్ వృధా చేయడం భావ్యం కాదని నేను అందరి సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ఉన్నారు, స్పీకర్‌గా రామకృష్ణుడుగారు ఉన్నారు. గడిచిన ప్రొసీజర్ దానినే మీరు అవలంబిస్తున్నారు. దాని పద్ధతి ప్రకారం చేస్తున్నారు. They are misusing their rights. I would like to have a clarification on this from the Chair.

శ్రీ వై. రామకృష్ణుడు(తుని): అధ్యక్షా, మా తరుపున ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చాము. మీరు నోటీసును డిసఎలౌచేశారు. నోటీస్ డిస్ఎలౌ చేసినప్పుడు ప్రస్‌చేసేట టువంటి హక్కు మాకు వున్నది. ఇక్కడ వచ్చిన సందర్భం ఏమంటే గవర్నమెంటు రిస్పాండ్ అడిగితే లెజిస్లేటివ్ మంత్రిగారు లేచి స్టేట్‌మెంటు ఇస్తారా ? లేదా? అనేది చెప్పి ఊరుకొంటే బాగుండేది. He went on record saying that we are pursing the matter with the Government of Karnataka. ... చెప్పారు. తరువాత కొంత రిప్లై దాంట్లో ...we are sincere and we are at it... అనేటటువంటి మాటలు వాడడం జరిగింది. అంటే గవర్నమెంటు నుంచి కన్‌క్లూజన్‌వేలో సమాధానం కొంతవరకు వచ్చింది. వచ్చినప్పుడు తమరు అయితే పాలకపక్షానికి మైక్ ఎప్పుడైతే వెళ్లిందో వారు రికార్డులోకి వెళ్లారు. మావైపు నుంచి కూడా రికార్డులోకి వెళ్లవలసిన అవసరం వున్నది అనేటటువంటి ఆంధోళన మాది. అందుచేత మేము మైక్ అడుగుతాము తప్ప మీరు టోటల్‌గా డిస్ఎలౌచేసి ఎవ్వరికి మైక్ ఇవ్వకుండా ఉండివుంటే కొంతవరకు ప్రెస్‌చేసి ఊరుకుండే వారిమేమో. అట్లా కాకుండా మీరు పాలక పక్షానికి మైక్ ఇచ్చారు, వాళ్లు రెస్పాండ్ అయిన తరువాత మేము కూడా రెస్పాండ్ అవ్వవలసిన ఆంధోళన మాలో వున్నది. అందుచేత మేము రెస్పాండ్ అయ్యాము. గాదె వెంకటరెడ్డిగారు చెప్పారు, once a question is placed on the agenda, it is the property of the House. సభకు కూడా తెలుసు. అందుచేత హౌస్‌లోకి వచ్చిన తరువాత ఇది హౌస్ ప్రాపర్టీ తప్ప వ్యక్తిగత ప్రాపర్టీ కాదు. అయినప్పటికి కూడా మంత్రిగారు కొశ్చన్ వేసిన వాళ్లు ఏదైనా అనుకొంటే పోస్టుపోను చేయడానికి అవకాశం వున్నది. మెంబర్ అడిగితే మంత్రిగారు రిక్వెస్టుచేస్తే పోస్టుపోన్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. కాని నిన్న జరిగింది ఏమిటి? ఇది ఇంపార్టెంటు క్వొశ్చన్ పోస్టుపోన్ చేస్తే ఇవ్వాళ మాకు అభ్యంతరం లేదు, కాని ఎప్పుడు ఇస్తారని మా వైపు నుంచి అడిగారు. మీరు రేపు పోస్టు చేస్తామని చెప్పారు. అంటే ఇవాళ పోస్టు చేస్తామని చెప్పారు తమరు. అందుచేత మీరుపోస్టు చేస్తామని అన్నారు కాబట్టి అడిగేటటువంటి హక్కు మాకు వున్నది. ఇవాళ ఎందుకు పోస్టు చేయలేదు, ఎప్పుడు వస్తుందని అడిగే హక్కు వున్నది. ఇది చాలా ఇంపార్టెంటు ఇస్యూ రెండు రాష్ట్రాలకు సంబంధించినటువంటి ఇస్యూ అందుచేత ముఖ్యమంత్రిగారు స్పదింస్తే బాగుంటుంది తప్ప కలక్టివ్ రెస్పాన్సుబుల్టి ఎవరు చెప్పిన వేరే ఇస్యూలలో మాకు అభ్యంతరం లేదు. ఇది రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఇస్యూలో ముఖ్యమంత్రిగారు స్పందిస్తే బాగుంటుంది తప్ప రోశయ్యగారిని వద్దు అనడం లేదు. లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రిగారికి చాలా అధికారాలు ఉంటాయి, చాలా విషయాల్లో స్పందిస్తున్నారు. ఆయన డిఫ్యాక్టో చీఫ్ మినిష్టర్‌గా యాక్టు చేసిన మాకు ఏమి అభ్యంతరం లేదు. ఆయన బయట చేస్తున్నా, ఇక్కడ చేస్తున్న మాకు అభ్యంతరం లేదు. కాని రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశం ముఖ్యమంత్రిగారు స్పందిస్తే బాగుంటుందని మా ఆలోచన.

మిష్టర్ స్పీకర్: ఎడ్జెర్నమెంటు మోషన్ అనేది అయితే వన్సు డిస్ఎలౌ దాని పైన చాలా ప్రెస్ చేశారు కాబట్టి .. I have allowed it. మీకు తెలుసు, సభలో నిన్న క్వొశ్చన్ అవర్లో వచ్చినప్పుడు ..... You have asked the Government to react and basing on that I have asked the Legislative Affairs Minister to react. He had reacted and an all party meeting was convened. It was convened before and it would be convened again....అనేది మీకు తెలుసు. Regarding the postponement of the question.. నేను నిన్న చెప్పినప్పుడు రేపు పోస్టు చేస్తానని చెప్పినప్పుడు.. it was done at the request of the Member. The Leader of the Opposition wanted to raise it and I have posted it..మళ్లీ ఒకసారి రిఇటరేట్ చేస్తున్నాను. The first priority will be given to this. Rule-470 is clear. With regard to postponement of questions, whenever Member requests for postponement, the Chair will normally consider it. I also add one more line to that. Whenever the postponed questions will come, the first priority will be given to this. So, it may come after two days, most probably on Monday. As far as the Adjournment Motion is concerned, ఎడ్జెర్నమెంటుమోషన్ వలన ఈ క్వొశ్చన్‌అవర్ అనేది చాలా ఎఫెక్టు అవుతుంది కాబట్టి ఇప్పుడు రామకృష్ణుడుగారు చెప్పినట్టు ఒకసారి ఎడ్జెర్నమెంటు మోషన్ డిస్ఎలౌ అయిన తరువాత ఇటువైపు కాని అటువైపు కాని ఎవరికి అవకాశం ఇవ్వకుండా ఉంటే ఈ ఇస్యూ రైజ్ కాదని చెప్పారు. మీ ఉద్దేశ్యం ఏమంటే అటువైపున వారు మాట్లాడితే వారు చర్చకు స్కోప్ ఇస్తారు, కాబట్టి వారు మైక్‌లో పోయినప్పుడు దానికి వివరణ మేము ఇవ్వవలసివుంటుంది .

మేము వివరణ ఇస్తే వాళ్లు వివరణ ఇవ్వవలసి వుంటుంది. దీనివల్ల సమయం వృథా అవుతుంది. కాబట్టి టోటల్‌గా క్లోజ్ చేస్తే బెటర్ అనేది .. your opinion and I agree with that.

శ్రీ వై. రామకృష్ణుడు: ఎడ్జర్నమెంటు మోషన్ ఇచ్చిన సందర్భంలో కూడా అవసరం అనుకొంటే ప్రధానమైన ఇష్యూ అనుకొంటే ఇచ్చినటువంటి సందర్భాలు ఉన్నాయి. ఈ హౌస్‌లో తమరు కూడా ఇచ్చారు. దానిని తమరు డివియేట్ చేయలేరు, తమరు రూలింగ్ ఇచ్చారు. మీరు ఇచ్చిన రూలింగ్ మీరు కాదనలేరు, కావాలంటే కొత్త ఇష్యూ వస్తే ఏదన్నా వేరే పాయింట్ మీద ఇస్తే మీరు రూలింగ్ ఇవ్వవచ్చు. నేను చెప్పేది ఏమంటే స్పెసిఫిక్ ఇష్యూలో మీరు ఎప్పుడైతే పాలకపక్షానికి సమయం ఇచ్చారో మంత్రిగారు లేచి కొంతవరకు దానికి సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేశారు. ఏవిధంగా చెప్పారు అనేది వారికి వదిలివేస్తున్నాను.

MR. SPEAKER : I have taken it in good spirit. It is a very good suggestion. I will definitely follow it.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు, ఇది మన రాష్ట్రానికి సంబంధించిన చాలా సీరియస్ ఇష్యూ, కనీసం ఒక స్టేట్‌మెంటు ఇచ్చి ఆ స్టేట్‌మెంటు మీద మనందరం డిస్కస్ చేసి కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకొనివస్తే కాని మనకు న్యాయం జరగదని నా అభిప్రాయం . అందకని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఒక తీర్మానం పాస్ చేద్దాము, మేము మిమ్ములను స్ట్రెథన్ చేస్తాము. ప్రభుత్వ పక్షాన మేము నిలబడతాము అందరం కలసి మన హక్కులను కాపాడుకుందాము. ఈ సమస్య చాలా జటిలమైనది మేము కూడా అర్థం చేసుకోగల్గుతాము. మీరు ముందుకు రండి, స్పందించండి , ఇది చాలా ముఖ్యమైన సమస్య మన రాష్ట్రానికి, దేశంలో మీరు చేస్తున్నారు. ఏ రాష్ట్రాల వారు నీటి గురించి వారి రైట్సు ప్రొటక్టు చేసుకుంటున్నారు.
ఉ.9.20

MR. SPEAKER: Issue is very clear. All Parties Meeting is called by the Government. వేరే ఫామ్‌లో ఈ ఇష్యూ ఎట్లా టేకప్ చేయాలనేది Government will decide in the All Parties Meeting. Now, Question Hour. Thota Gopala Krishnagaru, you please speak.

శ్రీ తోట గోపాలకృష్ణ : అధ్యక్షా, 16వ తేదీన నాకు ఒక గండం ఉందని, ఆ గండాన్ని ఎలాగైనా జయిస్తానని ఒక సిద్ధాంతిగారు నాకు తెలియచేశారు. నాకు ఈరోజు ఆ గండం ఈ రూపంలో వచ్చిందనుకుంటున్నాను. శాసనసభ్యులు ఎవరైనా తమ ప్రశ్న చర్చకు వచ్చిందంటే చాలా అదృష్టంగా భావిస్తున్నారు. కొన్ని విషయాలు మాట్లాడదామని అనుకున్నాను. గంటలో మర్చిపోయాను. గుర్తున్న విషయాలు తమరి దృష్టికి తీసుకువస్తాను. ఏవిధంగానైనా ఇండస్ట్రీస్ మూసివేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. అయితే, చట్ట ప్రకారం గవర్నమెంట్ ఇచ్చిన ఆదేశాలను అన్నింటినీ అమలుచేయాలని కోరుతున్నాను. వ్యర్థమైన నీటిని శుభ్రపరచే పరికరాలన్నీ రిపేయిర్‌లో ఉన్నాయి. అవి రిపెయిర్ చేయించి, నీటిని శుభ్రపరచిన తరువాత డ్రైయిన్‌లోకి వదలమని కోరుతున్నాను. ఫిషర్‌మెన్ కమ్యూనిటీవారు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. చెరువువల్ల వచ్చిన నష్టానికి కొంతమందికి డబ్బు చెల్లిస్తామని చెప్పారు. అందులో కొంత ఇచ్చారు. మిగిలిన మొత్తం ఇప్పించమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పాత ప్రభుత్వం రాజమండ్రి నుండి సముద్రం వరకు డెడికేటెడ్ కెనాల్ ఒకటి కట్టాలనే ఉద్దేశ్యంతో ప్రపోజల్ పెట్టారు. కెనాల్ కట్టినప్పటికీ పొల్యూటెడ్ వాటర్ పొలాలకు వెళ్లి ఇప్పటిలాగే రైతులు నష్టపోవటానికి అవకాశం ఉంది కాబట్టి కెనాల్ స్థానంలో పైప్‌లైన్ ఏర్పాటుచేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. అందుకొరకు రూ.30 కోట్లు లేక రూ.40 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. గత ప్రభుత్వంవారు దీనిని కట్టకుండా ఎందుకు మానేశారో తెలియదు. నేను మీద్వారా ముఖ్యమంత్రిగారిని, ఫైనాన్స్ మినిష్టర్‌గారిని

కోరేదేమంటే డెడికేటెడ్ కెనాల్‌ను పైప్‌లైన్ క్రింద మార్చి ఆ పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తిచేయించమని కోరుతున్నాను. ఇండస్ట్రీకి సంబంధించినంతవరకు వ్యర్థమైన నీటిని శుద్ధిచేసే పరికరాలను రిపెయిర్ చేసి పరిసరాల్లో ఉండే రైతులను కాపాడమని కోరుతున్నాను. ఈ క్వశ్చన్ ఈ రోజు ఎక్కడ పోతుందో అని భయపడ్డాను. ఈ అవకాశం కల్పించినందుకు మీకు, అపోజిషన్ పార్టీ వారికి నమస్కారాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, దురదృష్టవశాత్తు పెద్దాపురం పరిసర ప్రాంతాల్లో ఇటువంటి ఇండస్ట్రీస్ ఎక్కువగా ఉండటంవల్ల అక్కడ పొల్యూషన్ పెరుగుతోంది. Not only water, but also air pollution is taking place. వాటర్ పొల్యూషన్‌ను అరికట్టటానికి మేము అనేకమైన చర్యలు చేపట్టాము. ఈ ప్లాంట్ రోజుకు 20 కిలో లీటర్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ డిస్టిలరీ కోసం, నీటిని శుద్ధిచేయటం కోసం సుమారు రూ.1.5 కోట్లతో ప్రైమరీ ట్రీట్‌మెంట్ అండ్ ఎనిరోబిక్ డైజెస్టర్‌ను 1997వ సంవత్సరంలో ఏర్పాటుచేయటం జరిగింది. అయినప్పటికీ ఈ కలుషిత జలాలను పూర్తిగా శుద్ధిచేయటం జరగటంలేదు. ఇందుకు సంబంధించి వారికి మా కాలుష్య నియంత్రణ మండలివారు మరలా ఆదేశాలు జారీచేశారు. ఈ ఆదేశాల ప్రకారం వారు సెకండరీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేయాలి. దీనిని ఏరియేషన్ ప్లాంట్స్ అంటారు. ఇవి ఎరేంజ్ చేస్తే వాటర్ పొల్యూట్ అవ్వదు. దీనిని చేశారో, లేదో తెలుసుకోవటానికి ఈ నెల 17వ తేదీన లీగల్ హియరింగ్ కోసం వారిని పిలుస్తున్నాము. లీగల్ హియరింగ్ జరిపిన తరువాత లీగల్ హియరింగ్ చేసిన కమిటి ఏ సూచనలైతే ఇస్తుందో ఆ సూచనలను మేము తప్పకుండా అమలుచేస్తాము. అమలుచేసి, అవసరమనుకుంటే ఈ ప్లాంట్‌ను మూసివేయటానికి కూడా మేము చర్యలు తీసుకుంటాము.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈస్ట్ గోదావరి జిల్లాల్లో ఇండస్ట్రియల్ పొల్యూషన్‌వల్ల చాలా బాధాకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గౌరవసభ్యులు కూడా అడిగారు. దీనిపై త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే అక్కడి పొలాలు, డ్రింకింగ్ వాటర్ కూడా ఎఫెక్ట్ అయ్యే పరిస్థితి ఉంది. రాజమండ్రినుండి ఇంచుమించు కాకినాడ వచ్చే వరకు అటు కెనాల్ రోడ్డులోగాని, ఇటు సామర్లకోట ఎ.డి.బి. రోడ్డులోగాని చాలా ఇండస్ట్రీస్ వచ్చాయి. దానివల్ల ఈ పొల్యూషన్ ఎఫ్లుయెంట్స్ ఎక్కువై కొన్నికొన్ని సందర్భాలలో అవి పొలాల్లో, డ్రింకింగ్ వాటర్‌లో మెర్జ్ అవుతున్నాయి. దీనిని అరికట్టాలంటే, ఆల్‌రెడి డెడికేటెడ్ ఛానెల్ ఒకటి ప్రభుత్వంవద్ద పెండింగ్‌లో ఉంది. రాజమండ్రినుండి కాకినాడవద్ద సముద్రంలో కలవటానికి స్కోప్ ఉండేట్లుగా ఆ డెడికేటెడ్ ఛానల్‌ను వర్కౌట్ చేశాము. ఆ డెడికేటెడ్ ఛానెల్‌కు కావలసిన నిధులు కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆర్. సూర్యప్రకాశరావు(రాజమండ్రి): పవిత్ర గోదావరి ఉన్నటువంటి రాజమండ్రి ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్‌నుండి వ్యర్థపదార్థాలు, వేస్ట్ కెమికల్ వాటర్ మొత్తం డైరెక్ట్‌గా గోదావరిలోకి వెళ్లటంవల్ల రాజమండ్రి ప్రజలు డయేరియా, అమీబియాసిస్ అనే వ్యాధులతో బాధపడుతున్నారు. కెనాల్స్ ద్వారా వస్తున్న పొల్యూటెడ్ వాటర్‌వలన జిల్లా మొత్తంలోని ప్రజానీకం సాగునీరువంటి నీటి సంబంధిత అవసరాల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడి ప్రజానీకం చాలా తీవ్రమైన ఇబ్బందులుపడుతున్నారు. తప్పనిసరిగా సంబంధిత మంత్రివర్యులద్వారా ఈ డెడికేటెడ్ ఛానెల్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని, తమరు ఆదేశించి పూర్తిచేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ (కాకినాడ): ఈ కాలుష్య నియంత్రణ చట్టాన్ని లోకల్ బాడీస్‌కుకూడా అప్లై చేస్తున్నారా, లేదా? లోకల్ బాడీస్ అయిన మునిసిపాలిటీస్‌వల్లగాని, మేజర్ పంచాయితీలవల్లగాని ఉభయ గోదావరి జిల్లాలలో భయంకరమైన కాలుష్యం వెలువడుతోంది. వాటిపై ఎప్పుడైనా దృష్టి పెట్టారా? ఈ రెండు జిల్లాలకు కాలుష్య నియంత్రణ బోర్డు ఒక ప్రణాళికను తయారుచేసి ప్రభుత్వానికి సూచించగలదా అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, గౌరవ మాజీ మంత్రివర్యులు, మాజీ స్పీకర్ అయిన రామకృష్ణుడుగారు ఏ విషయమైతే చెప్పారో అది దాదాపు గత 10 సంవత్సరాలనుండి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. దీనికి చాలా వ్యయం అవుతుంది. Our Government is very much committed to control the pollution. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం. దీనికి చాలా ప్రచారం కావాలి. It is everybody's concern. Our Government is committed to take up this project whenever necessary.

## ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశం

ప్రశ్న సంఖ్య.162 (435)

సర్వశ్రీ టి. దేవేందర్‌గౌడ్(మేడ్చల్), సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల), ఎన్. జనార్దనరెడ్డి, వై.రామకృష్ణుడు – గౌరవనీయులైన ఆర్థికశాఖామంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ప్రపంచబ్యాంక్ అధికారులతో ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో సమావేశమైన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?
ఇ) ఈ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు నుండి ఋణం తీసుకోవటానికి అయిష్టత చూపిన విషయం వాస్తవమేనా?

**ఆర్థికశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):**

అ) అవునండీ.
ఆ) ఆంధ్రప్రదేశ్‌లోని బ్యాంకు కార్యక్రమాలపై చర్చల సందర్భంలో ప్రపంచబ్యాంకు పట్టణాభివృద్ధి ప్రాజెక్ట్ నిధులను 100 మిలియన్ల డాలర్లనుండి 300 మిలియన్ల డాలర్లకు పెంచేందుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. బ్యాంకు మదింపు బృందం ఆగస్ట్ 2004లో రాష్ట్రాన్ని సందర్శించగలదని ఆశించడమయినది.
ఇ) లేదండీ.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, మొన్న ఢిల్లీకి వెళ్లినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు వరల్డ్‌బ్యాంక్ అఫిషియల్స్‌తో మీట్ అయ్యారని చూశాము. దీనిపై మేము కొన్ని ప్రశ్నలు మినిష్టర్‌గారిని అడగదలచుకున్నాము. మన రాష్ట్రంలో మొత్తం వరల్డ్‌బ్యాంక్ ఫండెడ్ ప్రాజెక్ట్‌లు ఏవైతే ఉన్నాయో ఆ ప్రాజెక్ట్‌ల పరిస్థితి ఏమిటి? గతంలో మీరు చెప్పారు. ప్రపంచబ్యాంక్‌నుండి తీసుకువచ్చిన అప్పులను ప్రాధాన్యత లేని ప్రాజెక్ట్‌లకు ఖర్చుపెట్టారని, ఖర్చుపెడుతున్నారని, కండిషన్స్ అన్నింటికీ తలొగ్గుతున్నారని చెప్పటం జరిగింది. ఏ ప్రాజెక్ట్‌నైనా ప్రాధాన్యత లేనిదిగా మీరు గుర్తించారా? గుర్తిస్తే దేనినైనా కేన్సిల్ చేశారా? ఇవికాకుండా క్రొత్తగా వేరే వాటికి వేటికైనా అప్పులు తీసుకువస్తున్నారా? తీసుకువస్తే ఆ ప్రాజెక్ట్‌లయొక్క పర్టిక్యులర్స్ ఏమిటి? మీరు అర్బన్ ప్రాజెక్ట్‌ల విషయం ఒక్కటే చెప్పారు. అదేవిధంగా దానికి ఉన్న కండిషనాలిటీస్ ఏమిటనేది చెప్పవలసినదిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.
ఉ.9.30

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, వరల్డ్ బ్యాంకు వద్ద తీసుకున్న లోన్లతో పాటు ఇతరత్రా కూడా కొన్ని సంస్థలనుండి లోన్లు గతంలో కొన్ని షరతులకు లోబడి తీసుకోవడం జరిగింది. పాలక పక్షం మారినంత మాత్రాన గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయటబం కాని వాటిని రీషేప్ చేయటం కాని మా ఆలోచన కాదు. భవిష్యత్తులో ప్రపంచ బ్యాంకు దగ్గరకు సహాయం కోసం వెళ్లినప్పుడు అంతర్జాతీయంగా వడ్డీరేట్లు తగ్గుతున్న తరుణాన్ని దృష్టిలో పెట్టుకోవడం ఒకటి, ఆ సహాయాన్ని అనుత్పాదక రంగాలకుకాకుండా కేవలం ఉత్పాదక రంగాలకు వెచ్చించవలసివుందనే భావనతో వున్నాము తప్ప మరొకటి కాదు.

ఆన్‌గోయింగ్ వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్ట్స్ ఏమిటని అడిగారు. అవి ః

1. A.P.State High way Project, 2.A.P.Community Management Project 3. Third A.P.Irrigation Project, 4.A.P.District Poverty Project, 5.A.P.Rural Poverty Eradication Project, 6.A.P.Economic Restructuring Project, 7. SAL-I (Structural Adjustment Loan-I), 8. SAL-II(Structural Adjustment Loan-II) ఇవన్నీ ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్స్. అంతే కాకుండా ఇదివరలో వారి సహాయం తీసుకున్న తరువాత క్లోజ్ చేసిన ప్రాజక్ట్స్ 18దాకా ఉన్నాయి. బహుశా ఆ వివరాలు వారికి అవసరం లేదనుకుంటాను. కావాలంటే నేను వారికి ఆ కాపీ పంపడానికి అభ్యంతరం లేదు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః స్పీకర్ సర్, మేమడింగిదేమిటంటే గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చిన అప్పుల గురించి శాసన సభలో కాని outside the House కానిచాలా సందర్భాలలో చర్చ జరిగింది. ఏమనంటే గతంలో ప్రపంచబ్యాంకు నుండి తెచ్చిన ఫండింగ్‌ను మేము ప్రాధాన్యత లేని ప్రాజెక్టులకు ఖర్చు పెట్టామని వారు అన్నారు. ఫలానా ప్రాజెక్టు ప్రాధాన్యత లేనిదనో, లేకపోతే ఎక్కువ వడ్డీకి తెచ్చామనో వాళ్లు గనుక అనుకున్నట్లయితే ఆ వడ్డీని తగ్గించడానికి మీకు రీనెగోషియేట్ చేసుకునేదానికి అవకాశముంది కాబట్టి అటువంటి ఏ ప్రాజెక్టులనైనా మీరు గుర్తించారా? లేదా మేము చేపట్టిన ఏ ప్రాజెక్టునైనా అది అనవసరమనే ఉద్దేశంతో మీరు రద్దు చేయడం కాని డ్రాప్ చేయడం కాని చేశారా? ఎందుకంటే ఆ రోజుమేముప్రపంచబ్యాంకు నుండి అప్పులు తెస్తుంటే మీరు ప్రపంచబ్యాంకు యొక్క జీతగాళ్లంటూ మమ్మల్ని అన్న సందర్భం వుంది. మళ్లీ మీరు వచ్చిన తరువాత కూడా దానిని కంటిన్యూ చేస్తున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ఫలానా ప్రాజెక్టు అనవసరమని, ఫలనా ప్రాజెక్టుకు ఎక్కువ వడ్డీ చెల్లిస్తున్నారని మీరు గుర్తించడం కాని, లేదా ఫలానా ప్రాజెక్టును డ్రాప్ చెయ్యాలని కాని మీరుఎమైనా నిర్ణయాలు తీసుకుని వుంటే మాకు చెప్పండి. my specific question is very clear. మీరు ఈ మధ్య వరల్డ్ బ్యాంకు వారితో చర్చలు జరిపిన సందర్భంలో అలాంటి ప్రాజెక్టులలైనా గుర్తించి వాటిని డ్రాప్ చేయడం జరిగిందా?

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, తమరు ప్రశ్న ఒకసారి చూడండి.

a) Whether it is a fact that the Chief Minister had a meeting with World Bank Officials at Delhi

b) If so, the details thereof; and

c) Whether it is also a fact that this Government is not inclined to borrow from World Bank?

అధ్యక్షా, ఈ మూడు ప్రశ్నలున్నాయి. ఇదివరలో తీసుకున్న ప్రాజెక్టులను రెవ్యూ చేశారా? ఏ ప్రాజెక్టు ఉపయుక్తంగా లేదని మీరు నిర్ణయం చేశారు? ఏ ప్రాజెక్టు ఉపయుక్తంగా వుందని నిర్ధారణ చేశారు? అని ఆయన అడుగుతున్న ప్రశ్నలకు ఇందులో తావే లేదు. It is a debatable point.ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్స్ ఏవి అన్నది చదివి వినిపించాను. అదేవిధంగా క్లోజ్ చేసిన ప్రాజెక్ట్స్ కూడా 18 ఉన్నాయని చెప్పాను. టైమ్ వుందని భావించి మీరు వాటిని కూడా చదవమని అనుమతిస్తే ఆ వివరాలు కూడా చెప్పటానికి అభ్యంతరం లేదని చెప్పాను. మాకు సంబంధించినంత వరకు ప్రపంచబ్యాంకును ఒక శత్రువుగా చూడటం కాని లేకపోతే

ఒక దత్తపుత్రునిగానో భావించి భుజానవేసుకొని మోయడం కాని జరగదు. ప్రపంచబ్యాంకు అనేది ఒక లెండింగ్ ఆర్గనైజేషన్ వారితో మేము సమానంగా ఒక గౌరవప్రదమైన రీతిలో చర్చలు జరపడం జరిగింది. వారు విధించిన షరతులన్నింటికీ తల వూపి అంగీకరించకుండా మన రాష్ట్ర ప్రభుత్వ విధానాకు, ఆలోచనలకు అనుగుణంగా వుండే షరతులకు లోబడి మాత్రమే అప్పులు తీసుకోవచ్చనే ఉద్దేశంతో వున్నాము. ఈ రోజు వారొక్కరే కాకుండా అనేకరకాల లోన్ అసిస్టెన్స్ ఇచ్చే సంస్థలు, ఆర్గనైజేషన్స్ కూడా వున్నాయి. అలాంటి వారితో కూడా గౌరవప్రదంగానేమాట్లాడి లోన్స్ తీసుకురావడం జరుగుతుంది.

ఈరోజున ఒక్కొక్క ప్రాజెక్టు గురించి రెవ్యూ చేయాలంటే నా దగ్గర ఆ సమాచారం లేదు. వేరే సందర్భంలో మీరు ప్రశ్న వేయండి. I am prepared to answrer.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః Sir, my question is wrong అంటున్నారు. నేను రైట్ అంటున్నాను. my question is very specific.స్పీకర్ సర్, క్వశ్చన్ ఒకసారి చూడండి. Whether it is a fact that the Chief Minister had a meeting with World Bank Officials at Delhi.

If so, the details thereof; and

Whether it is also a fact that this Government is not inclined to borrow from World Bank?

స్పీకర్ సర్, దీనికి నేను స్పెసిఫిక్ సమాధానం అడుగుతున్నాను.వరల్డ్ బ్యాంకు అఫీషియల్స్‌ను మీటింగ్‌లో కలిసినప్పుడు క్షేమసమాచారాలు మాట్లాడతారా? కొత్త ముఖ్యమంత్రి గారు ఫస్ట్ టైమ్ వరల్డ్ బ్యాంక్ అఫిషియల్స్‌తో కలిసినప్పుడు ఏ విషయాలు మాట్లాడారు? ఎందుకంటే గతంలో వారు అపోజిషన్ లీడర్‌గా వున్నప్పుడు ఇదే సభలో వరల్డ్ బ్యాంకు నుండి అప్పులు తెచ్చినప్పుడుఏదో మేము వాళ్ల జీతగాళ్లమనే రీతిలో మాట్లాడడం జరిగింది.what made you to talk like that. ఆ విధంగా మాట్లాడడానికి మీకు బేసిస్ ఏమిటి? గతంలో అపోజిషన్ లీడర్‌గా వున్నప్పుడు ఇదే సభలోనూ బయట కూడా వరల్డ్ బ్యాంకు అప్పులకువ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి హోదాలో ఫస్ట్ టైమ్ వరల్డ్ బ్యాంక్ అఫిషియల్స్‌తోకలిసిన సందర్భంలో ఏమి మాట్లాడారో చెప్పమని అడుగుతున్నాను.వాళ్లు కూడా భవిష్యత్తులో వరల్డ్ బ్యాంక్ లోన్స్ కొనసాగిస్తామని చెబుతున్నారు. మరి వాళ్లు విధించిన ఏ కండిషనాలిటీస్‌కు మీరు ఒప్పుకున్నారో చెప్పమనండి. నేను రోశయ్యగారిని తప్పు పట్టడం లేదు. ఎందుకంటే వారు అప్పుడుదీని గురించి ఏమీ మాట్లాడలేదు. గతంలో అపోజిషన్ లీడర్‌గా వున్నప్పుడు అలా మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రిగా వారితో ఏవిషయాలు మాట్లాడారో తెలుసుకోవాలనుకుంటున్నాము. ఎందుకంటే గతంలో మమ్మల్ని వరల్డ్ బ్యాంక్ జీతగాళ్లమనే పద్ధతిలో మాట్లాడిన వ్యక్తి ఇప్పుడు గౌరవప్రదంగా మాట్లాడారంటున్నారు. వారితో మాట్లాడిన సందర్భంలో గతంలో చేపట్టిన ప్రాజెక్టులలోఫలానా ప్రాజెక్టు అనవసరంగా చేపట్టారని భావించడం కానిలేదా ఎక్కువ వడ్డీ చెల్లిస్తున్నారని కాని దేన్నైనా డ్రాప్ చేయాలని నిర్ణయించారా? స్పీకర్ సర్, ఇప్పుడు దీనిపై చర్చించడానికి టైమ్ సరిపోదంటే ఇంకొక రోజైనా సరే డిబేట్ పెట్టండి.దీనిపై డిబేట్ జరగాలి.

శ్రీ పి. జనార్థన రెడ్డి(ఖైరతాబాద్)ః అధ్యక్షా, ప్రపంచబ్యాంకు లోన్ కావాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారువరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంటు గారికి ఏదైనా లేఖ రాశారా? ఆ లేఖలో APSRTC ని మూసివేస్తామని, అదేవిధంగా రెండు రూపాయలకు కిలోచొప్పున ఇచ్చే సబ్సిడీ బియ్యాన్ని ఎత్తివేస్తామని మద్య నిషేధాన్ని ఎత్తి వేస్తామని, అదేవిధంగా గవర్నమెంట్ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తామని ఈ విధంగా తెలుపుతూ వారికి లేఖ రాశారా? గతంలో వున్న ముఖ్యమంత్రి గారువరల్డ్ బ్యాంకు లోన్ కోసం అంగీకరించిన షరతులేమిటో చెప్పాలని కోరుతున్నాను. గతంలో వున్న ప్రభుత్వం వరల్డ్ బ్యాంకు విధించిన షరతుల

మేరకు రాష్ట్రంలో లాభాలలో నడుస్తున్న 36 ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడానికి నిర్ణయం తీసుకోవడం నిజం కాదా అని నేను అడుగుతున్నాను.

ఉ.9.40

గత ప్రభుత్వం వాళ్లు ఎపిఎస్ఆర్టిసి, ఎపిఎస్ఐడిసి లను మూసేయాలనే ప్రయత్నంలో వుండిరి . సబ్సిడీ బియ్యాన్ని ఎత్తే యాలని అనుకున్నారు. హాస్పిటల్స్‌లో యూజర్ ఛార్జెస్‌ను ప్రపంచ బ్యాంకు ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారమే పెట్టడం జరిగిందా? దయచేసి తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, అందరికీ కలిపి జవాబు చెప్పడానికి నాకు జ్ఞాపక శక్తి తక్కువ . అందుకని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : లిస్ట్‌లో పేర్లున్న వారికి అవకాశం ఇవ్వకుండా ఇతరులకు ఇవ్వడం సమంజసం కాదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దేవేందర్‌గౌడ్ గారు అడిగిన మూడు ప్రశ్నలకు నేను చాలా స్పష్టంగా సమాధానం చెప్పాను. Evade చేయడానికి నేను ప్రయత్నం చేయలేదు. ప్రశ్న, జవాబు కూడా చదువుతున్నాను.

(a) Whether it is a fact that the Chief Minister had a meeting with World Bank Officials at Delhi;

(Answer) Yes, sir.

(b) If so, the details thereof; and

(Answer)During discussions on Bank's Programmes in Andhra Pradesh, the World Bank has agreed, in principle to increase funding for Urban Development Project from $ 100 Million to $ 300 Million. Appraisal team of the Bank is expected to visit the state in August, 2004.

(c) Whether it is also a fact that this Government is not inclined to borrow from World Bank?

(Answer)No, sir.

కాబట్టి నేను ప్రశ్నలకు జవాబు చెప్పాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : వరల్డ్ బ్యాంకు అధికారులతో డిస్కషన్ జరిగినపుడు ఇదొక్క అంశమే చర్చకు వచ్చిందా? అలా వచ్చింటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దేవేందర్‌గౌడ్ గారు చాలా ప్రశాంతంగా వుండే మనిషి . ఈరోజు ఏంటో నాకు తెలియడం లేదు, ఇలా మాట్లాడితే ఎలా అధ్యక్షా ? నేను మీతో ఒక విషయం మాట్లాడడానికి వస్తాను, మీరు కలుస్తారు. అదే గాకుండా ఎలా వున్నారు, ఏమిటి అని అడిగితే ఆ మాట కూడా చెప్పలేదంటే ఎలా? అలాగే చంద్రబాబు గారిని కలిసి, ఇదిగో బాబుగారూ, శాస నసభ సమావేశాలు జరగబోతున్నాయి ఫలానా తేదీ నుంచి, స్పీకర్ గారితో మాట్లాడుతున్నానంటే, అంత వరకే మాట్లాడాలి, ఇంకేమీ మాట్లాడకూడదంటే ఎలా? అంతేగాని ఏదైనా సబ్‌స్టాన్స్ వుంటే అడగండి, చెబుతాను.

ముఖ్యమంత్రిగారు మే 14, 2004 న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 26.5.2004 న మన ఇండియా లో వుండే వరల్డ్ బ్యాంకు డైరెక్టర్ మైఖేల్ కార్టర్ గారు మన ముఖ్యమంత్రిని కంగ్రాట్యులేట్ చేస్తూ ఉత్తరం వ్రాశారు . అందులో ఏమి వ్రాశారంటే " The bank looks forward to continued partnership with the Government of Andhra Pradesh in the interest of the poorest sections of the community. "

దానికి జవాబుగా మన చీఫ్ మినిష్టర్‌గారు 16.6.2004 నాడు మైఖేల్ కార్టర్ గారికి ఉత్తరం వ్రాశారు. అదేమంటే "He expressed his desire for continued period of fruitful association with the World Bank. He has also expressed his appreciation of World Bank decision to agree in principle $ 300 million urban development projects. "

అలాగే మైఖేల్ కార్టర్‌గారు 30.6.2004 న చీఫ్ సెక్రటరీ గార్కి మరొక ఉత్తరం వ్రాశారు. ఇది గాకుండా 8.6.2004 న ఢిల్లీలో ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్ భవన్‌కు వెళ్లిన తర్వాత బ్రేక్‌ఫాస్ట్ మీటింగులో కార్టర్‌గారు వచ్చి కలవడం జరిగింది. ఆ సందర్భంలో జనరల్‌గా on going projects గురించి భవిష్యత్తులో వరల్డ్ బ్యాంకుతో కావలసిన సంబంధ బాంధవ్యాల గురించి మామూలుగా పత్రికలలో వచ్చిన వార్తలే గాకుండా మేము ఈ పరిస్థితుల్లో ప్రభుత్వానికి వచ్చాం, ఈ కార్యక్రమాలు చేస్తున్నామనే ప్రస్తావన కూడా జరిగింది. అలాగే 3.7.2004 న కార్టర్‌గారు హైదరాబాదు వస్తే ఇక్కడ కూడా వారితో లంచ్ సందర్భంలో కలు సుకోవడం జరిగింది. మామూలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యాలు వారికి తెలియజేయడం, దానిపై వారి ఆలోచనలు కూడా వినడం జరిగింది. పత్రికలలో కూడా వచ్చింది, బహుశా అది వారి మనసులో వుండ వచ్చు . ఉచిత విద్యుత్ గురించి వారి భావాలు వారికున్నాయి. వారి భావం వారికున్నా, విద్యుత్ సంస్కరణల ప్రాజెక్టుకు సంబంధించి వరల్డ్ బ్యాంకు నుంచి లోన్ కంటి న్యుయేషన్ గాని మరొకటి గాని లేదు. That is a closed chapter. వారికి ఇవ్వవలసిన బాకీ కూడా ట్రాన్స్‌కో repay చేసింది. అయితే వారికి కొన్ని ఆలోచనలున్నాయి. పవర్‌ను ఇన్‌పుట్‌గా ట్రీట్ చేస్తూ ఫ్రీగా ఏ పరిస్థితుల్లో ఇవ్వవలసి వచ్చిందో ముఖ్యమంత్రి గారు వివరించిన తర్వాత వారన్నదేమంటే, small and marginal farmers ను targeted group గా పెట్టుకుని , భవిష్యత్తులో ఉత్పాదన పెరుగుతుందనే భావన వుంటే , అది ఒక రకంగా వుంటుందని సూచన ప్రాయంగా చెప్పడం జరిగింది. ఆ ప్రాజెక్టులో లోన్ అసిస్టెన్స్ లేదు, దాన్ని టెర్మినేట్ చేయడం గాని, కంటిన్యూ చేసే పరిస్థితి గాని లేదు. మిగిలిన ప్రాజెక్టుల గురించి నేను ఇప్పుడే చెప్పాను. వాటి గురించి ఆయనతో మాట్లాడడం జరిగింది. ఇక్కడికి వచ్చిన తర్వాత మర్యాద పూర్వకంగా కలుకుని ఇండియాలో వరల్డ్ బ్యాంకు రెప్రజెంటేటివ్ గా వున్న వారితో మనకు ఉండవలసిన సంబంధ బాంధవ్యాల గురించి అనుకున్నాం తప్ప ప్రత్యేకంగా ఒక ఎజెండా పెట్టుకుని , ఆ ఎజెండా మీద ఢిల్లీలో గాని ఇక్కడ గాని వారితో మాట్లాడినటువంటి సందర్భం లేదు. ప్రాజెక్టువైజ్‌గా రెవ్యూ చేయలేదని ఇంతకు ముందు చెప్పాను. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, మేము చేపట్టిన కార్యక్ర మాలు ఉత్పాదనకు దోహద పడలేదనే భావన మీకుంది, మీరు ఆ కండీషన్స్‌ను ఏమైనా మార్చారా అని అడిగారు. వారికి కూడా తెలుసు . జనరల్‌గా గతంలో ప్రభుత్వం చేసుకున్న మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్‌కు సంబంధించిన డిస్కషన్స్ తోబాటు అనేక డాక్యుమెంట్స్ వున్నాయి. ఫ్రీ పవర్‌కు సంబంధించి వారికి అంగీకారం లేదు. మేము వచ్చిన తర్వాత వారి(వరల్డ్ బ్యాంకు ) అంగీకారం, అనుమతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా నిర్ణయం తీసుకుని ఇది ఈ రాష్ట్రంలో అవసరం, వ్యవ సాయం నిర్లక్ష్యం చేయబడింది, ఉత్పాదనకు దోహద పడాలనే భావనతో మేము ఫ్రీ కరెంటు ఇచ్చాం . ఎపిఎస్‌ఆర్‌టిసి క్లోజర్ గురించి కొన్ని సూచనలు డిస్కషన్‌లో చేశారు, ఆ సూచనలను మేము అంగీకరించలేదు. ఇలా కొన్ని కార్యక్రమాలకు సంబంధించి వారి సూచనలతో మేము అంగీకరించలేదే తప్ప వారితో శతృత్వమో మరొకటో లేదు. భవిష్యత్తులో వారితో ఉండవల సిన సంబంధ బాంధవ్యాలు వుంటాయి. మనకు సవ్యమైన రీతిలో వారి దగ్గర ఆర్థిక తోడ్పాటు గాని, ఋణ సౌకర్యం గాని ఇతరత్రా సహాయం తీసుకోవడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాం . అది కూడా గౌరవ ప్రదమైన రీతిలో చేస్తాం, వారు కూడా అదే రీతిలో వ్యవహరిస్తారనే విశ్వాసం నాకుంది.

శ్రీ సిహెచ్ . రాజేశ్వరరావు ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటున్న సందర్భంగా ప్రపంచ బ్యాంకు యొక్క విషయాలు, మంచి తనాన్ని చాలా మంచిగా చెప్పారు. కాని ప్రపంచ బ్యాంకుతో అప్పులు తీసుకోవడం , ఇంతవరకు తీసుకున్న విధానాలలో మన రాష్ట్రం యొక్క ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టడం జరిగిందని, మన రాష్ట్ర ప్రజల యొక్క ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాన్ని కూడా తాకట్టు పెట్టడం జరిగిందని చాలా పెద్దగా రాష్ట్రంలో రాజకీయ ప్రచారం జరిగిన నేపథ్యంలో – మళ్లీ ప్రపంచ బ్యాంకు దగ్గరకు అప్పులకోసం పోతున్నారని ప్రజలు తీవ్రమైన ఆందోళనలో వున్నారు. వంద మిలియన్ల డాలర్ల నుంచి మూడు వందల మిలియన్ల డాలర్ల వరకు అప్పు అడగడం, దాన్ని ఇవ్వడానికి వారు సంసిద్ధత వ్యక్తం చేసిన వార్తలను సంతోషంగా చెప్పుకుంటున్నా, ఈ ప్రజలలో వున్న అపోహ, ఆందోళనలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తనయొక్క కార్యక్రమాన్ని , ప్రపంచ బ్యాంకుతో పెట్టుకున్న సంబంధాన్ని గాని, అప్పులను గాని పునరావృత్తి చేస్తుందా?

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, అవతలి వైపున కూర్చున్న రాజేశ్వరరావు గారి నుంచి ఈ సలహా వస్తుందని నేను అనుకోలేదు. అంటే ప్రపంచ బ్యాంకుతో మీరు చేసుకున్న ఒప్పందాలన్నీ సవ్యమైనవి కావని ప్రజల్లో ఆందోళన వుందని ఇప్పుడు మీరు గుర్తించారు, ఇదివరలో గుర్తించ లేదు. ఓ.కె., మీరు గుర్తిస్తే సంతోషం . అది గుర్తించి మీరు అక్కడ కూర్చుని వద్దన్నా, లేదా వాళ్లతో కంటిన్యూ చేయమన్నా ప్రభుత్వం ఆ రెండు సలహాలను కూడా విని సముచితమైన సలహా తీసుకుని సముచితమైన రీతిలో ఆలోచించి ప్రొసీడ్ అవుతాం .

ఉ.9.50

శ్రీ వై . రామకృష్ణుడుః ఇదే హౌస్‌లో అనేక సంధర్భాలలో వరల్డ్ బ్యాంకు గురించి చాలా డీప్‌గా డిస్కస్ చేశారు. అప్పుడు లెజిస్లేటివ్ మినిస్టరుగారు హౌస్‌లో లేరు. ఆరోజు మేము తీసుకున్న కండిషనాలిటీస్‌ను మీరు వద్దన్నారు. మీరు ఆ కండిషన్సును బేస్ చేసుకుని లోన్ తీసుకున్నారా? దాదాపు రు.16 వేల కోట్లు ఈ 26 స్కీమ్స్‌కు తీసుకుంటే దానిలో రు.13 వేల కోట్లు వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకున్నారు. మేము ఒప్పుకున్న కండిషన్సును, మేమైతే /కాంగ్రెసు పార్టీ/ఒప్పుకోమని అన్నారు. మరల ఆ కండీషనాలిటీస్ మీద కంటిన్యూ అవుతున్నామని చెప్పారు. దానిని మీరు కంటిన్యూ చేస్తున్నారా? అంటే జవాబు చెప్పలేదు. అంతేకాకుండా అన్‌ప్రొడక్టివ్ ఎక్స్పెండిచర్ అని 26 స్కీమ్‌ల మీద పెట్టారని, మేమైతే ఆ విధంగా ఖర్చు పెట్టమని అన్నారు. కాని ఈ రోజు బడ్జెట్‌లో చూస్తే మేము పెట్టిన స్కీమ్స్‌ను, ప్లాన్ ఎలకేషన్స్‌లో అవే స్కీమ్స్‌ను పెట్టారు. మమ్ములను అన్‌ప్రొడక్టివ్ ఎక్స్పెండిచర్‌కు ఖర్చు పెట్టారని మీరు మరల వాటికే ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు? ఈ సంవత్సరం మీరు ప్రపోజ్ చేసిన లోన్ రు.8803 కోట్లు బడ్జెట్‌లో అధికంగా బారో చేస్తున్నారు. ఏ సంవత్సరంలో కూడా ఇంత హయ్యెస్ట్ బారోయింగ్ లేదు. ప్రొడక్టివ్ ఎక్స్పెండిచర్‌కు ఖర్చు పెడతామని అన్నారు. అంతేకాక ఆస్ట్రియా బ్యాంక్, ఎల్ఐసి, వరల్డ్ బ్యాంకు నుండి లోన్ తెస్తామన్నారు. ఇప్పుడున్న లోన్ కాకుండానా? లేక ఈ లోన్‌లో ఉమ్మడిగా ఉందా? ఈ మూడు సంస్థల నుండి తెస్తే ఈ సంవత్సర అంతానికి ఎంత లోన్ అవుతుంది? ఆ లోన్ వస్తే డెట్ పెరుగుతుందా?

శ్రీ పి.జనార్ధన్ రెడ్డిః రోశయ్యగారు నేను అడిగిన దానికి జవాబు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ః ఇది వైడ్ సబ్జక్ట్ . అప్రొప్రియేషన్‌లో అందరి అభిప్రాయాల గురించి చెబుతారు.

శ్రీ కె.రోశయ్యః రామకృష్ణుడుగారు ఆర్థికశాఖా మంత్రిగా చాలాకాలం చేశారు. వారి దగ్గర నుండి సలహాలు వస్తే నా ఫంక్షనింగ్ ఇంప్రూవ్ చేసుకోవడానికి పనికి వస్తుంది. వారి సలహాలు వినడానికి రెడీగా ఉన్నాను. రాజేశ్వరరావుగారు 300 మిలియన్ డాలర్లు రుణం తీసుకుంటున్నారని అన్నారు. దానిని మేము మొదలు పెట్టలేదు. అది గతంలో ప్రారంభమైనది. ఒక

ప్రాజెక్టుకు అడిగిన సహాయాన్ని , మేము కూడా కొనసాగిస్తున్నాము. వద్దని చెప్పలేదు. గవర్నమెంట్ అనేది కంటిన్యువస్ రన్నింగ్. చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక ఒప్పందం చేసుకుంటే, ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా రాగానే ఆ ఒప్పందాన్ని టర్మినేట్ చేయడం అనేక యాంగిల్స్ నుండి చూడాలి. ఇది సవివరమైన ఒప్పందం అనుకున్నా కూడా లీగల్గా ఉండే ఆబ్లిగేషన్స్ , రాష్ట్రప్రభుత్వానికి ఉండే గౌరవం ఇవన్నీ టర్మినేషన్కు సంబంధించి చూడవలసిన అవసరం ఉంటుంది. జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడుతూ ఆర్టిసి గురించి అడిగారు. నేను దానికి జవాబు చెప్పాను. గతంలో జరిగిన డిస్కషన్సులో ఒక సందర్భంలో ఆర్టిసి వల్ల ఉపయోగం లేదు అనే సూచన రావడం జరిగింది. ఆ సూచనను ఈ ప్రభుత్వం అంగీకరించడం లేదు. గతంలో ఫ్రీ పవర్ వాంఛనీయం కాదన్నారు. దానిని మేము అంగీకరించడం లేదు. కొన్ని కొన్ని సూచనలను మేము అంగీకరించడం లేదు. ఒక లోన్ ఒక ప్రాజెక్టుకు తీసుకువస్తే , ఆ లోన్ కంటిన్యూ అవుతుంటే , దానికి ఉన్న కండిషనాలిటీస్ను మార్చడానికి కాని, వారితో మాట్లాడడానికి కాని, మార్చండి అని అనడం కాని సబబని అనుకోవడం లేదు. రామకృష్ణుడుగారు చాలా ఎక్కువ లోన్ తెస్తున్నారని అన్నారు. అవసరం ఉంది తీసుకువస్తున్నాము. గతంలో మేము లోన్ తేకూడదని అనలేదు. అవసరం ఉన్నంతవరకు తేవాలి. అది నీడ్ బేస్డ్గా, ఉత్పాదనకు ఉపయోగ పడేలా ఉండాలన్నాము. తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు లోన్ ఎవరికీ పుట్టదు, మీ మొహాలు చూచి ఎవరూ ఇవ్వరు, మమ్ములను చూసి లోన్ ఇస్తారని అన్నారు. బహుశా ఇప్పుడు మాకు కూడా ఎక్కువ లోన్ వస్తుందంటే మా మొహాలు చూసి కూడా లోన్ ఇస్తున్నారేమో . లోన్ తేకూడదని మేము ఎప్పుడూ చెప్పలేదు.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్(కర్నూల్)ః అధ్యక్షా, వరల్డ్ బ్యాంకు గురించి చాలా సందర్భాలలో ఈ హౌస్లో చెప్పడం జరిగింది. నేను క్వశ్చన్ క్వోట్ చేస్తాను. గత ప్రభుత్వ హయాంలో వరల్డ్ బ్యాంక్ కండిషన్సుకు వ్యతిరేకంగా ఆందోళన చేశాము. జైలుకు వెళ్లాము, దెబ్బలు తిన్నాము. ఎ.పి. రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్ సందర్భంగా ఆనాటి ముఖ్యమంత్రిగారు వరల్డ్ బ్యాంక్ డైరెక్టర్తో జరిగిన చర్చలలో, వ్రాసిన ఉత్తరాలలో ప్రజలకు సంబంధించిన అనేక అంశాలలో విద్య, వైద్యం మీద ఖర్చు తగ్గిస్తామని, ప్రజల మీద యూజర్ ఛార్జీల భారం వేస్తామని, సబ్సిడీలు తగ్గిస్తామని, రేషన్ కార్డులు తగ్గిస్తామని, ఉద్యోగావకాశాలను తగ్గిస్తామని, పెన్షనర్స్కు పెన్షన్ తగ్గిస్తామని, ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటుపరం చేస్తామనే కండిషన్సును అంగీకరించి నెగోషియేట్ చేసి ఒప్పందం చేసుకున్నారా, లేదా? రాష్ట్రానికి గ్రాంటు 50 శాతం డబ్బులు వస్తున్నాయంటే, మీరు అడ్డుకుంటున్నారని అన్నారు. ఆ విధంగా 50 శాతం ఫ్రీగా వచ్చిందా? 30 శాతం గ్రాంటుగా, 70 శాతం లోన్గా వచ్చిందా? వడ్డీ రేటు 9 శాతం లోపని అన్నారు. అంటే సగానికి నాలుగు శాతం అవుతుందని అన్నారు. అంటే వడ్డీ రేటు నాలుగు శాతమేనా? మే నెలలో గవర్నమెంట్ ఏర్పడితే వెనువెంటనే వరల్డ్ బ్యాంకు వారు చర్చలు జరిపారంటే వారు ఎంత యాంక్షస్గా ఉన్నారో అర్థమవుతుంది. గత ప్రభుత్వంలో చేసినటువంటి సూచనలను పెడితే వాటిని అంగీకరించి లోన్ తీసుకుంటారా?

శ్రీ కె.రోశయ్యః లోన్కు సంబంధించిన కండిషనాలిటీస్ ఒక్కొక్క లోన్కు ఒక్కొక్క విధంగా ఉంటాయి. అవన్నీ నాదగ్గర లేవు. గతంలో లోన్ తీసుకునేటప్పుడు అంగీకరించిన కండిషన్సు ఏమైనా మారుస్తారా? రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్టుకు సంబంధించి నెగోషియేషన్సు ఎంత వరకు పూర్తి అయ్యాయని అన్నారు. ఈ స్టేజ్లో మేము మాట్లాడేది లేదు. ఏదైనా కొత్త ప్రాజెక్టుకు, కొత్త ప్రోగ్రామ్కు లోన్ అసిస్టెన్సు కోసం వెళ్లేటప్పుడు మాదైన ఆలోచనతో ఒక స్పష్టమైన అవగాహనతో , ఉచితంగా ఉంటాయనే కండిషన్సును అంగీకరిస్తాము.

ఉ. 10.00

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి ః ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు తెచ్చిన సందర్భములో ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి తెచ్చింది అనే దానిపై సర్వత్రా చర్చ జరిగింది. దానిలో మాకు వున్న డౌట్స్ ఏమిటంటే వాస్తవంగా ఉత్పాదక రంగానికి ఎంత ఖర్చు పెట్టారు? మౌలిక సదుపాయాలకు ఎంత ఖర్చు పెట్టారు? మా వాదన ఏమిటంటే మౌలిక సదుపాయాలకు ఎక్కువ పెట్టినందువల్ల

ఉత్పాదక రంగాలకు తక్కువ పెట్టారు అనేది. దానిపైన ఒక క్లారిటీ కావలసి వుంది. ఈ రోజు మన రాష్ట్రంలో ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో చూస్తే అంతా కాంట్రాక్టు బేసిస్ ఉద్యోగాలు వచ్చాయి. అన్ని డిపార్టుమెంట్స్‌లో చాలా మంది వచ్చారు. విద్య, వైద్య రంగాలలో కూడా కాంట్రాక్టు ఉద్యోగులు వచ్చారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి ఆ కాంట్రాక్టు ఉద్యోగాలు ఇచ్చారా? లేక ఆనాటి ప్రభుత్వమే ఆలోచించి పెట్టిందా? ఈ ప్రశ్నలకు మంత్రిగారిని తమ ద్వారా సరైన సమాధానం ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీకు సమాధానం కావాలంటే మీరు ప్రశ్నను ఏవిధంగా ఇచ్చారో ఆ ప్రశ్నకు రెలెవెంట్‌గా మంత్రిగారు సమాధానం ఇవ్వగలుగుతారు. ఇది వరల్డ్ బ్యాంకుకు సంబంధించినది కాబట్టి వరల్డ్ బ్యాంకుకు సంబంధించిన అన్ని ప్రశ్నలు దీనిలో వేస్తే మినిష్టరు గారు ఎలా జవాబు చెబుతారు? కాబట్టి ఈ పాయింట్‌లో ఏమి వున్నాయో దానిపైన అడగాలి. **Endukante** World Bank is a very wide subject.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి : అధ్యక్షా, ఉత్పాదక రంగాల గురించి మంత్రిగారు చెప్పారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఉద్యోగాలకు సంబంధించినంత వరకు వారు అడిగారు. అన్నీ కాంట్రాక్టు ఉద్యోగాలు, కాంట్రాక్టు డాక్టర్లు, కాంట్రాక్టు టీచర్లా లేకపోతే ఇంకొకటా అని అడిగారు. ఉద్యోగాలకు సంబంధించినంత వరకు ఈ ప్రభుత్వం ముందు సమాచారం సేకరిస్తుంది. ఏ కాటగిరీలో ఎంత మంది వున్నారు, వారి terms of conditions of appointment HÑ$siý? Mode of recruitment ఏమిటి? NMRలో 17,18 సంవత్సరాల నుండి వున్న వారు వున్నారు. వారు ఏ కండిషన్స్‌లో కంటిన్యూ అవుతున్నారు? MPEO లో 5,000 మంది, 7,000 మంది అంటున్నారు. మొన్న వెళితే 7,700 మంది అంటున్నారు. ఆ నెంబరు ఎంత వుందో తెలియదు. ఈ వివరాలన్నీ కూడా సేకరిస్తున్నాము. వీటిని సేకరించి చాలా లోతుగా పరిశీలన చేసిన తరువాత No.1 financial commitment ఏమిటి? నెంబరు 2 ఏమిటంటే ఇదివరలో డిఫరెంట్ పేర్లతో కాంట్రాక్టు లేబర్‌ను కాని, కాంట్రాక్టు ఉద్యోగులను కాని అపాయింట్‌మెంట్ చేసుకునేటప్పుడు ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక పద్ధతి వుందని అంటున్నారు. వీటిని లోతుగా పరిశీలించిన తరువాత ఒక విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాలి తప్ప ఇప్పుడు నేను ఆన్సర్ చేయగలిగినటువంటి ప్రశ్న కాదు అది.

మిస్టర్ స్పీకర్ : మీ ప్రశ్నకు వారు సమాధానం చెప్పారు. ఇది వరల్డ్ బ్యాంకు షరతులకు ప్రశ్న కాదు. ముఖ్యమంత్రి సమావేశం గురించి అడిగారు. దానిని ఇంత వైడ్‌గా చేస్తే ఎలా జవాబు వస్తుంది. కండీషనాలిటీస్ పైన క్వొశ్చన్ కాదు ఇది.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా , ఫైనాన్స్ మినిష్టరు మాట్లాడుతూ ఆర్‌టిసి., గురించి మాట్లాడారు. మీరు చెప్పే విధానం చూస్తుంటే ప్రైవేటైజ్ చేయడానికి అనుకూలంగా మాట్లాడారు. ఇది ఎప్పుడూ జరగలేదు. లేనిపోని అపోహలు క్రియేట్ చేయకండి. ఎలక్షన్స్‌లో మీరు చెప్పారు. వాళ్లను నమ్మించడానికి ప్రయత్నం చేశారు. కొంతవరకు మీరు జయప్రదం అయ్యారు. మీరు ఎప్పుడైనా రికార్డ్స్ చూపించగలిగితే ఎప్పుడూ కూడా ఆర్‌టిసి.,ని ప్రైవేటైజ్ చేస్తామని ఎక్కడా చర్చకు రాలేదు. సింగరేణి కాలరీస్‌ను కూడా ఈ విషయాలలో మీరు క్లియర్‌గా ప్రైవేటైజ్ చేస్తారని ఇలాంటివన్నీ చాలా చెప్పారు. అవి చాలా క్లియర్‌గా, రికార్డుగా వుండాలి. ఆర్‌టిసి., విషయంలో ఎప్పుడూ చర్చకు రాలేదు. మేము ఎప్పుడూ ఒప్పుకోలేదు. అదే విధంగా సింగరేణి కాలరీస్‌ను ప్రైవేటైజ్ చేయడం కూడా చర్చకు రాలేదు. దానికి కూడా మేము ఎప్పుడూ ఒప్పుకోలేదు. మేము అరువు తీసుకువచ్చామని ఎన్నోసార్లు చెప్పాము. గతంలో చెప్పినప్పుడు ఏ విధంగా మనకు అనుకూలంగా వుంది, గ్రాంట్ ఎంత వచ్చింది, లోన్ ఎంత వచ్చింది, రేట్ ఆఫ్ ఇంట్రెస్టె గురించి చెప్పిన మాట వాస్తవం. అయితే మీరు మాట్లాడినప్పుడు ఈ కండీషనాలిటీస్‌ను మేము ఒప్పుకున్నామని మీరు మాట్లాడారు. మాట్లాడడమే కాదు, ఆ రోజున రాజశేఖరరెడ్డి గారు ప్రతిపక్ష నాయకులుగా

వున్నప్పుడు ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ప్రభుత్వానికి ఇచ్చిన అధికారాన్ని తాకట్టు పెట్టే అధికారాన్ని ఎవరు ఇచ్చారు అని మాట్లాడారు. అదే విధంగా 1999-2000లో డాలర్ ఫ్లక్చువేషన్ వుండి, తగ్గింది. మనం డబ్బులు కడుతున్న వాటికి 10,12 శాతం పెరిగే అవకాశం వుందని మాట్లాడారు. ఈ విషయాలన్నీ నేను మిమ్ములను అడుగుతున్నాను. కంట్రీ డైరెక్టర్ అజయ్ గారి దగ్గరకు పోయినప్పుడు మీ ముఖ్యమంత్రిగారు ఈ విషయాలన్నీ చర్చించారా? ఇప్పుడు ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ వున్నాయి. ఈ ప్రాజెక్ట్స్ కండిషన్స్‌కు వ్యతిరేకంగా వున్నప్పుడు ఎందుకు క్యాన్సిల్ చేయరు? ఆ రోజున మీరు చెప్పారు. దీని పైన గట్టిగా ఊరూరా పోయి మీరు చెప్పారు. ఆ రోజు అయినది కాబట్టి కంటిన్యూ చేస్తామని అంటున్నారు. అదే కండీషనాలిటీస్‌కు ఒప్పుకుంటామంటే మీరు ఆ రోజు కండీషనాలిటీస్ తప్పు అన్నందు వలన కరెక్ట్ కాదు. మీరు అన్ని ప్రాజెక్టులు క్యాన్సిల్ చేసుకొని మేము అన్ని ప్రాజెక్టులను సమీక్ష చేయమని మీరన్నారు. ఈ రోజున ప్రతి ఒక్క ప్రాజెక్టును కూడా సమీక్ష చేస్తున్నారు. మీరు ఏ ఉద్దేశ్యంతో సమీక్ష చేసుకుంటున్నారో అన్నీ సమీక్ష చేస్తున్నారు. ఇది కూడా ఎందుకు సమీక్ష చేయడం లేదు. మీరు సమీక్ష చేసే ప్రాజెక్టుల కండీషనాలిటీస్ వయొలేట్ చేసి వుంటే మొత్తం క్యాన్సిల్ చేసి మరలా నెగోషియేట్ చేసుకోండి. అది ప్రజలు నమ్ముతారు. ఆ విధంగా ప్రభుత్వం కంటిన్యూస్ ప్రాసెస్ కాబట్టి మీకు నచ్చింది మాత్రం కంటిన్యూస్ ప్రాసెస్ లేకపోతే మీకు కావలసింది ఇంకొక విధంగా మాట్లాడుతున్నారు. ఇది ద్వంద వైఖరిని అవలంబించినట్లవుతుంది. అందువలన నేను ఫైనాన్స్ మినిష్టరు గారిని కోరేదేమిటంటే అన్ని ప్రాజెక్టులను కండీషనాలిటీస్ మార్చగలిగితే మార్పించండి. మార్పించకపోతే ఆ కండిషన్స్ మీకు నచ్చలేదు కాబట్టి అన్నీ క్యాన్సిల్ చేయండి. అన్నీ క్యాన్సిల్ చేస్తామని మీరు గతంలో చెప్పారు. ఆ విధంగా చేసి మీ నిజాయితీని నిరూపించుకోండి. ఆ రోజున మమ్ములను ఎక్స్‌పోజ్ చేయడానికి మాట్లాడి ఈ రోజు అవే మేము ఫాలో అవుతామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను వారు చెప్పిన record straighten అనే మాటతో అంగీకరిస్తున్నాను. తమరు కూడా ఒకసారి రికార్డ్స్ చూడండి. ఏపియస్ఆర్‌టిసి.,ని రద్దు చెయ్యడానికి మీరు అంగీకరించారని నేను చెప్పలేదు. చర్చల సందర్భంలో అది ప్రస్తావనకు వచ్చింది. Memorandum of understandingలో గాని, డిస్కషన్స్‌లో గాని ఆ విధంగా figure అయినదనే మాట చెబుతున్నాను. మీరు అంగీకరించారని నేను చెప్పలేదనే మాట మరలా కూడా చెబుతున్నాను.

( అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఆ విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. చర్చలలో చాలా విషయాలు మాట్లాడారు. మీరు వరల్డ్ బ్యాంకుకు సంబంధించి మాట్లాడేటప్పుడు అనేక విషయాలు చర్చలలో వస్తూ వుంటాయి. మేము ఒప్పుకోలేదని మీరే చెబుతున్నారు. మీరు ఒప్పుకోరని చెబుతున్నారు అంటే మేము ఒప్పుకుంటామా? మేము కూడా ఒప్పుకోలేదు. ఆ విషయం చెప్పకుండా మేము ఒప్పుకోలేదంటే ఇంకొకరు ఒప్పుకున్నారనే విధంగా మాట్లాడడం మంచిది కాదు.

SRI K. ROSAIAH : I stand corrected. వారు చెప్పిన మాట కరెక్ట్. మీరు ఒప్పుకున్నారనే మాట చెప్పలేదు. మీరు ఒప్పుకోలేదు కాని చర్చలలో వచ్చింది అనే మాట చెబుతున్నాను. మాతో చర్చలలో వస్తే మేము నిర్ద్వంగా ఇది అంగీకరించనక్కర లేదు. వారిని ఒక్క విషయం అడుగుతున్నాను. ఏ.పి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రద్దు అయినదా, కాలేదా? ఎవరి సూచనల మేరకు నిర్ణయం తీసుకున్నారు? మీ అంతట మీరే నిర్ణయం తీసుకున్నారా? మీకు ఆలోచన వుండవచ్చు, మరొకరు కూడా సలహా చెప్పవచ్చు. అన్నీ కలిపి మీరు సమిష్టిగా నిర్ణయం తీసుకోవచ్చు. దానికి నేను అభ్యంతరం చెప్పలేదు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. రివ్యూ చేసి, మొత్తం రద్దు చేయండనే మాట మీరు చెప్పారు. రాజేశ్వరరావు గారు పెద్దవారు, వారి సలహాను కూడా మీరు తీసుకోవచ్చు. మాజీ ముఖ్యమంత్రిగారు అక్కడ కూర్చొని అనుభవజ్ఞులుగా మీరు చేసుకున్నటువంటి ఒప్పందాలను ఈరోజు బయట కూర్చొని రద్దు చేయండనే మాట చెబితే అదికూడా ఆలోచిస్తాం. కాని మాదైన

సొంత బాణీలో మేము నిర్ణయం తీసుకుంటాము. వినదగునెవ్వరు చెప్పిన, అందులో కూడా మీలాంటి వారు చెబితే తప్పకుండా శ్రద్ధగా విని, ఆలకించి ఎంతమేరకు ఆలోచించాలో అంతమేరకు ఆలోచించి నిర్ణయం తీసుకుంటాము.

MR. SPEAKER : We have taken ample time in this question. That is enough. Appropriation వచ్చినప్పుడు టేకప్ చేద్దాము. Its O.K. Please. This is Question Hour. ఇంత డీటైల్డ్‌గా పోతే ఎట్లా?

( అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అన్నీ కూడా ఒక పాలసీ పెడదాము. పెట్టినప్పుడు దాని పైన చర్చ జరుగుతుంది. ఈ రోజు వారు మాట్లాడుతూ మినరల్ కార్పోరేషన్‌ను మేము క్లోజ్ చేయాలనుకున్నాము వారి సూచనల ప్రకారం అని అన్నారు. మీకు ఎవరు చెప్పారు. మేము చాలా కార్పోరేషన్స్‌ను డిస్ఇన్వెస్ట్‌మెంట్‌కు గాని, క్లోజర్‌కు గాని లేదా మరలా రివైవల్‌కు గాని మేము అనేక విధాలుగా వెళ్లాము. పెంబ్ ఒకటి పెట్టాము. దీని వలన 400 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరము ఆదా వచ్చింది. 100 కోట్ల రూపాయలు గ్యారంటీ ఇస్తున్నారో దానిని కూడా సేవ్ చెయ్యగలిగాము. ఆ రోజున ఈ డబ్బులను ప్రొడక్టివ్ ఎక్స్‌పెండీచర్‌కు ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యముతో ఆ రోజున కూడా లిబరల్‌గా ఇచ్చాము. ప్యాకేజి ఇచ్చాము. ఆరోజున వాళ్లకు డబ్బులను ఇచ్చి చేశాము తప్ప ఇంకొకటి కాదు. గతంలో మేము గవర్నమెంట్‌లో వున్నప్పుడు మీరు వక్రీకరించి అనేకసార్లు మాట్లాడడం జరిగింది. మమ్ములను ప్రపంచ బ్యాంకు జీతగాళ్లని మాట్లాడారు. మమ్మల్ని మీరు మర్చిపోవద్దండి. మీరు ఇప్పుడు ఏ పని చేస్తున్నారు. నేను మిమ్ములను ఆమాట అనడం లేదు. దానికంటే కూడా నీచమైన పని చేసే పరిస్థితికి వస్తున్నారు. నేను ఆ విషయంలో మాట్లాడడం లేదు. మీరు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడడం అవసరం. ఈ రోజు మళ్లీ మాట్లాడుతూ మేము ఏ నిర్ణయం తీసుకున్నా ప్రపంచ బ్యాంకు చెప్పినవని అంటున్నారు.
ఉ.10.10

అధ్యక్షా, వారు ప్రపంచ బ్యాంక్ ఒక్కటే కాదు. ప్రపంచం మొత్తం తిరుగుతున్నారు. గతంలో ఆస్ట్రియా దేశం వారు మా దగ్గరకు వచ్చారు. వారితో మేము డిస్కస్ చేశాము. గోదావరి వాటర్ యుటిలైజేషన్ కోసం చాలా చర్చ జరిగింది, మంత్రిని కూడా పంపించాం, ఇనీషియేట్ చేశాం, అవి మీరు ఫాలో అప్ చేస్తున్నారు. ఎల్.ఐ.సికి 2700 కోట్ల రూపాయలు డెడ్ స్వాపింగ్‌కి అడిగాము. ఆ డబ్బు తీసుకొచ్చి మీరు ఇరిగేషన్‌కి ఖర్చుపెడుతున్నారు. వక్రీకరించి మాట్లాడడం మాత్రం కరెక్ట్ కాదు. ఏవైతే మంచి పనులున్నాయో అవి ఇంప్లిమెంట్ చేయొచ్చు కాని ఫైనాన్స్ మినిస్టర్ గారేమో వక్రీకరించి మాట్లాడుతున్నారు. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి వరల్డ్ బ్యాంక్ చెప్పింది, ఇంకొక బ్యాంక్ చెప్పింది అంటున్నారు, మేము మాత్రం ఎవరి మాట వినము, మేమే చేస్తామని మాట్లాడడం తగదని మనవి చేస్తున్నాను. ఒక పద్ధతి ప్రకారం మాట్లాడాలి. ముఖ్యమంత్రి గారేమో అన్నింటికి నవ్వుతున్నారు. ఆయన ఎందుకు నవ్వుతున్నారో నాకు అర్థం కావడం లేదు. నేను ఘనకార్యం చేసానని నవ్వుకుంటున్నారా లేక రోశయ్య గారిని మాట్లాడించి అందరిని తిట్టమని చాలా తెలివైన వాటిని అనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. ముఖ్య మంత్రి గారు కూడా మాట్లాడాలి. ఇది ఒక పాలసి. ఆ రోజు ముఖ్యమంత్రి గారు చెప్పిన స్టేట్‌మెంటే ఇది. కాబట్టి ఈరోజు ఆయన మాట మార్చుకోలేరు. చెప్పే దానికి చేసే దానికి పొంతన ఉండాలనేది గుర్తుపెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను తమరి ద్వారా కోరేదేమిటంటే, ప్రపంచ బ్యాంక్ అప్పుకి సంబంధించి అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ కూడా మా పార్టీ వ్యతిరేకంగానే ఉంటుంది. కాని ప్రపంచబ్యాంక్ జీతగాడు అన్నది మాత్రం మేము ముందే. ఎందుకంటే, ప్రజలకు ప్రపంచ బ్యాంక్ అప్పు రెండువైపునా పదును ఉన్న కత్తి లాంటిది. మెడ కోయడానికి, కూరగాయలు కోసి తినడానికి రెండు విధాలా పనికి వస్తుంది. మెడ కోయడానికిగత ప్రభుత్వం వారు వాడారు. కాబట్టి, ప్రపంచ బ్యాంక్ అప్పు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి తప్ప, ప్రైవేటైజేషన్ వైపు వెళ్తే మాత్రం మేము వినం సార్.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి అప్పు తెచ్చినప్పుడు మా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన జరిపింది. చంద్రబాబు నాయుడి గారిని సి.ఇ.ఒ అన్నాము. ఎందుకన్నామంటే, సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలపైన రుద్దారు. విద్యుత్‌చ్ఛక్తిని మూడు ముక్కలు చేసారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజ్ చేసారు. కాబట్టి ఇప్పుడు ప్రపంచ బ్యాంక్ నుండి అప్పు తెస్తే ఉత్పాదక రంగానికి ఖర్చు పెట్టాలి తప్ప మౌలిక సదుపాయాలు పెట్టి అప్పు పెంచి మన రాష్ట్రాన్ని, దేశాన్ని అప్పుల పాలు చెయ్యొద్దని చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులైన డా.ఎన్. జనార్థన రెడ్డిచే అంతరాయం)

MR. SPEAKER: What is this? ఇది క్వశ్చన్ అవర్ అండి. You have to co-operate with the Chair. ~~ఈ~~ ప్రశ్నకు సంబంధం లేని దానికి మినిస్టర్ గారు జవాబు చెప్పరు.

(అంతరాయం)

మినిస్టర్ గారు మీరు చెప్పండి.

శ్రీ పి. జనార్థన రెడ్డి: సార్, అరగంట డిస్కషన్ పెట్టండి.

మిస్టర్ స్పీకర్: అరగంట డిస్కషన్ అవసరం లేదు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దీనికి క్వశ్చన్ అవర్‌లో సమాధానం చెబితే సరిపోయేటువంటి ప్రశ్న కాదు. చాలా యాంగిల్స్ నుండి ప్రశ్నలు వస్తున్నాయి. ప్రతిపక్ష నాయకులకి ఒక మాట చెప్పదలచుకున్నాను. వారు అన్ని చెడ్డ పనులు చేసారని నేను ఎప్పుడూ చెప్ప లేదు, ఇప్పుడు కూడా చెప్పను. వారు కొన్ని మంచి పనులు చేసారు, కొన్ని చెడ్డ పనులు చేసారు. వారు చేసిన పనుల మీద ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. వారు దండలు వేసుకోకుండా ఉన్నారు. అందుకు సంతోషించే వాళ్లలో నేను ఒకడిని. వారు బాగా కష్టపడి రోజుకు 18 గంటలు పనిచేశారు. నేను ఓపెన్‌గా చెప్పాను, సంతోషించాను కూడా. అయితే, 18 గంటలు పనిచేసినా రిజల్ట్ ఏమిటి అన్నది వేరే విషయం. మేము ప్రభుత్వానికి వారసులుగా వచ్చాం తప్ప మరొకటి కాదు.

MR. SPEAKER: Minister garu, we have to close this issue.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు పనిచేసి ప్రజల తీర్పు మేరకు మార్పు వచ్చిన తరువాత వారికి వారసులుగా వచ్చాం. మేము మంచికి, చెడుకి వారసులుగా ఉంటాం. మేము ఏదైనా మార్చాలనుకుంటే మార్చడానికి ప్రయత్నం చేస్తాం, ఇందులో వివాద పడడానికి అవకాశం లేదు.

## కొత్త బి.ఎడ్. కళాశాలల మంజూరు

ప్రశ్న నెం. 163 (146)

**సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఆదాల ప్రభాకర రెడ్డి(సర్వేపల్లి), పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి(కోవూరు), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూర్), ఎం. వెంకటరమణ (తిరుపతి)–** గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో క్రొత్త ప్రైవేట్ బి.ఇ.డి కళాశాలలను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, వాటిని ఎప్పటిలోగా మంజూరు చేయడం జరుగుతుంది?

**పాఠశాల విద్యాశాఖా మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి)**

అ. లేదండి.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: What is this?

(అంతరాయం)

I cannot allow anybody. ఒక గంట ఒక ప్రశ్నకైతే ఎట్లా అండి. I am sorry, I cannot allow.

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి: అధ్యక్షా, వారు రోజు ఇలాగే చేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారు ఈ ప్రశ్న మీద మీరు వివరంగా మాట్లాడాలనుకుంటే అప్రోప్రియేషన్ బిల్ మనకు ఉంది. అప్పుడు మాట్లాడండి. వివేకానంద రెడ్డి గారు, మీరు స్ట్రెయిట్‌గా ప్రశ్న అడగండి.

(అంతరాయం)

Please take your seats. We have to close this issue.

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి: అధ్యక్షా, మీరు స్ట్రెయిట్‌గా ప్రశ్న అడగమంటున్నారు. వారేమో రోజూ ఈ విధంగానే టైం వేస్ట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మీరు స్ట్రెయిట్‌గా క్వశ్చన్స్ అడగండి.

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి: అధ్యక్షా, వారు ఎప్పుడో నేతులు తాగారని ఇప్పుడు వాసన చూడమంటున్నారు.

(మైక్ కట చేసారు )

మిస్టర్ స్పీకర్: మీరు సబ్జెక్ట్‌కి సంబంధించి క్వశ్చన్స్ అడగండి.

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి: అధ్యక్షా, మైక్ పోయింది.

మిస్టర్ స్పీకర్: మీరు ప్రశ్నలు అడిగితే మైక్ వస్తుంది.

(అంతరాయం)

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి: అధ్యక్షా, ఇదెక్కడి అన్యాయం. రోజు వారు మాకిచ్చే సమయాన్ని హరించేస్తున్నారు. వాళ్ల ప్రశ్నలను ఆపమనండి. వాళ్ల వల్ల రోజు టైం వేస్ట్ అవుతుంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి గంట సేపు సమయాన్ని హరించారు. కావాలంటే వారి సమయాన్ని వేస్ట్ చేసుకోమనండి.

మిస్టర్ స్పీకర్: మీరు ప్రశ్న అడగండి.

(అంతరాయం)

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి: అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన మంచి ప్రశ్న ఇది. వాళ్లకు తెలియదు. వాళ్లు స్కూళ్లు ఎగ్గొట్టి తిరిగారు.

ఉ. 10.20

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, నిరుద్యోగులు ఆశతో ఎదురు చూసేది ఉద్యోగాల కోసం. వాస్తవం ఏమంటే, ఈ రోజు వరకూ కూడా పోలీసు వ్యవస్థలోను, టీచర్ల వ్యవస్థలోను మాత్రమే క్రమం తప్పకుండా పోస్టులను ఫిలప్ చేస్తున్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలో కానీ, రాష్ట్రంలో కానీ చూస్తే, నెల్లూరు జిల్లాలో 15 వేల మంది ప్రతి సంవత్సరం గ్రాడ్యుయేషన్ కోసం వస్తున్నారు. ఒక్క నెల్లూరు టౌన్‌లో ఆలోచిస్తే 7 వేల మంది వరకూ గ్రాడ్యుయేషన్‌కు పోయే పరిస్థితి ఉంది. 700 మంది సి.ఎ, కంప్యూటర్ సైన్స్‌లో డిప్లమాలకు పోయే అవకాశం ఉంది. ఇక్కడ బి.ఇడి సీట్లు ఉన్నవి 1200 మాత్రమే. ఇంజనీరింగ్ విషయానికి వస్తే అప్పాయింట్‌మెంట్స్ పెద్దగా ఉండవు. అవకాశాలు సరిగ్గా కలగడం లేదు. అందుకే బి.ఇడి కాలేజీల వ్యవస్థ మేలు అనే భావన నెల్లూరు ప్రజలలో ఉంది. నెల్లూరు జిల్లాలో బి.ఇడి కాలేజీలలో సీట్లు 500 ఉన్నాయి. నెల్లూరు టౌన్‌కి వస్తే, మాకు కానీ జిల్లాకు కానీ ఇంకా రెండు, మూడు కాలేజీలు అవసరం ఉండే పరిస్థితి ఉందని తెలియచేస్తున్నాను. తెలుగు పండిట్స్, హిందీ పండిట్స్, ఉర్దూ పండిట్స్ కు రాష్ట్రంలో ఏ ఏ కాలేజీలలో ఈ కోర్సులు ఉన్నాయనేది తెలియ చెయ్యాలని మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా డైట్ కాలేజీల విషయానికి వస్తే, రాష్ట్రంలోఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క డైట్ కాలేజీ ఉంది. జిల్లాలో ఇంకా కూడా కావలసిన అవసరం ఉంది. కొన్ని వేల మంది ఇంటర్మీడియెట్ పాస్ అవుతున్నారు. వారు గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవడం ద్వారా అన్‌ఎంప్లాయిమెంట్ పెంచే దానికంటే, డైట్ కాలేజీలలో చేరిస్తే ఎంప్లాయిమెంట్ ప్రాబ్లమ్ సాల్వ్ చేసినట్లు అవుతుంది. మొన్న గౌరవ రాష్ట్రపతి గారు అసెంబ్లీలో చెప్పినట్లు, స్వయం ఉపాధి కల్పన ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. డైట్ కాలేజీలలో, బి.ఇడి కాలేజీలలో కోర్సులను పెంచే అవకాశం ఉందా? ప్రైవేట్ మేనేజిమెంట్‌కు సంబంధించి కూడా పెంచే అవకాశం ఉందా? నెల్లూరు టౌన్‌లో బి.ఇడి కాలేజీలు పెంచే అవకాశముందా? ప్రతి జిల్లాలోను నీడ్ ఉంది. కనుక ఎన్‌హ్యాన్స్ చెయ్యడానికి అవకాశముందా? నెల్లూరు జిల్లా గురించి స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. బి.ఇడి కాలేజీల రీస్ట్రక్చర్, రీఆర్గనైజేషన్ కోసంఎ.ఎస్.ఎస్ ద్వారా నిధులు కాలేజీలకు వచ్చాయా అని అడుగుతున్నాను. బ్రతకలేని వారు బడిపంతులు చదువులు చదువుతున్నారు. అత్యంత పేదవారు. ప్రైవేటు కాలేజీలలో చాలా ఫీజులు ఉన్నాయి. ఫీజు లేకుండా క్రమబద్ధీకరించే అవకాశం కానీ ఆలోచన కానీ ప్రభుత్వం వద్ద ఉందా? బి.ఇడి కాలేజీలలో చదువు చెబుతున్నారా, లేదా అనే విషయం కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రైవేటు కాలేజీలలో కూడా చూడాలి. అక్కడ సరిగ్గా జరుగుతోందా, లేదా, వ్యవస్థలో ఉపాధ్యాయులు ఉన్నారా, లేదా అనేది చూసేందుకు ఇన్స్‌పెక్షన్స్ కండక్ట్ చేస్తున్నారా? నామమాత్రంగా చేసే విధానం ఉండకూడదు. సరిగ్గా చెయ్యవలసిన అవసరం ఉంది.

నియంత్రించ వలసిన అవసరం ఉంది. నకిలీ బి.ఇడి సర్టిఫికేట్లు, ఇతర సర్టిఫికేట్లు వ్యవస్థలో చాలా వచ్చాయి. వాటిని నియంత్రించే విధానం ఉందా?

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్...

( ఇంటరప్షన్స్)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః ఇంకా ప్రశ్న అడిగిన సభ్యులున్నారు. సమయం తిన్న వారిని నియంత్రించకుండా, వారికి ఇచ్చి, మాకు వద్దంటే ఎట్లా? క్రొత్త సభ్యులు శ్రీనివాస రెడ్డిగారు ఉన్నారు. అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః సోమవారం నుంచీ క్వశ్చన్ అవర్ రెగ్యులేట్ చేస్తాను. కూచోండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, వివేకానంద రెడ్డిగారు నెల్లూరు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాలేజీలలో సీట్లు, బి.ఇడి గురించి, డైట్ కాలేజీల గురించి, వాటి నిధులు, బి.ఇడి కాలేజీలకు ఎంత వస్తున్నాయి, ఇంజనీరింగ్ కాలేజీలలో ఫీజులు ఎక్కువగా ఉన్నాయని, బి.ఇడి కాలేజీలకు ఎంత వస్తాయి, బి.ఇడి కాలేజీలలో సీట్లు పెంచుతారా అనే విధంగా ప్రశ్నలు అడిగారు. ప్రశ్న మాత్రం క్రొత్త ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు మంజూరు చెయ్యాలనే ప్రతిపాదన ఉందా అనేది, ఎప్పటి లోగా మంజూరు చేస్తారు అనేది. డైట్, బి.ఇడి కాలేజీలలో సీట్లు పెంచడం వరకూ వెళ్లినా కూడా నేను సమాధానం చెబుతాను.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్నకు సంబంధించి మాత్రమే చెప్పండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః ఒక్క నెల్లూరులోనే బి.ఇడి కాలేజీలు రెండు, మూడు ప్రతిపాదించే అవకాశం ఉందన్నారు. ఈ కాలేజీల అవసరం ఉందనుకుంటే, ఆ విషయం పరిశీలించి,తప్పకుండా వాటిని మంజూరు చేసే ప్రయత్నం చేస్తాము. రాష్ట్రంలో 23 జిల్లాలలో 23 డైట్ కాలేజీలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ రంగంలోనే పని చేస్తున్నాయి. 2900 సీట్లు వాటిలో ఉన్నాయి. ఇంకా వాటిలో అవసరం అనుకుంటే పెంచడానికి ప్రయత్నం చేస్తాము. రాష్ట్రంలో హిందీ భాషా పండితుల కళాశాలలు 41 ఉన్నాయి. తెలుగు పండితుల కళాశాలలు 22 ఉన్నాయి. ఉర్దూకు 2 కళాశాలలు ఉన్నాయి. బి.ఇడి కాలేజీల ఫీజుల విషయం సమీక్షిస్తున్నాము. ఈ విషయంలో తప్పకుండా సభ్యుల సూచనలను పరిగణనలోని తీసుకుని, పరిశీలిస్తాము. నకిలీ సర్టిఫికేట్లు రాకుండా, జాగ్రత్త వహించడానికి తీసుకోవలసిన చర్యలన్నీ చేపట్టడం జరిగింది. ఇన్స్పెక్షన్స్ ఆర్.జె..డి చేస్తున్నారు. వాటిని మరింత పెంచి, సరైన క్వాలిటీ తీసుకువస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః తెలుగు, హిందీ పండిట్స్, పండిట్స్ కళాశాలలు కానీ 45 అన్నారు. ఎక్కడెక్కడ, ఏ ఏ జిల్లాలలో ఉన్నాయి? తెలుగు, హిందీ పండిట్స్ కళాశాలలు 45 ఉన్నాయంటే అంటే మేము ఆలోచించాలి. ఉర్దూకు ఎన్ని అనేది చెప్పాలి. నేను కరెక్ట్‌గానే అడుగుతున్నాను. నేను డీవియేట్ కాను. మంత్రిగారు ఇంకా ఎక్కువ చెబుతారు. జిల్లా గురించి అడిగితే, రాష్ట్రం గురించి కూడా చెప్పగలరు. ఆ సామర్థ్యం వారికి ఉంది. అందుకే వారికి ఎక్కువ ప్రశ్నలు వస్తూ ఉంటాయి. మా దృష్టి మాత్రం మీ మీద ఉంది. మేడమ్‌గారు అట్లా చెప్పడం కరెక్ట్ కాదు. నిర్దిష్టంగా అడుగుతాను ఏది అడిగినా. డీవియేట్ కాను. కావలసిన నిధుల గురించి నేను అడగ లేదు. వచ్చిన నిధులు ఉపయోగపెట్టలేకపోతున్నది ఈ ప్రభుత్వం అని మాత్రం అడుగుతున్నాను. ఏదయినా చర్య తీసుకున్నారా? మా స్వంత జిల్లా. మంత్రిగారు కూడా ఆ జిల్లా వారు కనుక బి.ఇడి కాలేజీల వ్యవస్థతో వారికి సంబంధం ఉంది కనుక కరెక్ట్‌గా చెబుతారనే ఆశతో అడిగాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః గౌరవ సభ్యులు ఏ సమాధానం కావాలన్నా నేను చెప్పడానికి రెడీగా ఉన్నాను. మిగతా శాసన సభ్యులకు ఒక అపోహ ఉంది. మ్యాచ్ ఫిక్సింగ్ జరిగి, నెల్లూరు శాసన సభ్యుడు ఆ మంత్రికి ప్రశ్నలు వేస్తున్నారు, ఆ మంత్రి వారిని అడిగి సమాధానం చెబుతున్నారు అనేదిగా ఉంది. కానీ వివరంగా ఎందుకు చెబుతున్నాను అంటే చాలా మందికి సప్లిమెంటరీలు అడిగే అవకాశం రాదు. ప్రతి ఒక్కరికీ సమాధానం కావాలి కనుక వివరంగా చెబుతున్నాను నేను ఎప్పుడు చెప్పినా. రాష్ట్రంలో హిందీ భాషా పండితుల గురించి, తెలుగు భాషా పండితుల గురించి చెప్పాను. ఎక్కడ ఉన్నాయి అన్నారు. హిందీ పండితుల కళాశాలలు రాష్ట్రవ్యాప్తంగా 41 ఉన్నాయి. తెలుగు పండితుల కళాశాలలు 22 ఉన్నాయి. ఉర్దూకు 2 ఉన్నాయి. ఇవన్నీ చెప్పాలంటే చాలా పెద్ద లిస్ట్ అవుతుంది. కనుక వారికి సర్క్యులేట్ చేస్తాను.

ఉ 10.30

రాష్ట్రంలో జిల్లాల వారీగా బిఇడి కళాశాలలు ఎన్ని ఉన్నాయి, వాటిలో సీట్ల సంఖ్య , అలాగే నెల్లూరు గురించి అడిగారు. నెల్లూరులో 8 కళాశాలలు ఉన్నాయి. అందులో 1040 సీట్లు ఉన్నాయి. గౌరవ సభ్యులు ఇంకా అవసరం అని చెబుతున్నారు. వాటిని పరిశీలించి అవసరం అయినంత మేరకు పెంచుతాము అని తెలియజేస్తున్నాను.

## నీటి పారుదల ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం

ప్రశ్న నెం. 164 (423 )

శ్రీ వై. రామకృష్ణుడు, శ్రీ పి. కేశవ్ – గౌరవనీయులైన ఆర్థిక శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) భారత జీవిత భీమా సంస్థ సాగునీటి కోసం రు.2700 కోట్ల కంటే ఎక్కువ మొత్తం ఆర్థిక సహాయం చేయడానికి అంగీకరించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే వాటి వివరాలేమిటి?

**ఆర్థిక శాఖా మంత్రి ( శ్రీ కె. రోశయ్య)ః**

అ) ప్రభుత్వం, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయవలసిందిగా భారత జీవిత భీమా సంస్థను కోరింది. ప్రారంభంలో రు.1500 కోట్ల రుణాన్ని మంజూరు చేయవలసిందిగా భారత జీవిత భీమా సంస్థను కోరడం జరిగింది.

ఆ) ఈ ప్రతిపాదన ప్రాసెస్‌లో ఉంది.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఎల్.ఐ.సిల దగ్గర నుంచి తెచ్చిన లోన్ డెడ్‌స్వాప్‌కి సంబంధించిన మాట వాస్తవమేనా? డెడ్ స్వాప్‌కు తెచ్చిన లోన్ ఇరిగేషన్ యాక్టివిటీస్‌కు ఖర్చు పెడుతున్నాము అంటున్నారు. మేము దానిని కాదనడం లేదు. ఖర్చు పెట్టినా బాగానే ఉంటుంది. అయితే మళ్లీ ఇరిగేషన్‌కు ఖర్చు పెడితే అసలు డెడ్ స్వాప్ స్కీమ్ క్రింద కంటిన్యూ అవుతుందా, లేదా? ఒకవేళ కంటిన్యూ చేయాలనుకుంటే నేషనల్‌వైడ్‌గా కంటిన్యూ చేస్తున్నారా? దానికి మళ్లీ హైరేట్ బారోయింగ్స్, లో రేట్ బారోయింగ్స్ లో తీర్చాలన్నా డెడ్‌స్వాప్ స్కీమ్ కంటిన్యూ చేయడానికి మళ్లీ అంత లోను తీసుకు వస్తారా?

శ్రీ కె. రోశయ్య:- డెడ్ స్వాప్ కోసం రు.1200 కోట్లు రుణం తెచ్చిన మాట వాస్తవం. ఇప్పుడు నేను ప్రస్తావన చేసినట్లు ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రు.1500 కోట్లు LIC have sanctioned a term loan of Rs.1200 crores towards debt swap by NABARD and other loans of high cost borrowing with the following terms and conditions on 8-6-2004. Rate of interest 7% payable quarterly. Repayment in five equal instalments with the moratorium of two years for principal repayment. దీనిలో నాబార్డ్ కి అప్పుడే రు.928.69 కోట్లు చెల్లించడం జరిగింది. డెడ్ స్వాప్ కోసం అడిగిన రు.1200 కోట్లు ఇరిగేషన్‌కు డైవర్ట్ చేయడం లేదు. ప్రత్యేకంగా అడిగిన రు.1500 కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం అడిగాము. అది వారి పరిశీలనలో ఉంది.

శ్రీ వై. రామకృష్ణుడు:- మొత్తం రు.2700 కోట్లు. ఈ రు.1500 కోట్లు ఇరిగేషన్ ఫెసిలిటీస్‌కు ఎప్పుడు అప్లయ్ చేశారు? ఎప్పుడు శాంక్షన్ అయింది? ఇంకా శాంక్షన్ కావలసిన అవసరం ఉందా? అది ఎప్పుడు రిలీజ్ అవుతుందో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఈ రు.1500 కోట్లకు జూన్ 24 న ఎల్.ఐ.సి వారిని అడగడం జరిగింది. అది ఇంకా ప్రాసెస్‌లో ఉంది. వారి దగ్గర నుంచి మనకు రిటెన్‌గా ఫలానా రోజు అవుతుంది అని కాని, కాదని కాని కమ్యూనికేషన్ లేదు. గతంలో ఇచ్చిన రు.1200 కోట్లు డెడ్ స్వాప్ కోసం జూన్ 8 వ తేదీన లెటర్ వ్రాశారు. నేను ఇప్పుడే టర్మ్స్ అండ్ కండిషన్స్ చదివి వినిపించాను.

## వెలుగోడు జలాశయానికి సేకరించిన భూములకు నష్టపరిహారం

L.A.Q.No. 165 (309)

Sri E.Pratap Reddy(Atmakur) - Will the Minister for Major Irrigation be pleased to state:

(a) whether it is a fact that thousands of acres of land was acquired for the purpose of constructing Velugodu and Varadaraja Swamy Project in Kurnool District;

(b) whether it is also a fact that even after the completion of those projects huge amounts are yet to be paid for the lands so acquired; and

(c) if so, the time by which the compensation will be paid?

**MINISTER FOR MAJOR IRRIGATION, (SRI P.LAXMAIAH):**

(a) Yes Sir.

(b) (i) As regards Velugodu all the compensation awarded by the Land Acquisition Officer has been fully paid.
(ii) As regards Varadarajaswamygudi Project Land Acquisition process and payment of compensation is in progress.

(c) (i) Does not arise in regard to Velugodu.
(ii) As regards Varadarajaswamygudi Project compensation, steps will be taken to make payment at the earliest.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. తొందరపెట్ట వద్దు. ఇప్పటికే చాలా కాలయాపన జరిగింది. ఇది వందల మంది రైతులకు సంబంధించిన విషయం. కొంచెం అవకాశం ఇవ్వండి. మంత్రి గారు చెబుతున్నారు - కర్నూలు జిల్లాలో వెలుగోడు రిజర్వాయరు, వరదరాజ స్వామి ప్రాజెక్టు నిర్మాణం కోసం అనేక వేల ఎకరాల భూమిని సేకరించిన మాట వాస్తవమేనా అంటే అవునండీ అన్నారు. సంతోషం. అదే రకంగా ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత కూడా సేకరించిన భూమికి నష్ట పరిహారం చెల్లించలేదు. వెలుగోడుకు సంబంధించి భూసేకరణ అధికారులు అవార్డు చేసిన పరిహారాలను పూర్తిగా చెల్లించామని చెప్పడం జరిగింది. ఇది సత్యదూరమైన సమాచారం. సుమారు 3200 ఎకరాలు వెలుగోడు రిజర్వాయర్ క్రింద

భూములు కోల్పోయిన వారికి రు.22 కోట్లు రావాలి. ఏ రకంగా సమాచారం ఇచ్చారో నాకు తెలియదు. వారి నోటీసుకు తెస్తున్నాను. 1984-85 లో ఈ భూములు ఎక్వైర్ చేసుకోవడం జరిగింది. మెట్ట భూములకు రు.6500 లు 1 అండ్ 2 భూములకు రు.9000 లు, 7500 లు బావుల క్రింద భూములకు రు.8000 ల చొప్పున ప్రభుత్వం ధర నిర్ణయించడం జరిగింది. దీని మీద రైతాంగం ఆత్మకూరు సివిల్ కోర్టుకు వెళ్లారు. ఎట్‌లీస్ట్ మాకు ఉన్న మార్కెట్ ధర రు.20 వేలు పర్ ఏకర్ ఇవ్వాలని చెప్పడం జరిగింది. క్రింది కోర్టులో 1987-92 లో 218 మందికి ఎకరాకు రు.20 వేలు ఇవ్వాలని కోర్టు డెసిషన్ ఇవ్వడం జరిగింది. దాని మీద మళ్లీ వీరికి ఇవ్వకుండా, బడ్జెటులో కూడా పెట్టకుండా కింది కోర్టులో వీరికి ఫేవర్‌గా వచ్చినా కూడా ఇవ్వలేదు. అప్పుడే మినిమమ్ డిపాజిట్ చేసి, బడ్జెటులో పెట్టుకుని పై కోర్టుకు అపీల్‌కు పోవలసి ఉండె. ఆ రకంగా బడ్జెటులో కేటాయింపు చేయలేదు. తరువాత వీరు 1996 లో హైకోర్టుకి పోయారు. హైకోర్టు కోర్టు కూడా క్రింది కోర్టు జడ్జిమెంట్‌కే ఫేవర్‌గా ఇచ్చింది. దాని మీద డివిజన్ బెంచ్‌కి పోయారు. డివిజన్ బెంచ్‌లో కూడా రైతులు అడిగింది సరైన ధర వారికి ఇవ్వాలని చెప్పడం జరిగింది. అంతటితో ఆగలేదు. సుప్రీం కోర్టుకు పోయారు. సుప్రీం కోర్టు ఎలా చేయలేదు. డిస్మిస్ చేసింది. వారు అడిగిన ధర కరక్టుగా ఉందని అన్నారు. అయినా కూడా రైతుకు రావలసిన మినిమమ్ ధర ఇవ్వడంలో జాప్యం జరిగిందా, లేదా? ఎప్పటిలోగా పే చేస్తారు? రైతులకు రావలసిన కాంపెన్సేషన్ గత ప్రభుత్వంలో ఎప్పుడూ బడ్జెటులో చూపించలేదు. రైతుల గురించి పట్టించుకోలేదు. ఈ రోజు రైతులు చాలా ఆందోళనగా ఉన్నారు. ఈ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంది అనే ఉద్దేశ్యంతో ఎదురు చూస్తున్నారు. కనుక ఈ బడ్జెటులో ఎట్‌లీస్ట్ ఫస్ట్ ఫేజ్‌లో రు.10 కోట్లు, సెకండ్ ఫేజ్‌లో రు.10 కోట్లు రిలీజ్ చేసి వారిని ఆదుకుంటారా, లేదా అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- అధ్యక్షా, మొదలు చెప్పిన సమాధానం ఖచ్చితంగా ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్ అవార్డు చేసిన దానికి పేమెంట్ అంద చేయడం జరిగింది. 1984-85 లో దాదాపు 3027 ఎకరాలకు ల్యాండ్ అక్విజిషన్‌కు తీసుకుంటే రు.3.20 కోట్లు పేమెంట్ చేయడం జరిగింది. కానీ మళ్లీ పై కోర్టుకు వెళ్లడం వల్ల ఈ కేసులు పెండింగ్ ఉన్నాయి. I cannot afford to pretend to be a lawyer but at the same time, the information that I have from the Government, ఇది మొత్తం సెక్షన్ 18 క్రింద 812 కేసులు ఉన్నాయి. దీనిలో number of cases disposed in civil court - 214. Number of appeals filed in the High Court - 597. ఈ 597 లో 214 కేసులు డిస్పోజ్ చేస్తే దాదాపు రు.2.16 కోట్లు పేమెంట్ చేయడం జరిగింది. మిగతా 383 కేసులలో 174 కేసులు interim orders issued by the High Court; 50% payment is deposited. అలాగే 129 కేసులలో interim orders are issued. 50% yet to be deposited. It will take couple of months. In 80 cases, interim orders are not given. Therefore, there is no question of payment of 50%. ఇది కాకుండా 493 under Section 28 - A క్రింద ఫైల్ చేశారు. దీనికి హైకోర్టు ఇంటిరిమ్ ఆర్డర్స్ ఇస్తే దానికి అనుగుణంగా తప్పనిసరిగా పేమెంట్ చేసి ఉంది. 1980 లో రాష్ట్ర ప్రభుత్వం వరదరాజ స్వామి గుడి ప్రాజెక్టు క్రింద రు.107.92 లక్షలు జిల్లా అధికారుల ముందు ఉంచింది. దానిలో రు.14.38 లక్షలు 44 ఎకరాలకు పేమెంట్ చేశారు.

ఉ.10.40

మిగతా 107 ఎకరాల యాక్విజిషన్‌కు రు. 93 లక్షల 54 వేల ఎమౌంట్ జిల్లా అధికారుల దగ్గర వున్నది. గత 1998 నుండి ఈ కార్యక్రమం జరగలేదు. గత వారం జిల్లా అధికారులతో సమీక్ష చేసి వచ్చే ఆగస్ట్ 15 నాటికి రు. 93 లక్షల 54 వేలు - 107 ఎకరాలకు సంబంధించి - కాంపెన్‌జేషన్ రైతులకు అందజేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. సభ్యుల ఆవేదనను, ఆందోళనను అర్థం చేసుకున్నాను. వారిచ్చిన సమాచారం మేరకు, ప్రభుత్వం యిప్పటివరకు అందజేసిన సమాచారం మేరకు, ఏమయినా వ్యత్యాసం వుంటే తప్పకుండా వారిని ఛాంబర్‌కు పిలిచి , వివరాలు సేకరించి , ప్రభుత్వం చిత్తశుద్ధితో భూసేకరణ కార్యక్రమం చేయబోతున్నదని తెలియజేస్తున్నాను. గతంలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో కూడా చర్చించడం జరిగింది. ప్రభుత్వం తప్పకుండా పరిహారం చెల్లిస్తుంది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: వారి సమాచారానికి, మీరు చెప్పేదానికి డిఫరెన్స్ వుంది. ఈరోజు ప్రభుత్వం అప్పీలుకు పోయింది. క్రింది కోర్టులో మాకు ఫేవరబుల్‌గా డెసిషన్ వచ్చింది. ఆర్టికల్ 202 క్రింద కన్సాలిడేటెడ్ ఫండ్‌కు సంబంధించి కోర్టునుండి ప్రభుత్వ సంస్థల మీద డిక్రీ తెచ్చారు. ప్రభుత్వానికి సిగ్గుచేటు. ఆర్టికల్ 202 క్రింద జడ్జెస్ ఛార్జెస్, స్పీకర్ ఛార్జెస్, డెప్యూటీ స్పీకర్ ఛార్జెస్, గవర్నర్ ఛార్జెస్, కౌన్సిల్ ఛార్జెస్ విత్ అవుట్ డిస్కషన్ కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి ఛార్జెస్ క్రింద డిక్రీస్ పొంది వుంటే బడ్జెట్‌లో డిస్కషన్ లేకుండా వారికి ఎమవుంట్ యివ్వాలి. బడ్జెట్‌లో, డిమాండ్‌లో ఎక్కడా చూపించలేదు. రైతులకు ఎంత రావాలో చూపించడం లేదు. ఈనాటికీ యివ్వకుండా అప్పీలు అంటూ కాలయాపన చేస్తున్నారు. స్పెసిఫిక్‌గా 202 ఆర్టికల్ క్రింద కోర్టుకు పోయినాము. ఇష్యూ కోర్టులోవుంది. మాకు న్యాయం కావాలి. మీకు నిజంగా చిత్తశుద్ధితో రైతాంగాన్ని ఆదుకోవాలని వుంటే శాసనసభ సమావేశాల లోపల అధికారులతో, రైతులతో మీటింగ్ పెట్టండి. ఏ విధంగా సాల్వ్ చేయాలనేది డిస్కషన్ చేసి ఒక కన్‌క్లూజన్‌కు వద్దాము. రైతులు పొలాలు పోగొట్టుకొని 20 సంవత్సరాలయింది. వారికి వేరే జీవనాధారం లేదు. మానవతా దృక్పథంతో ఈ ప్రభుత్వమైనా రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. శాసనసభ సమావేశాల లోపల మీటింగ్ కన్వీన్ చేస్తారా?

డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు సూచించిన మేరకు శాసనసభ సమావేశాల లోపల వారితో చర్చించి నిర్ణయాలు తీసుకుంటాము. ఒక విషయం సభ్యులు గమనించాలి. ప్రభుత్వం ల్యాండ్ ఆక్విజిషన్ ఆఫీసర్ అవార్డ్ యిచ్చిన తరువాత if the compensation asked for is more than 50%, then it has to go through the legal process. లీగల్ ప్రాసెస్‌లో వున్న కేసులను గురించి చెప్పాను. గౌరవసభ్యులు సూచించిన మేరకు వారిచ్చే సమాచారం తీసుకొని త్వరలోనే కాంపెన్‌జేషన్ యివ్వడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: మంత్రిగారు లీగల్ కాంప్లికేషన్స్ అన్నారు. అడ్వకేట్ జనరల్ క్లియర్‌గా చెప్పారు. మీరు అప్పీలుకు పోకండి, సుప్రీంకోర్టులో వారికి ఫేవరబుల్‌గా యిచ్చారు. రు. 20 వేల చొప్పున వారు అడిగింది న్యాయం . ఇంకా జాప్యం చేయడం వల్ల 12 శాతం యింటరెస్ట్‌తోబాటు పీనల్ యింటరెస్ట్‌తో కలిపి 17.1/2 శాతం యింటరెస్ట్ పే చేస్తున్నారు. ఈరోజు తక్కువ వడ్డీకి తెచ్చి , ఇక్కడ జరిగిన జాప్యంవల్ల 17.1/2 శాతం పీనల్ యింటరెస్ట్ పడుతోంది. కనుక ఏదో ఒక నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకోండి. గవర్నమెంట్‌కు భారం తగ్గుతుంది.

డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యుల సూచనను తప్పకుండా ప్రభుత్వం గుర్తిస్తుంది. వారి సలహాలను తీసుకుంటుంది. చట్టప్రకారం రైతులకు రావలసిన కాంపెన్‌జేషన్ తప్పకుండా ఇస్తుంది అధ్యక్షా . మీటింగ్‌కు పిలుస్తాను.

## ఆర్.డి.ఎస్. ప్రధాన కాలువ ఆధునీకరణ

Q.No.166 (85-W)

Sri M.Satyanarayana Reddy(Hanmakonda), Sri G.Mukunda Reddy(Peddapalli), and Sri Ch.Laxma Reddy(Jadcherla) - Will the Minister for Major Irrigation be pleased to state:

a) Whether it is a fact that 75% of the land under Rajolibunda Diversion Scheme is not getting water as the main canal is dilapidated, silted and the sluice is rusted.
b) Whether there is any proposal with the Government to modernize the canal to its full capacity; and
c) If not, the reasons therefor?

**MINISTER FOR MAJOR IRRIGATION, (SRI P.LAXMAIAH):**

a) No Sir.

b) Yes, Sir.
c) Does not arise.

శ్రీ సిహెచ్. లక్ష్మారెడ్డి: మంత్రివర్యులు 'ఏ' ప్రశ్నకు సమాధానం 'లేదండీ' అన్నారు. 'బి' ప్రశ్నకు సమాధానం 'ఔనండీ' అన్నారు. లేదండీ అన్న తరువాత ఔనండీ వుండవచ్చా. ఎందుకంటే ఈ కాలువ ఎప్పటినుండో మొత్తం పూడుకుపోయి పూర్తి సమర్థత లేని కారణంగానే ఈ ప్రశ్న వేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులకు సంబంధించి గత ప్రభుత్వాలు చేస్తున్న నిర్లక్ష్యానికి ఈ యొక్క ఆర్‌డియస్ పథకమే నిదర్శనం . నిజాం కాలంలో నిర్మించిన ఈ ప్రాజెక్టు 16 టియంసి నీటి కేటాయింపుతో 85,500 ఎకరాల ఆయకట్టుకు నీరు పారవలసివుండగా కేవలం 20 నుండి 25 వేల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు పారుతోంది. దీనికి ముఖ్యకారణం కన్‌స్ట్రక్షన్ స్కీమ్స్ అక్కడ వుండడం వల్ల కాలువకు పూర్తిగా నీరు రావడంలేదు. అటువంటి కన్‌స్ట్రక్షన్స్ వెంటనే మూసివేయాలి. ప్రాజెక్ట్ మొత్తం సిల్టప్ అయింది. అందువల్ల పూడిక తీయడమే కాకుండా బండ్ ఎత్తు పెంచాలి. కెసి కెనాల్‌ను మోడ్రనైజేషన్ చేసిన విధంగా ఈ కాలువను కూడా మోడ్రనైజ్ చేయాలి. పూర్తి సామర్ధ్యం అయిన 87,500 ఎకరాలకు నీరు అందించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, యివన్నీ చూస్తూ వుంటే గత ముఖ్యమంత్రి లాగానే ఈ ముఖ్యమంత్రి కూడా మా జిల్లాను దత్తత తీసుకుంటారేమో అని మా ప్రజలు భయంతో వున్నారు. దయచేసి దత్తత తీసుకోకుండా మా ప్రజల యందు దయవుంచి ఆర్‌డియస్ ఆయకట్టుదారులకు పూర్తి ఆయకట్టుకు నీరు అందే విధంగా ప్రణాళికలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య: 75 శాతం ఆయకట్ సాగు కావడంలేదు అనేది వాస్తవమా అని అడిగారు. 75 శాతం సాగుకావడం లేదు అనే దానిలో సత్యం లేదు. పర్సెంటేజ్ తేడా వచ్చింది కాబట్టి జవాబులో ఆమాట చెప్పాము. గత కొద్ది సంవత్సరాలుగా 21 వేల నుండి 66 వేల ఎకరాలవరకు నీటిసాగు కల్పించిన మాట గణాంకవివరాలు చెబుతున్నాయి. వారన్నదానిలో సత్యం వుంది. మోడ్రనైజేషన్ లేకపోవడం వల్ల టెయిల్ ఎండ్ ఏరియాలకు నీరు అందక పూర్తి కెపాసిటీ యుటిలైజేషన్ చేయకపోవడం జరిగింది. 1989-94 సంవత్సరాల మధ్య మోడ్రనైజేషన్ కొరకు రు. 6 కోట్ల 84 లక్షలు ఖర్చుచేయడం జరిగింది. అదేవిధంగా 1994-95 తరువాత ఎపిఆర్‌పి క్రింద రు. 9 కోట్లతో కిలోమీటర్ 46 నుండి 115 వరకు కొంత యింప్రూవ్ చేయడం జరిగింది. ఈమధ్య ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత నెల 4వ తేదీన జిల్లా శాసనసభ్యులతో సమావేశాన్ని నిర్వహించాము. మోడ్రనైజేషన్ కార్యక్రమం క్రింద ఈ కాలువను అధునికీకరణ చేయడానికి ఎక్స్‌పర్ట్ కమిటీని ఎపాయింట్ చేయడం జరిగింది. చాలామంది ఇంజనీర్స్ వున్నారు. కాలువ పనులను గురించి రిపోర్టు వచ్చిన తరువాత తప్పకుండా దీని అధునికీకరణను చేపడుతుంది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 8 కోట్ల 20 లక్షలు పొందుపరచడం జరిగింది. తప్పకుండా ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదికను తీసుకొని వెంటనే ఆ కార్యక్రమం చేపట్టే విధంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేస్తున్నాను.

## గుంటూరు జిల్లా బాపట్లలో బలహీన వర్గాల గృహాలు

ప్రశ్న నెం. 167(525)

శ్రీ గాదె వెంకటరెడ్డి – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారంతెలియజేస్తారా:

అ) గుంటూరు జిల్లాలోని బాపట్ల తుఫాను పీడిత ప్రాంతంలో బలహీన వర్గాల వారికి 1977 సంవత్సరంలో ప్రభుత్వం గృహాలను నిర్మించిన విషయం వాస్తవమేనా?

ఆ) ప్రస్తుతం అవి శిథిలావస్థలో వున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ)అయితే వాటి స్థానంలో మరలా పక్కాగృహాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా వుందా?

**సాంఘిక సంక్షేమ శాఖామంత్రి ( శ్రీ డి.యస్. రెడ్యానాయక్) :**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ. అయితే ఐఎవై, ఆర్‌పిహెచ్ మొదలైనటువంటి ప్రస్థుతం వున్న గృహనిర్మాణ పథకాలనుండి దశలవారీగా ఇట్టి గృహాలను చేపట్టవచ్చు.

ఉ.10.50

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల్): అధ్యక్షా, నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి. ఇది నా నియోజకవర్గానికి సంబంధించినది.

శ్రీ ఎం.సత్యనారాయణ రెడ్డి : అనవసరమైన వాటికి టైమ్ వేస్ట్ చేస్తున్నారు. ఇంత ఇంపార్టెంట్ క్వశ్చన్‌కు సమయం ఇవ్వకపోతే ఎట్లా?

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట): తెలంగాణాకు సంబంధించి ఇది ఇంపార్టెంట్ ప్రాజెక్టు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు డిమాండ్స్ ఉన్నాయి. అందులో మాట్లాడండి. ఎస్ ....గాదె వెంకటరెడ్డిగారూ ...

(అంతరాయం )

Only option is that I can postpone the question. కావాలంటే క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయగలను. Yes, the question is postponed.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో బలహీనవర్గాల వారికి, అట్లాగే తుఫాను తాకిడికి గురైన ప్రాంతాల్లో ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని 1969 లో మొదలుపెట్టారు. First time in the country permanent housing scheme was started when Sri Brahmananda Reddy was the Chief Minister. అదే విధంగా 1977 సం .లో కింద బ్రహ్మాండమైన తుఫాను వచ్చినపుడు ప్రకాశం జిల్లానే కాదు, బాపట్ల ప్రాంతమే కాదు, గుంటూరు ప్రాంతం అంతా ఆనాడు అతలాకుతలమై పేద వారి ఇళ్లు ధ్వంసం అయ్యాయి. అప్పుడు ఐ.ఏ.వై. స్కీమ్ కింద నాలుగు వేల రూపాయల లోపు ఖర్చు పెట్టి ప్రభుత్వం గృహాలను శాంక్షన్ చేసి కట్టించింది. కాని తరువాత ఏమిటంటే, ఈనాడు ఆ గ్రామాల్లో నిర్మించిన ఇళ్లు ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఆ గృహాల పక్కనే హట్స్ వేసుకొని మళ్లీ వారు ఉంటున్నారు. ఈ విధంగా శాంక్షన్ చేయబడిన ఇళ్లను ఆనాడు ఎక్కువుగా ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు కేటాయించడమయింది. ఇదేదో ఒక్క బాపట్లోనే కాదు, ప్రకాశం జిల్లాలోని పర్చూరు, పాతపట్నం, రేపల్లె మండలం, ఈ విధంగా మొత్తం గుంటూరు డిస్ట్రిక్ట్ అంతా ఈ విధంగా కట్టిన ఇళ్లు ఈనాడు dilapidated కండిషన్‌లో ఉన్నాయి. దీనికేమైనా స్పెషల్‌గా స్కీమ్ శాంక్షన్ చేసి, ప్రత్యేకమైన కోటా ఇచ్చి, వాటిని రీ-కన్‌స్ట్రక్ట్ చేసే ప్రయత్నం చేస్తుందా ఈ ప్రభుత్వం అని అడుగుతున్నాను. ఇదే విషయమై నేను ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. It is not a question confined to Bapatla alone. It is a question pertaining to the entire Coastal districts. I request the Government to reconsider the issue and give special quota for this purpose.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, 1977 సంవత్సరంలో చాలా పెద్ద ఎత్తున తుఫాను వచ్చినపుడు బాపట్ల చుట్టుప్రక్కల ప్రాంతంలో పేదల ఇళ్లు చాలా కొట్టుకొనిపోయాయి. అప్పుడు ప్రభుత్వం వాటన్నింటిని పర్సనల్‌గా చూసి, ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి బాపట్ల ప్రాంతంలో సుమారు 21 గ్రామాల్లో 1864 గృహాలు మంజూరు చేయడం జరిగింది. వాటిని చదివి వినిపిస్తాను. బాపట్ల మండలంలో 45 ఇళ్లు, కర్లపాలెంలో 122 గృహాలు .....

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, మీరు ఆ వివరాలను గౌ.సభ్యులకు పాస్ ఆన్ చేయండి. ఎస్....గాదె వెంకట రెడ్డిగారూ.

శ్రీ గాదె వెంకట రెడ్డి : బాపట్లకు సంబంధించినంతవరకు 1864 ఇళ్లు ఉన్నాయి అంటున్నారు. నేను అనేది ఏమిటంటే, పర్చూరు నియోజకవర్గంలోని చినగంజాం కూడా ఎఫెక్ట్ అయింది ఆనాడు. అదే విధంగా రోశయ్యగారి నియోజకవర్గం చీరాలలో ఇళ్లు కట్టారు, రేపల్లె నియోజకవర్గంలోనూ, కూచినపూడి నియోజకవర్గంలోనూ కట్టారు. అయితే ఈనాడు ఆ ఇళ్లు అన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. అందులోని లబ్దిదారులు ఎక్కువగా బి.సి., ఎస్.సి., ఎస్.టి.లు. తక్కిన వారెవరూ లేరు. అందువల్ల ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి వేల సంఖ్యలో ఉన్న ఈ పనికి రాని ఇళ్లు ఏవైతే ఉన్నాయో వాటి మీద ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి, ప్రత్యేక కోటా ఇవ్వాలి. రెగ్యులర్‌గా ఎం.ఎల్.ఏ.లకు ఇచ్చే కోటా కాకుండా, దీనిని స్పెషల్‌గా ట్రీట్ చేసి, మొత్తం ఈ ప్రాంతంలో ఇళ్లు కట్టేదానికి ఆలోచిస్తుందా? దానికి సమాధానం కావాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ :అధ్యక్షా, అటువంటి గృహాలను తీసుకోవడానికి అవకాశం ఉందని నేను చెప్పాను. ఐ.ఏ.వై. కింద అగ్ని బాధితులకు కాని, బిలో పావర్టీ లైన్ కింద ఉన్న వారికి కాని ప్రస్తుతం ఇళ్లు కట్టిస్తున్న మాదిరిగానే ఈ విధంగా తుఫానుకు దెబ్బతిన్న ఇళ్లను తిరిగి నిర్మించే కార్యక్రమాన్ని కూడా ఈ పథకం కింద దశల వారీగా తీసుకోవచ్చు. కాకపోతే స్పెషల్‌గా కోటా ఇవ్వాలన్నారు. దానిని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## మహిళలపై లైంగిక వేధింపులు

ప్రశ్న నెం. 168(317)

సర్వశ్రీ నోముల నరసింహయ్య, టి. వీరభద్రం(ఖమ్మం), పాటూరు రామయ్య(గిద్దలూరు), ఎం .ఎ.గఫూర్, జె. రంగారెడ్డి (మిర్యాలగుడ) సున్నం రాజయ్య(భద్రాచలం), కె. లక్ష్మణమూర్తి(నాగూరు), ఎం.నరసింహ(ఇబ్రహీంపట్నం), కె. వెంకట నరసయ్య(మధిర) – గౌ. హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) మహిళల లైంగిక వేధింపుల విచారణకు సంబంధించి విశాఖ మరియు ఇతరులు, రాజస్థాన్ రాష్ట్రం మధ్య జరిగిన కేసులో గౌరవ సుప్రీంకోర్టు 1997 ఆగస్టు 13వ తేదీన ఇచ్చిన ఆదేశాలను రాష్ట్రంలో అమలు చేయడం జరిగిందా?
(ఆ) అయితే శిక్షింపబడిన వ్యక్తుల సంఖ్యతో సహా, వాటి వివరాలు ఏమిటి?

**హోంశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి ):**
(అ)అవునండీ.
(ఆ) రాష్ట్రంలో 1997 నుండి 2003 వరకు మొత్తం 26 కేసులను రిజిస్టరు చేయడం జరిగింది. వీటిలో 1999వ సంవత్సరంలో విజయనగరంలో ఒక కేసుకు సంబంధించి శిక్ష విధించడం జరిగింది. మొత్తం 26 కేసుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

శిక్ష విధించబడిన కేసులు ... 1

| | |
|---|---|
| విముక్తులను చేసిన కేసులు | ... 4 |
| రాజీ కుదిరిన కేసులు | ... 6 |
| విచారణ పెండింగులో ఉన్న కేసులు | ... 9 |
| దర్యాప్తులో ఉన్న కేసులు | .. 5 |
| తప్పుడుగా పేర్కొన్న కేసులు | ... 1 |
| మొత్తం | 26 |

అంతేకాకుండా దర్యాప్తులో ఉన్న 5 కేసుల విషయంలో 2 నెలల్లోగా దర్యాప్తును పూర్తి చేసి ఛార్జీషీటును దాఖలు చేయడానికి చర్య తీసుకోవలసిందిగా సంబంధిత పోలీసు సూపరింటెండెంటును ఆదేశించడమయింది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు అవునండీ అన్నందుకు ధన్యవాదాలు. అవునండి అనే సమాధానం మాత్రం చెపుతూ కేసుల సంఖ్యను చూపుతున్నారు. నేను తమరి ద్వారా అడిగేదేమిటంటే sexual harassment మీద సుప్రీంకోర్టు 1997, ఆగస్టు 13వ తేదీన ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. దాంట్లో చెప్పిన మాట ఏమిటంటే, ఒక ప్రొసీజర్ చెప్పారు. "The employer must provide a complaints committee headed by a woman and less than half of its members should be women." సగం మంది మహిళలుండే ఈ కమిటీలో మహిళలకు సంబంధించి ఫిర్యాదులను పరిశీలించే కార్యక్రమం ఏర్పాటు చేశారా? ఎన్ని కమిటీలు ఏర్పాటు చేసి ఉన్నారు? అదే రకంగా "The complaints committee should include a non-government organisation or other organisation that is familiar with the issue of sexual harassment." దీనికి సంబంధించి అటువంటి రకమైన చర్యలు ఏమైనా ఉన్నాయా? అధ్యక్షా, కంప్లయింట్స్ ప్రొసీజర్ ఏమిటంటే, "The complaint procedure must be time-bound" ఆ విధంగా టైమ్ బౌండ్ ఏమైనా ఉందా? మీకు వచ్చిన కంప్లయింట్స్‌కు సంబంధించి "Confidentiality of the complaint procedure has to be maintained." ఆ రకంగా మీరు మేయిన్‌టేయిన్ చేస్తున్నారా? చాలా ప్రధానమైన ప్రశ్న ఏమిటంటే "The committee should make an annual report to the Government department concerned of the complaints and action taken by them." ఆ రకంగా annual reports ఏమైనా ఉన్నాయా? 1997లో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన తరువాత ఇప్పటి వరకు annual reports మన ప్రభుత్వం నుండి మీకు అంది, వాటిని ఈ టేబుల్ మీద పెట్టారా? గత సంవత్సరంలో కాని అంతకు ముందు కాని. గవర్నమెంట్ అంటే it is a continuous process. ఇంకొక విషయం అధ్యక్షా, "Guidelines should be promptly informed to create an awareness of the rights of the female employees." మరి దాని మీద ఏమైనా జరిగిందా? వారికి ఉన్నటువంటి సమస్యలపై అన్ని విషయాల్లో వారికి అవేర్‌నెస్ కల్గించేందుకు మనం ఖచ్చితంగా అన్ని విషయాలను ఎక్స్‌పోజ్ చేసి తెలియచేయవలసిన అవసరం ఉంది. అది చేశారా? నాకు తెలిసి నేను స్పెసిఫిక్‌గా ఒక కేసును మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ముఖ్యమంత్రిగారి ఆఫీసులోని వారు నాగమణి అనే గ్రూప్ వన్ ఆఫీసర్ అయిన సి.ఇ.ఓ సెక్స్యువల్‌గా హరాస్‌కు గురయింది గతంలో. ఆ బాధితురాలు మీకు ఒక దరఖాస్తుకూడా ఇచ్చింది. అయినా సరే, దాని మీద ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు. ఆమె ఎస్.టి. మహిళ. ఇంటర్వ్యూ రేపు అనగా మరొక డేట్ కోట్ చేసి, సస్పెండ్ చేశారు. అదే కనుక annual reports ఉండి ఉంటే, ఇవన్నీ అందులో ఉండేవి. అందుకని నేను అడుగుతున్నది ఏమిటంటే, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మీరు ఏ రకంగా కంట్రోలు చేయబోతున్నారు? ఎందుకంటే మంత్రిగారు అనుభవం ఉన్న వ్యక్తులు. అధికారలు ఇప్పుడు ఆ బాక్స్‌లోనే ఉన్నారు. తరువాత వారిని పిలిపించుకొని డిటేల్స్ తెప్పించుకుని, పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నకు సంబంధించి సుప్రీంకోర్టు 1997, ఆగస్టు 13వ తేదీన ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడం జరిగిందా అంటే అవునండీ అని చెప్పాను.
ఉ. 11.00

అయితే శిక్షించబడిన వ్యక్తుల సంఖ్యతో సహా వాటి వివరాలు ఏమిటి అన్నారు. సంఖ్య ఇచ్చాము. వివరాలు కేస్ బై కేస్ చాలా ఉంటాయి. అవి చాలా ఎక్కువగా ఉన్నాయి కాబట్టి అది ఇవ్వలేము.

సభ్యులు చెప్పినట్లు already on 11.2.2004 instructions were issued for the implementation of the Hon'ble Supreme Court's direction in the State for forming complaints committees at district headquarters and Commissioner Office headquarters. With regard to the formation of the complaints committees, districtwise statement is herewith enclosed for favour of perusal. అయినప్పటికీ ఇప్పటికే 29 చోట్లలో 9 చోట్ల కమిటీస్ ఏర్పాటు అయ్యాయి. కార్పొరేషన్సుతో కలిపి, ఇంకా 20 చోట్ల కాలేదు. ఇంకా ఎన్ని కేసులు కంప్లయింట్సు అయ్యాయి అంటే, సభ్యులు కావాలంటే వాటిని తెప్పించి, టేబుల్ మీద పెట్టించే ఏర్పాటు చేస్తాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, జనాభాలో సగం, ఇంత అన్నం పెడుతున్నది మహిళలే. వారికి టైము ఇవ్వాలి. సప్లిమెంటరీలు ఇవ్వాలి. అది తమరికే వదలి వేస్తున్నాను.

ఒక్కటే అడుగుతున్నాను. "Visakha and others v/s State of Rajastan"-- ఈ కేసుకి సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఉంది. దీనికి అవునండి అన్నారు. సుప్రీం కోర్టులో కంటెంప్ట్. ఈ కంటెంప్ట్ ప్రకారం "The Committee should make an annual report to the Government department concerned of the complaints and action taken by them." 1997 వరకూ ఇప్పుడు చెప్పారు. 20 కాలేదు, 9 కమిటీలు ఏర్పాటయ్యాయి అంటున్నారు. మిమ్మల్ని అని లాభం లేదు. ఇది హైలైట్ అయింది. ఇది వేధింపుల ఆంధ్ర అయింది. దీని మీద యాన్యువల్ రిపోర్టు పెట్టారా? పెట్టకపోతే ఈ 20 కమిటీలను ఎప్పటి లోగా పెడతారు? It is against the rules. It is contempt of the Court. Why was it not done by the police authorities? సుప్రీం కోర్టు జడ్జిమెంటు చదువుతున్నాను. సుప్రీం కోర్టు రెస్క్యూకి వచ్చేక, మహిళలను ఆదుకోమని చెప్పేక ప్రభుత్వం చలనం లేకుండా ఉంది. ఎన్నెన్నో చేశామన్నారు. స్వయం సమృద్ధి అన్నారు. హెరాస్‌మెంటుకి గురి అవుతున్నారు. యాన్యువల్ రిపోర్టు పెట్టకపోవడానికి, మీ వాళ్ల మీద యాక్షను తీసుకుంటున్నారా లేదా? 20 చోట్ల ఇంకా చేయాల్సి ఉందని అంటున్నారు. ఎప్పటిలోగా చేస్తున్నారు. వేసిన 9 చోట్ల సగం మంది మహిళలు ఉన్నారా? ఉంటే ఇప్పటి వరకూ ఇచ్చిన రిపోర్టులు ఏమిటి? దయచేసి చెప్పండి .

శ్రీ కె. జానా రెడ్డి : ఫాం చేసిన కమిటీల ద్వారా, రిపోర్టు తీసుకున్న చర్యలను మరొక సారి సభ్యులకు పర్సనల్‌గా లెటర్ ద్వారా తెలియజేస్తాను . తర్వాత ఉన్నటువంటి కమిటీలను ఫాం చేయడానికి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు, ఆ మేరకు నిర్వహించవలసిన కార్యక్రమం ఇప్పటి వరకూ ఏమి చేశారో, చేయకపోతే ఎందుకు చేయలేదో ఆ లాప్సెస్ కూడా పరిశీలించి, బాధ్యులైన వారి మీద యాక్షను తీసుకుని, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఎన్ని కమిటీలు ఏర్పాటయ్యాయో వాటిలో న్యాయం జరిగేలా ప్రభుత్వం చూస్తుందని హామీ ఇస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, కమిటీలు ఎప్పటిలోగా ఫాం చేస్తారు?

మిస్టర్ స్పీకర్ : కమిటీలు ఎప్పటిలోగా ఫాం చేస్తారు?

SRI K.JANAREDDY: As soon as possible...Within a month or two they will be formed.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : స్పెసిఫిక్ కేసెస్ ఉంటే పాసాన్ చేయండి. కూర్చోండి.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ధన్యవాదాలు, as early as possible అన్నారు. అది ఎప్పుడైనా కావచ్చు. కనీసం టైం బౌండు పెట్టండి. అధ్యక్షా, ఈ సి.ఇ.ఓ. నాగమణి మహిళా ట్రైబల్ ఆఫీసర్. సిఎంపి నెం.436, తేది. 7.6.2004. ఇంతకు ముందు ఆ టెర్మ్‌లో ఉన్న ముఖ్యమంత్రి గారి ఆఫీసుకి వెళ్లి ఆఫీసరుతో మాట్లాడటం జరిగింది. ఎన్ని రోజుల లోపల దీనిని సెటిల్ చేస్తారు?

శ్రీ కె. జానారెడ్డి : ఆ లెటర్ నాకు పంపించమని చెప్పండి . Within fifteen days I will give a report.

## జంటనగరాలలో ట్రాఫిక్ పోలీసులచే నకిలీ చలానుల జారీ

ప్రశ్న నెం. 169( 261)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. జంట నగరాలలో ట్రాఫిక్ పోలీసులు నకిలీ చలాన్లను ఉపయోగించడం వల్ల శాఖ భారీగా నష్టపోతున్న విషయం వాస్తవమేనా?
బి. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖా మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి ) :**

ఎ. లేదండీ . అట్టి కేసులు ఏవీ ప్రభుత్వానికి నివేదించలేదు.
బి. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అట్టి ఏవైనా కేసులను ప్రభుత్వ దృష్టికి లేదా సంబంధిత అధికార వర్గాల దృష్టికి నివేదించినట్లయితే లేదా తీసుకు వచ్చినట్లయితే, సంబంధించిన వారిపై చర్య తీసుకోవడ మవుతుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, ఈ హైదరాబాదు నగరంలో కొంతమంది ట్రాఫిక్‌ని ఇబ్బంది పెడుతూ, నకిలీ రశీదు పుస్తకాలను ప్రింటు చేసి, కొన్ని పాయింట్సులో వసూలు చేయడం జరుగుతోంది. ఈ రోజు హైదరాబాదులో మొదటే విపరీతమైన ట్రాఫిక్ ఉంది. ఏదో ఒక నెపంతో ట్రాఫిక్ పోలీసులు కొన్ని సెంటర్సులో రద్దీగా ఉన్న ప్రాంతాలలో వాహనదారులను అడ్డూ అదుపూ లేకుండా ఇష్టం వచ్చినట్లు, మూడ్ వచ్చినట్లు నకిలీ రశీదు బుక్స్‌ను సృష్టించి, వాటి ద్వారా వసూలు చేయడం జరుగుతోంది. హైదరాబాదు నగరంలో చూస్తూ వుంటారు మీరు కూడా. మొదలే విపరీతమైన రద్దీ గా ఉంటుంది. దానిని ఆదుపు చేయడం పోయి, ఈ సిస్టం ద్వారా రశీదులు ఇచ్చి, ఛాలెంజి చేసే పద్ధతి ద్వారా ఇంకా విపరీతమైన రద్దీ పెరిగే అవకాశం ఉంది. పెరుగుతూ వుంది. వీళ్లు ఈ ట్రాఫిక్‌ను సృష్టిస్తున్నారు.

ఉదాహరణకు, నేను మలక్‌పేట నుంచి వస్తాను. ఒక గంట టైము పడుతుంది. హోం మినిస్టరు ఇంటి కన్నా నా ఇల్లు దగ్గర. పూర్తిగా ఈ ట్రాఫిక్ మీద ఎలాంటి ఇబ్బందులూ అడ్డంకులూ పెట్టకుండా మంత్రి గారు చర్య తీసుకుంటారా? లేకపోతే, ఈ నకిలీ రశీదులు ఇచ్చి, ట్రాఫిక్ ఇంకా రోజు రోజుకు విపరీతంగా పెంచడానికి అవకాశం ఇస్తున్నారా?

లేకపోతే 'స్టేట్స్' లో ఒక పద్ధతి ఉంది. నిజంగా వాహనదారుడు తప్పు చేస్తే, స్పీడుగా వెడితే, వాళ్లకు ఒక టికెట్ ఇచ్చే పరిస్థితి ఉంది. మన దగ్గర మొదలే విపరీతమైన ట్రాఫిక్ ఇబ్బంది ఉంది. కాబట్టి ఈ నకిలీ రశీదులను అరికట్టడంతో బాటు ట్రాఫిక్ సమస్య మీద హోం మినిస్టరు గారు సరైన చర్య తీసుకోబోతున్నారా?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, జవాబులో స్పష్టంగా చెప్పాను. నకిలీ రశీదులు నా దృష్టికి రాలేదు. ప్రభుత్వ దృష్టికి రాలేదు. ప్రభుత్వ దృష్టికి తెచ్చినా, లేక సంబంధిత అధికారి దృష్టికి తెచ్చినట్లు చెప్పినా యాక్షను తీసుకోవడం జరుగుతుంది. (కం)
ఉ 11 . 10

ట్రాఫిక్ పెరుగుతున్నపుడు, ప్రజలు పడుతున్న ఇబ్బందులగు గమనించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందుకవసరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను .

## హైదరాబాదులో పర్యావరణ కాలుష్యం

ప్రశ్న నెం .170 (515)

శ్రీ జి కిషన్ రెడ్డి – గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ హైదరాబాదు నగరం తీవ్ర పర్యావరణ కాలుష్యాన్ని ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా ?
బి అయితే, దానిని నియంత్రించడానికి ప్రభుత్వం వద్ద ఏదేని కార్యాచరణ ప్రణాళిక ఉన్నదా ?
సి కాలుష్య నియంత్రణ మండలిని మరింత సమర్థవంతంగా చేయడానికి ఆ మండలి మెజిస్టేరియల్ అధికారాలను ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా ?

**పర్యావరణం, అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ ఎస్ విజయ రామరాజు)ః**

ఎ అవునండీ .
బి అవునండీ, హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో కాలుష్యాన్ని నియంత్రించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది .
సి లేదండీ . అయినప్పటికీ, 1986, పర్యావరణ ( సంరక్షణ ) చట్టం క్రింద విషయాంశ ప్రకటనలతో పాటు గాలి, నీరు చట్టాల క్రింద ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలికి కాలుష్యం విడుదల చేసే పరిశ్రమలపై చర్య తీసుకునే అధికారాలు

వున్నాయి . 1986, పర్యావరణ ( సంరక్షణ ) చట్టంలోని 19వ విభాగం క్రింద న్యాయస్థానంలో కాలుష్య నేరగాళ్లను ప్రాసిక్యూట్ చేయడానికి మండలికి, వివిధ అధికారులకు ప్రత్యేకంగా అధికారమివ్వడం జరిగింది . అందుచేత, మెజిస్టీరియల్ అధికారాలతో రాష్ట్రమండళ్లకు ప్రత్యేకంగా అధికారం ఇవ్వాల్సిన అవసరం ఏదీ లేదు .

శ్రీ జి కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఇది హైదరాబాద్ నగరానికి సంబంధించిన చాలా తీవ్రమైన విషయం . ఇది మన దేశ రాజధాని అయిన ఢిల్లీ తరువాత కాలుష్యం హైదరాబాదు నగరంలోనే ఉంది . ఈ కాలుష్య సమస్యను పరిష్కరించలేని స్థితిలో కాలుష్య నియంత్రణ మండలి కాగితం పులిలాగా పనిచేస్తున్నది . వాహనాల వాడకంలో హైదరాబాదు దేశంలోనే అగ్రస్థానంలో ఉంది . వాహనాలు వెళుతుంటే ధూళి, హైదరాబాదులో ఎటుచూసినా ఆకాశంలో ఎక్కడ చూసినా కనిపిస్తూ ఉంటుంది . కాలం చెల్లిన వాహనాలు రోడ్‌మీద తిరుగుతుంటే వాటిని అరికట్టలేకపోతున్నాము . ఒకవైపు వాహనాల శబ్దం, ఎయిర్ పొల్యూషన్, వూరేగింపుల పొల్యూషన్, నీటి పొల్యూషన్, భూగర్భ పొల్యూషన్ అన్ని రకాలుగా దీనివలన ఇబ్బంది పడుతున్నాము . హైదరాబాద్ చుట్టుప్రక్కల వున్న ఇండస్ట్రియల్ ఏరియాలలో డ్రింకింగ్ వాటర్ పూర్తిగా కాలుష్యం అయింది . జీడిమెట్లలో కాలుష్య నివారణకు ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు పెట్టారు . అక్కడ అవి సరిగా పనిచేయడంలేదు . నగర శివార్లలో పురుగుల మందు తయారుచేసే 10 కంపెనీలు నగరం చుట్టప్రక్క రాత్రిపూట పొల్యూషన్ వదిలివేస్తున్నారు . ముఖ్యంగా స్లమ్ ఏరియాలలో ఉండే ప్రజలు దీనివలన చాలా ఇబ్బంది పడుతున్నారు . వాతావరణ కాలుష్యం చాలా తీవ్రంగా ఉంది . జీడిమెట్ల, పటాన్ చెరువు, అంబర్‌పేట, కుశాయిగూడ, చాంద్రాయణ గుట్ట, కూకట్‌పల్లి, సనత్‌నగర్ ప్రాంతాలలో పూర్తి రెసిడెన్షియల్ ఏరియాలలో ఇండస్ట్రీస్ వచ్చాయి . చాలా నగరాలలోని రెసిడెన్షియల్ ఏరియాలలో కెమికల్ ఇండస్ట్రీస్ పెట్టవద్దని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చినా, దీనివలన అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు . డ్రింకింగ్ వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్ వస్తున్నది . కాటేదాన్ పరిశ్రమ వద్ద 80 శాతం పొల్యూషన్ ఉంటే, వాహనాల వలన వస్తున్న పొల్యూషన్ 80 శాతంగా ఉంది . అనేకమైన పర్యావరణ కాలుష్యం వస్తున్నప్పటికీ కూడా నియత్రణ మండలి ఏ రకమైన చర్య తీసుకోవడంలేదు . కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, ఎక్స్‌పర్‌మెంట్స్‌కు ఉపయోగపడుతుంది తప్ప నిజంగా నివారించడం కోసం ఏ రకమైన చర్యలు హైదరాబాద్‌లో తీసుకోవడంలేదు . అందువలన కాలుష్య నియంత్రణ మండలిని మరింత కఠినంగా తీసుకుని రావలసి ఉంది, దోషులపై చర్య తీసుకోవాలి . ప్రజల ఆరోగ్యం కాపాడాలి . కాలుష్య నియత్రణ మండలి నిఘా చేస్తున్నారు, తనిఖీ చేస్తున్నారు తప్ప మిగతా యాక్టివిటీ చేయడంలేదు . హైదరాబాద్‌లో క్లీన్ అండ్ గ్రీన్‌కు సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు జరగడంలేదు . నగరంలో వాహనాలు విడుదల చేసే పొగ , ధూళి రోజుకు 1300 టన్నులకు చేరింది . వాహనాల కాలుష్యంలో 61 . 4 శాతం కార్బన్ మొనాక్సైడ్, హైడ్రోక్లోరేడ్ 34 శాతం, మెట్రోజెన్ ఆక్సైడ్ 3 . 5 ఉంది . మనం నగరం చుట్టప్రక్కల ఫ్లోరైడ్ గురించి మాట్లాడుతున్నాము . హైదరాబాద్ నగరంలో ఫ్లోరైడ్ విపరీతంగా పెరిగింది . నార్మల్‌గా 1 నుండి 1 . 5 ఎంజి వరకు ఉండవచ్చు కానీ 40 ప్రాంతాలలో ఇది 3 . 25 వరకు పెరిగింది . నా కానిస్టిట్యుయెన్సీ హిమాయత్ నగర్లో ఫ్లోరైడ్ సమస్య విపరీతంగా ఉంది . ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్స్‌లో మనం వాడే గ్రౌండ్‌వాటర్లో కూడా ఫ్లోరైడ్ ఉంది . ఈ సమస్యపై ప్రభుత్వం ఆలోచన చేయాలి . సౌండ్ పొల్యూషన్ 110 డిసిపుల్స్‌కు చేరింది . నీరు, భూమి, చెట్టు చట్టాన్ని ఇంప్లిమెంట్ చేసే బాధ్యత కాలుష్య నియంత్రణ మండలికి ఉంది . దీనిని కూడా పట్టించుకోవడంలేదు . వేసవిలో విపరీతంగా పొల్యూషన్ పెరిగిపోయి ప్రజలు తట్టుకోలేని పరిస్థితి ఉంది . హైదరాబాద్‌ను డెవలప్ చేయడం కోసం, ప్రజల ప్రాణాలు రక్షించడరం కోసం, వాహన కాలుష్యం నివారించడం కోసం ఎస్‌పిజి , సిఎన్‌జి కి సంబంధించిన వాడకం పెంచడం కోసం హైదరాబాద్‌లో ఏ రకమైన చర్య తీసుకోనడం లేదు . బాంబే, బెంగుళూరు, ఢిల్లీ నగరాలలో ఈ చట్టం అమలుచేస్తున్నారు .

( అంతరాయం )

నేను ప్రభుత్వాన్ని అనడంలేదు . మీరు ప్రతిసారి వ్యక్తిగతంగా ఎందుకు తీసుకుంటున్నారు ? సూచనలు చేస్తున్నాను . తీసుకోవాలని చెబుతున్నాను . మీ గురించి మాట్లాడడం లేదు . ప్రతిసారి ఎందుకు తీసుకుంటారు ? సిఎన్‌జి ఎల్‌పిజి

వాడకం ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నారు ? కాలం చెల్లిన వాహనాలకు యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం వద్ద ఉందని అన్నారు . ఏ రకమైన యాక్షన్ ప్లాన్ మీ దగ్గర వుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను .

శ్రీ ఎస్ విజయ రామరాజు : అధ్యక్షా, తమరు గమనించాలి, ప్రశ్న చాలా లెంగ్తీగా వేశారు, నా రిప్లయి ఇంకా లెంగ్తీగా ఇవ్వాల్సి ఉంటుంది . వారి తాలూకు ఆందోళన అర్థం చేసుకున్నాము . నగరంలో ఎయిర్ పొల్యూషన్ రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నది . ఉదాహరణకు 1981 లో 88 వేల వాహనాలు ఉండగా ఈ రోజు 14 లక్షల 50 వేలకు వాహనాల సంఖ్య పెరిగింది . దీనివలన విపరీతంగా కాలుష్యం పెరుగుతున్న మాట వాస్తవమే . దీనిని అరికట్టడానికి మేము చాలా మెజర్స్ తీసుకున్నాము . 1 . ఇంధన కాలుష్యం అరికట్టడం కోసం 2 ప్రత్యేక నిఘా విభాగాలను ఏర్పాటుచేయడం, 2 . తక్కువ గంధకం ఉన్న డిజిల్ సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది . 3 . పరిశుద్ధమైన ఇంధనాల సరఫరాలో భాగంగా ఎల్పిజి స్టేషన్లను నెలకొల్పడం జరిగింది . ఇటువంటివి ఇప్పటివరకు నగరంలో 7 స్టేషన్లు పనిచేస్తున్నాయి . 4 . వాహన కాలుష్యంపై తనిఖీ చేయడానికి 41 ప్రత్యేక సంచార తనిఖీ కేంద్రాలను ఏర్పాటుచేశాము . 5 ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థను ప్రవేశపెట్టాము . 6 . వాయు కాలుష్య నివారణలో భాగంగా నగరంలో మొక్కలు నాటే కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము . 7 . నగరలో ప్రస్తుతం నెలకొల్పిన 20 వాయు నాణ్యతా పరిరక్షణ కేంద్రాలకు అదనంగా కంప్యూటరీకరించిన అత్యాధునిక ఆన్‌లైన్ నాణ్యతా పరిరక్షణ కేంద్రాన్ని నెలకొల్పడం జరిగింది . ఇటువంటి చర్యలు తీసుకుంటున్నాము . కాలుష్య నియంత్రణ మండలి నగరంలో 333 వాయు కాలుష్య కారక పరిశ్రమలకు కాలుష్య నియంత్రణ పరికరాలు అమర్చింది . మిగిలిన 12, 13 పరిశ్రమల మీద చర్యలు తీసుకుంటాము . జీడిమెట్ల మరియు పటాన్ చెరువులలో పరిశ్రమ నుండి వచ్చే జల కాలుష్య నివారణకు కామన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏదైతే ఏర్పాటుచేశారో అది సరిగా పనిచేయడంలేదని చెప్పారు . తప్పకుండా ఈ విషయం దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకుంటాము . ధ్వని కాలుష్యం 100 డిసిపుల్ దాటి పోతుందని చెప్పారు . అధ్యక్షా, మీకు తెలుసు తమరు సభాపతిగా వున్నారు, ముఖ్యమంత్రిగారు ఉన్నారు, నేను ఉన్నాను, ప్రతి పక్ష నాయకులు ఉన్నారు . ఈ సభలోనే 70, 80 డిసిపిల్స్ ధ్వని కాలుష్యం వస్తున్నది . మనం నిస్సహాయంగా ఉంటున్నాము .
ఉ.11.20

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ హైదరాబాదు కాలుష్య నియంత్రణ మండలిని ఎన్ని జోన్స్‌గా విభజించారు ? అన్ని జోన్స్‌లో టాస్క్‌ఫోర్స్ కమిటీలు వున్నాయా లేదా ? ఇంతవరకూ ఎన్ని ఇండస్ట్రీస్‌ను కాలుష్యం కారణంగా మండలి చేసిన సిఫార్సుల మేరకు మూసివేసారు ? ఎన్ని దాడులను జరిపారు, ఎన్ని కేసులను నమోదు చేసారు ?

వాహన కాలుష్యం ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి వస్తుంది. మరి ఆ శాఖకు, పర్యావరణ శాఖకు కోఆర్డినేషన్ లేదు. కాలుష్యాన్ని అరికట్టడం కోసం ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కూ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కూ కోఆర్డినేషన్ ప్లాన్ చేసారా ? కిరసనాయిలు పోసి ఆటోలను నడుపుతున్నారు. అందువల్ల విపరీతంగా వాయు కాలుష్యం వస్తోంది. కిరసనాయిలు పోసి ఆటోలను నడుపుతున్న వారి విషయంలో కాలుష్య నియంత్రణ మండలి ఎటువంటి చర్యలను తీసుకుంటోంది ?

శ్రీ ఎస్.విజయరామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగారు, కిరసనాయిలు ఆటోలను గురించి చెప్పారు. కిరసనాయిలు పోసి ఆటోలను నడుపుతున్నందువల్ల విపరీతంగా వాయు కాలుష్యం వస్తోందని చెప్పారు, అది వాస్తవం. దీనికి సంబంధించి నేను ఇదివరకే చెప్పాను.

( శ్రీ పి.శశిధర్ రెడ్డి, శ్రీ జి.కిషన్ రెడ్డిలచే అంతరాయం )

అధ్యక్షా, ఇదే ధ్వని కాలుష్యం. ఇంక వాహన కాలుష్యం తనిఖీ చేయడానికి 41 ప్రత్యేక సంచార తనిఖీ కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేసాము. అట్లాగే వారు జోన్స్ గురించి అడిగారు. హైదరాబాదులో రెండు వున్నాయి, రంగారెడ్డి, మిగతా చోట్ల 5 వున్నాయి. కేసులను గురించి అడిగారు. ఇప్పటిదాకా క్లోజ్డ్ కేసెస్ 13 వున్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Question No.170-A is postponed at the request of the Member. Now, Question No.170-B.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## హైదరాబాదులో హై–టెక్ సిటీ కొరకు ఎల్ & టి కంపెనీకి అత్యంత ప్రధానమైన భూమి కేటయింపు

S.N.Q.No.**170-B(85-J)**

sri P. Janardhana Reddy, Gade Venkata Reddy, Ramreddi Damodar Reddy(Tungaturthi), Kolusu Parthasarathy(Vuyyuru), Perni Venkata Ramaiah (Bandar) - will the Minister for Revenue be pleased to state :-

a) Whether it is a fact that prime land worth crores of rupees has been allotted to Larsen & Toubro (L &T) on the name of Hi-tech City at Hyderabad ; and
b) If so, the modalities in allotting the said lands ?

**HON'BLE MINISTER FOR REVENUE(SRI D. PRASADA RAO)** :

Sir answer to
a) Yes Sir. A.P. Industrial Infrastructure Corporation Ltd. (APIIC) and Larsen & Toubro Ltd (L & T) have entered into a Joint Venture Agreement on 30-11-1996 to develop World Class Information Technology Park (Hi-tech city) in an extent of acres 158.00, at Hyderabad.
b) i) The APIIC and L & T shall contribute equity in the ratio of 11% and 89%, respectively.
ii) The equity contribution of APIIC will be in the form of land.
iii) The land will be transferred in each phase to the Joint Venture Company at the rate of Rs.1282/- per Sq. yard ( Rs.62.00 lakhs per acre) with 16% increase every year.
iv) Out of acres 158.00, L & T was allotted acres 20.70 by collecting an amount of Rs.16.04.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, 158 ఎకరాల భూమిని మాదాపూర్‌లో హైటెక్ సిటీలో లార్సన్ అండ్ టూబ్రో వారికి ఇవ్వడం జరిగింది. ఎ.పి.ఐ.ఐ.సి. వారికి 11 శాతం, తరువాత లార్సన్ అండ్ టూబ్రో వారికి 89 శాతం ఈక్విటీ షేర్స్ వుండాలని

నిర్ణయించడం జరిగింది. ఈ విధంగా ల్యాండ్‌ను ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి ఇచ్చే విషయంలో గ్లోబల్ టెండర్లను ఏమైనా అప్పటి ప్రభుత్వం పిలిచిందా ?

లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారు బిల్డర్స్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. వారు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ చేసి, ఒక్కొక్క చదరపుటడుగు రు.2,600/- చొప్పున అమ్మడం జరుగుతోంది. వారితో అంత తక్కువ షేర్‌కు ఎందుకు అగ్రిమెంట్ చేయవలసి వచ్చింది ? గుట్టల బేగంపేట ఏరియాలో 600 గజాల ల్యాండ్ వుండే ఓనర్, కన్‌స్ట్రక్ట్ చేసే బిల్డర్‌కు 40 శాతం ఇచ్చి, తాను 60 శాతం తీసుకోవడం జరుగుతుంది. మరి ఈ లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారు స్పెషల్‌గా ఏమైనా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీ తీసుకొచ్చారా అంటే అదీ లేదు. ఎందుకంటే లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారు బిల్డింగ్ కన్‌స్ట్రక్ట్ చేసి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ వారికి అమ్మడం జరిగింది. లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారు బిల్డర్స్ మాదిరిగా వ్యవహరించడం జరిగింది.

లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారికి ఫ్రీగా కరెంట్ ఇచ్చారా ? ఎన్.టి.పి.సి. నుంచి డైరక్ట్‌గా కరెంట్ తీసుకొచ్చి, అన్‌ఇంటరప్టెడ్ కరెంట్ వారికి ఇచ్చిన విషయం వాస్తవమేనా ? దాని ఖర్చు అంతా ప్రభుత్వమే భరించిందా ? మంజీరా మెయిన్ లైన్ నుంచి వాటర్ కనెక్షన్‌ను డైరక్ట్‌గా హైటెక్ సిటీకి తీసుకు పోవడానికి అయ్యే ఖర్చంతా కూడా ప్రభుత్వమే భరించింది. రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ 15 శాతం వుంటే, గవర్నమెంట్ దానికి కూడా ఎగ్జెంప్షన్ ఇచ్చింది. ఎందుకు ఇంత ఫేవరిటిజమ్ లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారికి ప్రభుత్వం చేయవలసి వచ్చింది ?

మొత్తం 158 ఎకరాలకు గాను, 20.7 ఎకరాలను రు.16.4 కోట్లకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. మిగిలిన 138 ఎకరాలకూ వారు డబ్బు కట్టలేదు. డబ్బు కట్టకపోతే ఆ స్థలాలను వారికి ఇవ్వడాన్ని ఆపివేయడం జరుగుతుందా ? మరి ఆ అగ్రిమెంట్ ఏమైంది ? ఆ అగ్రిమెంట్‌ను సభ ముందు వుంచుతారా అని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ ప్రశ్న మీద శాసన సభలో, గతంలో కూడా అనేక సార్లు చర్చించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ గురించి ఒక పాలసీని కూడా తీసుకురావడం జరిగింది. ఆ పాలసీ పరిధిలో ల్యాండ్‌ను అక్వైర్ చేసి ఎ.పి.ఐ.ఐ.సి. వారికి ఎన్‌ట్రస్ట్ చేయడం, తిరిగి ఎ.పి.ఐ.ఐ.సి. వారు డిఫరెంట్ ఐ.టి. కంపెనీలకు అలాట్ చేయడం జరిగింది. హైటెక్ సిటీలో అక్వైర్ చేసిన 158 ఎకరాల ల్యాండ్‌లో 20.04 ఎకరాలను మాత్రమే లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారికి ఇవ్వడం జరిగింది. మిగతా ల్యాండ్‌ను లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారు నేరుగా ఏ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలకూ ఇవ్వడం జరగలేదు.

మిగిలిన అవైలబుల్ ల్యాండ్ అంతా డిఫరెంట్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలకు ఇవ్వడం జరిగింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారికి 1 ఎకరం 20 సెంట్లు ఇచ్చారు. కన్‌వర్జెన్సీస్ కంపెనీకి 6 ఎకరాలు ఇచ్చారు. అన్‌కతార్ టెక్నాలజీస్‌కు 3 ఎకరాల భూమినిచ్చారు. ఆర్ అండ్ జి వారికి 5.5 ఎకరాలు ఇచ్చారు. ఒరేకిల్ కంపెనీకి 9 ఎకరాలు ఇచ్చారు. వాల్యూ లాబ్‌కు 2 ఎకరాలు ఇచ్చారు. రిలయెన్స్ కంపెనీకి 4 ఎకరాలు, హెచ్.సి.సి.ఎల్. కు 1 ఎకరం 20 సెంట్లు, సత్యం సంస్థకు 2 ఎకరాలు, నిపుణ అనే సంస్థకు 13 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది.

158 ఎకరాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు, అంటే లోపల రోడ్లు, డ్రెయినేజ్, ఇతర సదుపాయాలను డవలప్ చేయడానికి మాత్రమే లార్సన్ అండ్ టూబ్రో కంపెనీ వారికి కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన కాంట్రాక్ట్ మేరకు అన్ని ఎమినిటీస్‌ను ప్రొవైడ్ చేయడానికి అయిన కాస్ట్‌ను నిర్ణయించి, ఆ కాస్ట్‌ను పే చేసే కార్యక్రమం అప్పట్లో ఎ.పి.ఐ.ఐ.సి. చేసింది.
ఉ.11.30

ఈ కన్‌స్ట్రక్షన్ టైమ్‌లో పవర్ గురించి అడిగారు. మా వద్ద ఉన్న వివరాల మేరకు పవర్ కాస్ట్ చెల్లించినట్లు ఉంది. ఇతర ఛార్జీలు వారు చెల్లించినట్లుగా సమాచారం ఉంది.

శ్రీ గాదె. వెంకటరెడ్డి: ఇందులో 158 ఎకరాలు జాయింట్ వెంచర్ పేరుతో క్రితంసారి చర్చకు వచ్చింది. తమరు కూడా ఉన్నారు. ఎవరికి హ్యాండోవర్ చేసారో ఆలోచించవలసిన అవసరం ఉంది. వారికిచ్చిన తరువాత అక్కడ స్క్వైర్ ఫీట్ రు.2,700 కలెక్ట్‌చేస్తూ అమ్మే లెక్కలు చెబుతున్నారు. కంపెనీకి వచ్చింది రు.1,258. He sold away the land @ Rs.2700 per square feet but they have deposited the amount @ Rs.1282 per square feet. There is lot of favoritism in this regard. ఈ విషయంపై చర్య తీసుకోబోతున్నారా? రెండవ ప్రశ్న కంపెనీలకు ఇచ్చామని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిందా లేక ఎల్ అండ్ టి వారు అమ్మారా ? లేక జాయింట్ వెంచర్ కంపెనీ అమ్మిందా, ఈభూమి 158 ఎకరాలలో ఎంత మిగులు ఉంది, ఆ చుట్టుప్రక్కల మార్కెట్ వాల్యూ ఎంత ఉందిఅనేవి ప్రధానమైన అంశాలు. మా సమాచారం ప్రకారం ఫ్రీ కరెంటు ఇచ్చింది వాస్తవం. రోడ్లు వేశారు, వాస్తవం. ఇంటర్‌నేషనల్ డెవలప్‌మెంట్ ఏపిఐసిసి అది ప్రభుత్వ సంస్థ. డెవలప్‌చేయడం జరిగింది. దానికి ఎంత డబ్బు ఖర్చుపెట్టారు, అంత ఖర్చు పెట్టి చేయవలసిన అవసరం ఏమిటి? ల్యాండ్ ఏమయినా మిగిలి ఉంటే వాపసు తీసుకోవాలి. ఆ విధంగా తీసుకుంటారా? రు.2 కోట్ల వరకూ ఎకరానికి అక్కడ ఉంది. 20 ఎకరాలు పోను ఈ డబ్బు రికవరి చేయడానికి వారి దగ్గర నుండి కట్టించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారా? These are the five questions I am raising. Let the Hon'ble Minister give answers to all these questions.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): ఈ హైటెక్ సిటికి ప్రభుత్వం ఏ ప్రాతిపదికన ఏజెన్సీని ఫిక్స్ చేయడం జరిగింది. దానికి టెండర్స్ మొదలైనవాటిని ఏమయినా పిలిచారా? అదే విధంగా, హైటెక్ సిటీలో స్క్వేర్ యార్డ్ రు.1,282 చొప్పున నిర్ణయించి ఇచ్చారని చెప్పారు. స్క్వేర్ యార్డ్ కాస్ట్ అంటే ఏదయినా భూమి తీసుకొన్నప్పుడు ఏరియాని డెవలప్ చేసినప్పుడు దానిలో రోడ్స్, డ్రైన్స్ పోయే పరిస్థితి ఉంది. రు.1282 ఇచ్చిన దానిలో రోడ్లు, డ్రైన్స్ కలుపుకుని స్క్వేర్ యార్డ్ ఇంత అని క్యాలికులేట్ చేసి ఇవ్వడం జరిగిందా, ఇది వాస్తవమా? అవి తీసివేసి కాస్ట్ లెక్క వేస్తే, రు.256 వరకూ స్క్వేర్ యార్డ్ పడుతున్న మాట వాస్తవమా? ఆ దగ్గరలో 'హుడా' ఆక్షన్ వేసినప్పుడు ఏదయితే మనం అనుకున్నామో ఆ చుట్టుప్రక్కల ఆక్షన్ వేసినప్పుడు ధరలు ఇదివరకు ఏమయినా ఉన్నాయా? గతంలో కూడా కొన్ని భూములు ఇచ్చారు. 1994లో డంకన్ అండ్ మక్‌మల్ వారికి స్క్వేర్ యార్డ్ కేవలం రు.400 లకు ఇచ్చినట్లు ఉంది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని, తమ ద్వారా మంత్రిగారిని నేను అడిగన ప్రశ్నలకు జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, 158 ఎకరాల భూమిలో ఏమయినా మిగులు ఉందాఅని అడిగారు. ఈ ల్యాండ్ షుమారుగా అయిపోయినట్లు సమాచారం వచ్చింది. ఒకటి లేక అర ఎకరం తప్ప పెద్దఎత్తున భూమి మిగల లేదు. ధరకు సంబంధించి చూస్తే, రు.1,282 అని అప్పట్లో ఫిక్స్ చేశారు. కండీషన్ ప్రకారంగా అంటే ప్రతి సంవత్సరానికి 16 శాతం ఈ రేట్ మీద ఇంట్రస్ట్ ఇన్‌క్రీజ్ అవుతుంది. న్యాచురల్‌గా ఒక ప్రాంతంలో ఏదయినా పెద్ద యాక్టివిటి టేకప్ చేస్తే చుట్టూ ఉన్న ధరలు తరువాత తరువాత పెరిగే సంప్రదాయం, ఆ విధంగా సిటీలో పెరగడం మనం చూస్తున్నాము.'హుడా' క్రింద ఆక్షన్ వేసింది, ఇప్పటి రేట్లు ఈ ప్రశ్నకు రిలెవెంట్ కాదు. ఆ సమాచారం లేదు. దీనికి సంబంధించి చాలా వరకు ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటిని పెట్టమని చెప్పింది. గతంలో శాసనసభలోకూడా చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న ఆస్థుల నుండి ఏమయినా జరిగాయా? ఏపిఐఐసి, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సంస్థలకు ఇచ్చిన లోన్స్, యం.ఓ.యు., అమౌంట్స్ దానిలో అవకతవకలు ఉన్నాయనే విషయంలో గతంలో అనేక సంధర్భాల్లో సభలో చర్చ జరిగింది. వివరాలు కావాలంటే ప్రభుత్వం, క్యాబినెట్ ముందు పెట్టమని, థరోగా డిసీషన్ తీసుకుంది. చర్చించడం కూడా జరిగింది. తరువాత వివరాలు శాసనసభలో పెట్టడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డిః  ఇప్పుడు 158 ఎకరాలు ఎల్ అండ్ టి కంపెనీ వారితో అగ్రిమెంట్ జరిగిందన్నారు.  సత్యం, రిలయన్స్ ఇలా ప్రైవేట్ ఇండస్ట్రీస్ వారికి ఇవ్వడం జరిగింది.  వీరికి ప్రభుత్వం ఇచ్చిందా, లేక ఎల్ అండ్ టి వారు ఇచ్చారా?  దీనికి సంబంధించి మంత్రిగారు వేగ్‌గా సమాధానం చెప్పారు.  కరెంటు బిల్లు వారు కట్టిన్నట్లుగా చెబుతున్నారు.  ఆ విషయం మాకు బాగా తెలుసు. అది ఫ్రీ కరెంటు.  కరెంట్‌కి సంబంధించి మొత్తం ఎరక్షన్ వర్క్ అంతా ఎలక్ట్రిసిటి బోర్డ్‌వారు చేశారు.  ప్రస్తుతానికి బిల్లు కడితే కట్టవచ్చు, వాటర్ కనెక్షన్ వారే తీసుకున్నారు.  స్టాంప్ డ్యూటీ ఎగ్జెంషన్ కూడా తెచ్చారు.  వాస్తవాలను నేను అడుగుతున్నాను.  ఇప్పుడు హైటెక్ సిటికి, ఎల్ అండ్ టి వారికి అలాట్ చేయకముందు అక్కడ రేట్లు బాగా ఉన్నాయి. హుడావారు పెట్టినప్పుడు తక్కువ రేట్లకు పోయాయి.  మనం అంతా అప్పుడు విజిట్ కూడా చేశాము.  తమరూ చూశారు.  ఎల్ అండ్ టి వారికి అగ్రిమెంట అయితే మిగతావారు ఏ విధంగా వచ్చారు?  దీని మీద వివరాలు కావాలి, ఎంక్వయిరీ జరగాలి? క్యాబినెట్ సబ్ కమిటి ముందు పెట్టామంటున్నారు.  ఎంక్వయిరీ అనేది జరిగితే అసలు సంగతి బయటపడుతుంది.  ఇందులో చాలా అవకతవకలు జరిగాయి.  క్లియర్‌గా రు.2,600, రు.2,700 చొప్పున స్క్వేర్ ఫీట్ అమ్ముకోవడం జరిగింది.  ప్రభుత్వం షేర్ ఏముంది?  భూమి మొదలు ఇచ్చారు.  వారి అనుమతితో తరువాత డబ్బులు కడుతున్నారు.  వాస్తవం అవునా, కాదా?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః  ఎల్ అండ్ టికి, ఏపిఐఐసికి జాయింట్ వెంచర్ అగ్రిమెంట్ క్రింద సైబర్ టవర్స్ క్రింద 6 ఎకరాలు, సైబర్ గేట్ వే క్రింద 8 ఎకరాల 65 సెంట్ల భూమిని ఏపిఐఐసి ద్వారా కొనడం జరిగింది.  అలాగే మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ కూడా ఉంది.  సైబర్ ఫార్మ్ క్రింద ప్రాజెక్ట్‌కి 6 ఎకరాల 5 సెంట్ల భూమి ఎల్ అండ్ టి  ప్రభుత్వంతో మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ అయింది.  రేటు రు.1,282అని చెప్పారు.  ప్రతి సంవత్సరం 16 శాతం కాస్ట్ ఇంక్రీజ్ మీద స్క్వేర్ యార్డ్ అలాట్ చేయవచ్చు.
ఉ.11.40

ఎల్.టి.ఐ.సి. ప్రాజెక్టు 14 ఎకరాల 9 సెంట్ల భూమిని ఇవ్వడం జరిగింది.  మరో 46 ఎకరాల 63సెంట్ల భూమిని ఐ.టి. కంపెనీలకు ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా ఇవ్వడం జరిగింది.  ఇక్కడ భూమిని common amenities నిమిత్తం,  రోడ్లు తదితర వాటికి తీసిన  తరువాత, 8,9 కంపెనీలకు ల్యాండ్ ఇచ్చిన మీదట, ఒక ఎకరమో, అర ఎకరమో మిగిలింది. ఇంతకంటే పెద్ద పీస్ ఆఫ్ ల్యాండ్ ఎక్కడా విగిలిన పరిస్థితి లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి :-  అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్న  L & T company is not a software company. Other Companies కి  software company లకు ఈ L & T వారు ధారాదత్తం చేస్తే,  11 శాతం షేర్,  89 శాతం షెర్ వారికి పెట్టారు.  ఇవన్నీ ఎవరికి ఇచ్చారు?  L & T Company వారే,  వారికి అమ్మారు.  ఈ L & T info tech company కాదు. దీంట్లో ట్రాన్సాక్షన్స్ బాగా జరిగాయి.  దీని విషయంలో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. 20 ఎకరాలు పోగా, తక్కిన ల్యాండ్ ఏమైంది? ఏ రేటుకి ఇచ్చారు.  స్క్వేర్ ఫీట్ 2700 రూపాయల చొప్పున అమ్మిన మాట వాస్తవమేనని ఆనాడు శాసనసభలో చెప్పారు.  రూ.1280లు గా ఫిక్స్ చేసి జాయింట్ వెంచర్  కంపెనీలకు ఇస్తామంటే ఎట్లా?  What is this?

శ్రీ డి. ప్రసాదరావు :-  అధ్యక్షా, ఆయన అడిగిన విషయాలపై, అంతా సవ్యంగా జరిగిందనే అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేయలేదు.  క్యాబినెట్ ముందు ఈ విషయాలన్నింటిని పెట్టమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.  సవ్యంగా జరిగిందా, లేదా అని పరిశీలన చేసిన తరువాత, సమీక్షించిన తరువాతే చెప్పడం జరుగుతుంది.  ఐ.టి.  కంపెనీలకు 11శాతం షేర్ ఎట్లా వచ్చిందంటే, ల్యాండ్ ఏదైతే పర్టిక్యులర్ కంపెనీకి కేటాయించామో,ఆ ల్యాండ్ కాస్ట్ మాత్రమే మన షేర్ క్రింద APIIC Share  క్రింద 11శాతంగా

వచ్చింది. ఇవి నిబంధనలకు అనుగుణంగా జరిగాయా, లేదా, అన్నది రేపు క్యాబినెట్ ముందుకు ఈ అంశాలు వస్తాయి. అవి సమీక్షించిన తరువాత అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పడం జరుగుతుంది.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఇది ప్రభుత్వ భూమి. ప్రభుత్వం APIICకి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అక్కడ 11శాతం మన భూమి ఉందనంటే ఎట్లా ? వంద శాతం భూమి మనది. దీంట్లో అవకతవకలు జరిగాయి. ఏ తేదీన ల్యాండ్ అలాట్‌మెంట్ జరిగిందని అడుగుతున్నాను. రేట్లు బాగా పెరిగాకనే ఇచ్చారు. ఓపెన్ టెండర్లు పిలిచారా? ఈ డీటేల్స్ అన్ని ఎంక్వైరీ చేయడానికి హౌస్ కమిటి వేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. ప్రసాదరావు :- అధ్యక్షా,11శాతం ఎట్లావస్తుందంటే, ఆ పర్టిక్యులర్ కంపెనీకి కేటాయించిన ల్యాండ్ కాస్ట్ ఫిక్స్ చేసి, ఆ కాస్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ రావడం జరిగింది. టోటల్ ప్రాజెక్టు ఇన్‌వెస్ట్‌మెంట్ అంతా ఆ పర్టిక్యులర్ కంపెనీ పెట్టుకొంది. ఆ రేషియో 11శాతం, 89 శాతంగా వచ్చింది. ఇది సవ్యంగా జరిగిందా, రేటు సరిగా చేశారా? లేదా? రేటు ఫిక్స్ చేసినప్పుడు అన్ని పద్ధతులను అనుసరించారా, లేదా, అనేది మా ముందుకు వచ్చినప్పుడు సమగ్రంగా పరీక్షించడం జరుగుతుంది. అప్పుడు పూర్తి వివరాల్లోకి వెళదాము. కొన్ని apprehensions ఉన్నాయి. కొన్ని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ఆలోచనలు ఉన్నాయి. కాబట్టి ఈ ప్రాజెక్టుల వివరాలన్ని క్యాబినెట్ ముందు పెట్టమని చెప్పాము. క్యాబినెట్ ఆ వివరాలను చూసిన తరువాత సభ్యుల దృష్టికి తీసుకురావడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## ప్రభుత్వ బిల్లు

## 2004, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా సంఘాల బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh District Planning Committees Bill, 2004. "

MR. SPEAKER: Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh District Planning Committees Bill, 2004. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Since it is too late, I am dispensing with the zero hour today. Now, we will have tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.45 a.m., for fifteen minutes tea break)

టీ విరామానంతరం సభ మధ్యాహ్నం **12.04** గంటలకు తిరిగి సమావేశ మైనది.
( ఛైర్మన్ శ్రీ సి. నర్సి రెడ్డి అధ్యక్ష స్థానం వహించారు. )

CHAIRMAN: All the Papers and the Reports are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the 26th Annual Report of the Andhra Pradesh Industrial Infrastrucutre Corporation Limited for the year 1998-99, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy of the 31st Annual Report of the Andhra Pradesh State Trading Corporation Limited for the year 2000-2001, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

## కమిటీల నివేదికలు సమర్పణ

ఫిర్యాదుల సంఘం నివేదిక
పశువులదాణా మరియు కృత్రిమ గర్భధారణకు సంబంధించి సభా సంఘం నివేదిక
శిశువుల రవాణాకు సంబంధించి సభా సంఘం నివేదిక
రాయల సీమలో జి.ఓ.నెం.610 పై రెండవ మధ్యంతర నివేదిక

1. A copy of the Second Report of the Committee on Petitions, which was presented to the Speaker on 14.11.2003.

2. A copy in each of the following Reports, which were presented to the Speaker on 7.11.2003 under Direction No.42(vi) issued by the Speaker on 01.10.1999.

   a) House Committee on Cattle Breed Improvement Programme through Artificial Insemination.

   b) House Committee on Child Trafficking.

   c) House Committee on Factional Violence in Rayalaseema.

   d) Second Interim Report of the House Committee on G.O.Ms.No.610.

## అనధికార తీర్మానము

శ్రీ పి. రామయ్య : అధ్యక్షా, రెండు శుక్రవారాలు గడచి పోయాయి. ఈ శుక్రవారం నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

ఇక్కడ తీర్మానం ప్రవేశపెడుతున్నాను. దాని మీద చర్చలు ఈ రోజు నేను ప్రారంభిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఈ రోజు వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలు వాళ్ల యొక్క జీవన స్థితిగతులు చాలా దయనీయంగా ఉన్నాయి. నికృష్టంగా ఉన్నాయి. ఆకలి, అర్ధాకలితో వారు అలమటిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్లు నిష్ఠ దరిద్రంలో మగ్గుతున్నారు. పౌష్టికాహారం లేకపోవడం మూలంగా వృద్ధులు, స్త్రీలు, పిల్లలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారు. బెరిబెరి వ్యాధి, రక్త క్షీణతల వ్యాధులతో వారు బాధ పడుతున్నారు.

56 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా మన గ్రామీణ ప్రాంతాలలో పేద రైతులు తమ చెమట , రక్తాలను పిండి ఉత్పత్తి చేస్తున్నారు. ఆ విధంగా ఉత్పత్తి చేసేటువంటి వ్యవసాయ కార్మికుల స్థితిగతులు ఇలా ఎందుకు ఉన్నాయో మనం పరిశీలించవలసి ఉంది. ఇప్పటి వరకూ ఈ దారిద్ర్యాన్ని తీసి వేయడానికి అభివృద్ధి పథకాలు, దారిద్ర్య నిర్మూలన పథకాలు గానీ మనం చూస్తే ఆ సారస్వతం అంతా తీస్తే వ్యాగెన్ల కొద్దీ వస్తుంది. స్వాతంత్ర్యం వచ్చి, 56 సంవత్సరాలు గడచినప్పటికీ దాని

సారం వ్యాగెన్లు నిండా ఉంటోంది. అనేక మైన పథకాలు, చట్టాలు ఉన్నాయి. సీలింగ్ యాక్ట్‌లు వచ్చాయి. కౌలుదారీ చట్టాలు వచ్చాయి. ఎసైన్‌మెంట్ చట్టాలు వచ్చాయి. ఇన్ని వచ్చినా వీటికి సంబంధించిన ఆర్థిక సంబంధమైన పథకాలు, సంక్షేమ పథకాలు, పేదరిక నిర్మూలన పథకాలు అన్నిటినీ కలిపితే వ్యాగెన్లు నిండా ఉంటాయి. అయినా దారిద్ర్యాన్ని మాత్రం అవి కదలించలేకపోయాయి. ఒక్క అంగుళం దారిద్ర్యాన్ని కూడా కదలించలేదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అసలు ఎందుకీ విధంగా జరిగింది? ఈ దారిద్ర్యాన్ని ఆ వైపుకి తీసుకుపోలేకపోతున్నా రన్నది మనం గమనించాలి. వ్యాధి ఒకటి, మందు ఒకటి అయిపోయింది. అసలు వ్యాధికి, ఈ దారిద్ర్యానికి మూలం ఎక్కడుందో మనం గమనించాలి. దీనిని గురించి ఆలోచించాలి. వెనక్కి పోతూ వుంటే జాతీయ ఉద్యమం నాటి పరిస్థితులు చూస్తే, 1934 వ సంవత్సరం తర్వాత కాంగ్రెసు, తర్వాత లాహోరు కాంగ్రెసులో ఆ నాడు జాతీయ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న సందర్భంలో పెద్దలు, ఆ కాంగ్రెసు పార్టీ మహా సభలలో తీర్మానం చేయడం జరిగింది. ఒకవేళ మనకు స్వాతంత్ర్యం వస్తే, ఈ దారిద్ర్యాన్ని ఎలా తొలగించాలన్న ఆలోచన చేసి, దారిద్ర్యానికి మూలం ఎక్కడుందో, అభివృద్ధి కాకుండా ఉండటానికి సామాజిక, ఆర్థికాభివృద్ధి జరగకుండా ఉండటానికి, ఒక పెద్ద కంటకంగా భూస్వామ్య వ్యవస్థ ఉన్నది. ఈ భూమి కొంతమంది చేతులలో కేంద్రీకృతం అయి వుంది. దానిని బద్దలు కొట్టకుండా, దాని మీద పనిచేసే కష్ట జీవులకు ఆ భూమి పంచకపోతే మన జాతి అభివృద్ధి కాదు. మన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఆ రోజు నిర్ణయించడం జరిగింది. ఆనాటి నుంచి ఈ నాటి వరకూ వస్తున్న పరిస్థితి ఆ విధంగానే ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆనాటి యొక్క తీర్మానంలో వాటి సౌలభ్యతతో ఆ విధంగా సమాజానికి ఉపయోగపడే పరిస్థితి, ఆలోచన చేయకుండా దానిని పక్కన పెట్టడం జరిగింది. అందువల్ల ఈ నాటికీ అనేకమైన చట్టాలు వచ్చినా సీలింగు యాక్టు ఎసైన్‌మెంటు యాక్టులో కౌలుదారీ చట్టాలు తెచ్చినా, వాటిని చిత్తశుద్ధితో అమలు జరపాలి. ఒక రాజకీయ సంకల్పంతో ఈ నాడు ఉన్నటువంటి ప్రభుత్వాలు అది కాని, ఇది కాని ఏ ప్రభుత్వం అయినా వాటిని అమలు పరచాలి.

దానికి ఒక రాజకీయ సంకల్పం కూడా అవసరం . అది ప్రభుత్వానికి లేకుండా పోయింది. అది ల్యాకింగ్. అందువల్ల స్వాతంత్ర్యం నాటి దృక్పథం లేకుండా పోయింది. అందువల్ల భూస్వాములతో పాలక వర్గాలు కుమ్మక్కై, ఆ సమస్యను పట్టించుకోకపోవడం వల్లనే ఈ రోజు ఈ దారిద్ర్యం పెరగడానికి కారణం అయింది. దానిని సరైన విధంగా ముందుకు వేయాలని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

మ. 12.10

ప్రభుత్వాన్ని కదలిస్తే లక్షలాది మందికి డి – ఫారం పట్టాలు ఇచ్చామని చెపుతారు. బంజరు భూములు ఇచ్చాము అంటారు. ఆ విధంగా చేస్తే ఈ దారిద్ర్యం ఎందుకు ఉంటుంది? 50 శాతం 'వెలుగు' ప్రాజెక్టు వారు సర్వే జరిపారు. ఆ ప్రకారంగా 50 శాతం దాకా జనాభా గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్నారు. వారంతా దారిద్ర్యంలో ఉన్నారు. అన్ని లక్షల ఎకరాల భూమిని పంచితే ఈ దారిద్ర్యం ఎందుకు ఉంటుంది? దీనిని మనం గమనించాలి . అసలు దానిని ఎక్కడ పెట్టారు? ఏమి చేశారన్న దానిని మనం చూడాలి . భూస్వామ్య సమస్య అనగానే చాలా మంది సీలింగ్ భూమి అంటారు. సీలింగ్ భూమి ఒకటే కాదు. భూగరిష్టపరిమితి చట్టానికి సంబంధించిన భూమి ఒకటే కాదు, ప్రభుత్వానికి సంబంధించి నటువంటి భూములు 30 రకాలుగా ఉన్నాయి. ప్రభుత్వ భూములు, బంజరు భూములు ఉన్నాయి. వాటిని మేము వెరిఫై చేయవలసిందిగా ప్రభుత్వానికి చెబుతున్నాము.

ఈ మధ్య పెద్ద పెద్ద ఎమినెంట్ పర్సన్స్ అందరినీ ఆహ్వానించి ఈ భూసమస్యలపై మేము ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ఎస్.ఆర్.శంకరన్, కె.ఆర్. వేణుగోపాల్ లాంటి వారు, ఐ.ఏ.ఎస్. లు అంతా వచ్చారు. మేము కొన్ని ప్రతిపాదనలు పెట్టాము. ఈ ప్రభుత్వ భూములు 30 రకాలు ఉన్నాయి. వాటిని ఏ భూమి ఎవరి చేతులలో ఉంది? ఏ భూమి మీద ప్రభుత్వం పెట్టాలు ఇచ్చింది? పట్టాలు ఇచ్చిన తర్వాత వారు ఆ భూమిని ఏమి చేస్తున్నారు?

అనే విషయాలన్నిటినీ ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆ సమావేశానికి వచ్చిన ఎమినెంట్ పర్సన్స్ అందరూ 30 రకాలుగా భూమి ఉన్న మాట వాస్తవమని చెప్పారు. కాబట్టి ఆ భూమిని పంచవచ్చునని కూడా చెప్పారు. అందువల్ల ప్రభుత్వం దృష్టికి దీనిని తెస్తే, ఇప్పటికే కొన్ని లక్షల మందికి భూమిని పంచామని చెబుతున్నారు. మంత్రి గారు కూడా తమ సమాధానంలో అదే చెప్పబోతున్నారు. ఆ ఇచ్చిన భూమి ఎక్కడ ఉంది? దీనిలో చాలా లూప్‌హోల్స్ ఉన్నాయి. దీని ప్రాధాన్యతను గుర్తించాలి అంటే రాజకీయ సంకల్పం ఉండాలి ఈ మధ్యనే స్వామినాథన్ గారు జాతీయ వ్యవసాయ కమిషన్ ఛైర్మన్‌గా నియమించబడ్డారు. ఆయన తన తొట్టతొలి సమావేశంలో ఏం చెప్పారంటే 'పేదలకు భూమి ఇస్తే వారి ఆత్మగౌరవం పెరుగుతుంది ' అని అన్నారు. భూమికి గ్రామీణ పేదలకు అవినాభావ సంబంధం ఉంది. పేదలకు భూమికి అవినాభావ సంబంధం ఉంది. వ్యవసాయంలో గ్రామీణ పేదల అభివృద్ధి అత్యంత కీలకమయింది. భూ పంపకం ద్వారానే గ్రామీణాభివృద్ధి , ఉపాధి ముడిపడి ఉంది. కాబట్టి దానిని చేయవలసిన అవసరం ఉందని స్వామినాథన్ చెప్పారు. అంటే పేదలు వ్యవసాయ కార్మికులు ' వైటల్ ఫోర్స్ టు అగ్రికల్చర్ ఆపరేషన్స్' . దీనిని మనం గమనించాలి. ఆ విధంగా వైటల్ ఫోర్స్ ఉండి కూడా వారి చేతుల్లో భూమి లేకపోవడం మూలంగా ఈ దారిద్ర్యం పెరగడానికి కారణం అయింది. మన దేశంలో చాలా పరిశ్రమలు మూత పడటానికి కారణం అదేనని మనం గమనించాలి. ఈ దేశంలో కోటాను కోట్లమంది గ్రామీణ ప్రాంతాలలో ఉండి కూడా ఈ పరిశ్రమలు మూతపడుతున్నాయి. జౌళి పరిశ్రమలు మూత పడుతున్నాయి. గుడ్డలను నేసే టెక్స్‌టైల్ పరిశ్రమలు మూత పడుతున్నాయి. ఎందుకంటే గ్రామ సీమలలో ప్రజలు కోటాను కోట్లు ఉండి అక్కడ ఏం ఉత్పత్తి అవుతున్నదో గాని ఇక్కడ వంటి మీద గుడ్డ లేదు. కారణం, వారికి కొనుగోలు శక్తి లేదు. ఆ విధంగా ఉండటానికి కారణం అవుతున్నది. పరిశ్రమలు అభివృద్ధి కావాలన్నా కూడా ఈ భూ పంపిణీ చాలా అవసరమన్నది మన అనుభవాలు చెబుతున్నాయి.

అందు వల్ల ఇప్పుడీ భూములన్నీ పట్టాలు ఇచ్చారని చెబుతున్నారు. పట్టాలు ఇచ్చి, కాగితం ఇచ్చారు. భూములు చూప లేదు. అది ముఖ్యమైన అంశం. ఎక్కడైతే పట్టాలు ఇచ్చి, భూములు చూపకుండా ఉన్నారో, అక్కడ భూములు చూప వలసిన అవసరం ఉంది. సాగు చేసుకునే భూములకు పట్టాలు ఇవ్వకపోవడం, ఎవరైనా పేదలు సాగు చేసుకుంటే, ఏదో బంజరులో పట్టాలు ఇవ్వకపోవడం ఉంటాయి. కాని అక్కడ కొన్ని సమస్య లున్నాయి. పట్టాలు ఉంటే కూడా రికార్డులలో నమోదు చేయలేదు. ఇది మనం ముఖ్యంగా చూడవలసిన అవసరం ఉంది. టైటిల్ డీడ్ లభించకపోవడం, ఇవి లేకపోతే వారికి అప్పో, సొప్పో పుట్టకపోవడం జరుగుతోంది. అప్పుడు భూమిని అభివృద్ధి చేసుకోవాలి, సాగు చేసుకోవాలనే పరిస్థితి ఉండదు. కాబట్టి టైటిల్ డీడ్సు ఉన్న పట్టాలు వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇవి ఇచ్చినపుడు పాస్ బుక్కు వారికి ఇవ్వడం లేదు. అవి కూడా ఇచ్చేలా చేయాలి.

వన్నాఫ్ సెవెంటీ కమిటీ ఉంది. అందరికీ తెలుసు. గిరిజన భూములు మాత్రమే అన్యాక్రాంతం అవుతున్నాయి. తర్వాత, ఒక సర్వే నెంబరు, మరొకరికి ఉంటోంది. ఒకే సర్వే నెంబరు ఇద్దరు ముగ్గురికి ఇస్తున్నారు. ఆ సర్వే నెంబరునే ఒక పేదవానికి, భూస్వామికి ఇస్తున్నారు. పట్టాలు ఇస్తున్నారు. ఈ లొసుగులతో భూమి పరిస్థితులు ఉన్నాయి. వీటన్నిటినీ ప్రభుత్వం చూడ వలసిన అవసరం ఉంది. బంజరు భూములకు సంబంధించింది, అనేక చోట్ల ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూమిని కూడా ఇళ్ల స్థలాలకు ఇవ్వడం లేదు. అదే విధంగా ఇళ్ల స్థలాలకు పనికి వచ్చే దేవాలయ భూములను, వాటిని ఇళ్ల స్థలాలకు ఇవ్వడం లేదు. దేవాలయ భూములు మూడు లక్షల ఎకరాలు ఉంది. అక్కడ ధూపదీప నైవేద్యాలు చేయడానికి చాలడం లేదని, ఆ భూములను మళ్లీ భూస్వాములకే వేలం వేసి, వారికి కట్టబెట్టే పరిస్థితి ప్రభుత్వానికి వస్తున్నది. అది సరి కాదు. నిజంగా పేదలకు ఇస్తే వాళ్లు లీజు తప్పకుండా, సక్రమంగా చెల్లించే వాళ్లు. సక్రమంగా లీజు చెల్లించే వాడికి భూమిని ఇవ్వకుండా, భూమి లీజు ఎగ్గొట్టే పెద్ద పెద్ద భూస్వాములకు ఆ భూమిని కట్టబెట్టే పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. భూ పంపకంలో దేవాలయ భూములను ప్రభుత్వం పేదలకు ఇవ్వడానికి ఆలోచించాలి. పేదలకు చేసుకునే వారికి ఇస్తే వాళ్లు తప్పకుండా లీజు మొత్తాన్ని క్రమం తప్పకుండా చెల్లించే అవకాశం ఉంది. దేవాలయ భూముల పంపిణీ చేయాలి.

అసలు భూగరిష్ఠ పరిమితి చట్టం ఎంత ఫాస్టుగా మన రాష్ట్రంలో తయారైందో మనందరం గమనించాల్సిన అవసరం ఉంది. 1973వ సంవత్సరం మన రాష్ట్రంలో భూ గరిష్ఠ పరిమితి చట్టం వచ్చింది. 1975లో అది అమలు లోకి వచ్చింది. అమలు లోకి వచ్చినపుడు చట్టం చేసేటప్పుడు మీకు తెలుసు అధ్యక్షా, అప్పుడేం చెప్పారో. ఈ చట్టం అమలు జరిపితే మన రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి మిగులుతుంది. దానిని పేదలకు పంచ వచ్చును అన్నారు. కొన్నాళ్లు జరిగిన తర్వాత అదే భూమి 16 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. తర్వాత కొన్నాళ్లకు 12 లక్షలకు ఇంకా తగ్గింది. ఆ తర్వాత ఆ భూమి 8 లక్షల ఎకరాలవుతుందని చెప్పారు. అందులో 5 లక్షల ఎకరాల భూమిని పంచివేయడం జరిగింది. ఒక మూడు లక్షల ఎకరాల భూమి కోర్టులలో ఉందని గత ప్రభుత్వం చెప్పింది. కాని అధ్యక్షా, మీరు గమనించాల్సింది, తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నది, మొదట 20 లక్షల ఎకరాల భూమి ఉండేది, ఎందుకు ఎలా తగ్గింది – అంటే జల్లెడకు ఎన్ని రంధ్రాలున్నాయో ఈ భూ పరిమితి చట్టానికి అన్ని లొసుగులు ఉన్నాయన్నది మనకు స్పష్టంగా కనబడుతున్నది. ఈ లొసుగుల ఆధారంగా భూస్వాములు, భూ యజమానులు వాళ్లు ఆ భూమిని వాళ్లలోనే పంచుకుని, ఆ విధంగా సీలింగులోకి రాకుండా చేసుకోగలిగారు. అందుకే సుప్రీం కోర్టులో ఒక కేసు విచారించి, అయ్యా, ఈ విధంగా తెల్ల కాగితం మీద రాసుకుని బినామీ పేరు మీద మార్పు చేసుకున్నారు. ఆ తెల్ల కాగితాల మీద రాసుకున్నారు కాబట్టి అది చెల్లదని 20 సంవత్సరాల క్రితం సుప్రీం కోర్టు చెప్పింది. ఆ రోజు నుంచి అడుగుతున్నాము. సుప్రీం కోర్టు ఈ డైరెక్షను ఇచ్చింది, సీలింగు చట్టంలో ఉన్నటువంటి లొసుగులు తొలగించడానికి ప్రయత్నం చేయమని చెప్పినా వారికి చీమ కుట్టినట్టుగా కూడా లేదు. సీలింగు యాక్టును సరి చేయాల్సిన అవసరం ఉంది. అందులోని లొసుగులను సరి చేయాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సరిచేయాలి. అంతే కాదు, చట్టంలోనే ఉంది, సీలింగు యాక్టులో ఉంది. భూములను రీ క్లాసిఫికేషను చేయాలి. అందువల్ల ఆయా ప్రాజెక్టులు ఉన్నాయి, ఆ ప్రాజెక్టులు రాకముందే, మెట్ట భూమిగా ఉన్నాయి. ఆ ప్రాజెక్టులు వచ్చి, వ్యవసాయం అభివృద్ధి అయిన చోట మెట్టగా ఎంత సీలింగు తెచ్చామో దానిని అలాగే ఉంచడం సరైనది కాదు. అందువల్ల యాక్టులో ఉంది కాబట్టి, మరి భూ వర్గీకరణ లాంటిది చేయాలి. ఆ విధంగా చేస్తే, కొంత భూమి రావడానికి ఆస్కారం ఉంటుంది.
మ.12.20

అట్లాగే ఈ సీలింగ్ భూములన్నీ కుడా ఈ రకమైన పద్ధతుల్లో పేదలకు దక్కకుండా చేయటానికి భూయజమానులు ప్రయత్నం చేస్తున్నారు. వీటికి సంబంధించి లీగల్ వ్యవహారాలు కొన్ని ఉన్నాయి. భూసంస్కరణల హక్కు 9వ షెడ్యూల్‌లో చేర్చారు. అయినప్పటికీ భూస్వాములు కోర్టులకు వెళ్లారు. దానిపైన అప్పీలు అనే పేరుతో వెళ్లటం లేదు. ఎస్.ఎల్.పి. పేరుతో వెళ్లటంవలన 9, 10 సంవత్సరాలేకాకుండా 20 సంవత్సరాలపాటు కూడా కొన్నికొన్ని కేసులు హైకోర్టులో మగ్గుతున్నాయి. ఈ భూములకు సంబంధించిన విషయాలను విచారించటానికి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించటానికి, తీర్పులు వెల్లడించటానికి హైకోర్టులో స్పెషల్ బెంచ్ ఫర్ ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించాలి. ప్రభుత్వానికి ఇంత ఇది ఎందుకో అర్థంకావటంలేదు. ఇదేదో భూసంబంధ విషయాలన్నీ కమ్యూనిస్ట్‌లకే పట్టిందనే అపవాదు కాదు. మన సమాజం అభివృద్ధి చెందాలంటే కోటాను కోట్లలో ఉన్న పేదలకు భూమి వస్తే తప్ప సాధ్యం కాదు. వారి ఆదాయం, కొనుగోలు శక్తి పెరగాలి. అది జరగాలంటే వారి చేతుల్లో భూమి ఉండాలి. దీనిపై మనందరం ఆలోచించాలి. స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక లేఖ వ్రాశారు. ఇందులోని అంశాలను ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కనుక, రాజీవ్‌గాంధీగారు అదిచేశారు, ఇదిచేశారని చెబుతారు కనుక ఆయన మాటలను ఈ ప్రభుత్వం వింటుందో, లేదో చూడాలి. ఏప్రెల్ 28, 1987లో ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖ సారాంశం ఏమంటే, ''భూసంస్కరణలు, మిగులుభూమి పంపకం, ఈ రెండూ వ్యవసాయ ఉత్పాదకతను పెంచి పేదరిక నిర్మూలనకు తీసుకునే చర్యలను బలోపేతం చేయటంలో ముఖ్యమైనవి. ఈ విషయం మీరు గ్రహించాలి. అయినప్పటికీ వివిధ భూసంస్కరణ చర్యలను అమలుపరచడంలో పురోగతి ఆశించినంతగా జరగలేదు. స్పష్టంగా సంకల్పసిద్ధితో, కృతనిశ్చయంతో ఈ చర్యలను చేపట్టవలసిన అవసరం ఉన్నది. ఈమధ్యన రెవెన్యూ మంత్రుల సమావేశాలు జరిగాయి. దీంట్లో అనేక భూసంస్కరణల సమస్యలను చర్చించి నిర్ణయాలు కూడా చేశారు. అది దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రులు, ఆయా ప్రభుత్వాలు భూవివాదాల

పరిష్కారానికి పూనుకోవలసి ఉంటుంది'' అని స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు ముఖ్యమంత్రులందరికీ వ్రాశారు. ''మిగిలిపోయిన మధ్యస్థ కౌలు విధానాల అవశేషాలను నిర్మూలించాలి. కౌలుదారులందరినీ రికార్డ్‌లలో నమోదుచేయుట, వారిపై యాజమాన్య హక్కులను కల్పించుట'' అనేవి కూడా ముఖ్యమైన అంశాలుగా వారు ఆ రోజున ముఖ్యమంత్రులందరికీ చెప్పారు. మన రాష్ట్రంలో కౌలుదారుల సమస్య విస్తృతం అవుతున్నది. భూమిలేని పేద ప్రజలు, చిన్న చిన్న రైతులు కౌలు భూములను సాగుచేసుకుంటున్నారు. కౌలుచేసేవారిని రికార్డ్ చేయమంటే ప్రభుత్వం చేయటంలేదు. కనీసం వారికి గుర్తింపు కార్డులు ఇవ్వమంటే కూడా ఇవ్వటంలేదు. భూమిపై వారికి ఉన్న హక్కు ఏమిటో ఆలోచించాలి. భూసంస్కరణలలో భాగంగా కౌలుచేసుకునే పేదలను కౌలుదారులుగా రికార్డ్ చేయాలి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. అవి తప్పనిసరిగా చేయకపోతే పేదలు బాధపడి వ్యవసాయం సక్రమంగా చేయలేకపోయే పరిస్థితులు దాపురిస్తాయి. కౌలుదారుల సమస్యలను కూడా ఇందులో చూడాలి. గిరిజనుల భూముల వివాదం విషయం గురించి మనకు తెలుసు. 1/70 ఉంది. ఇది ఉన్నప్పటికీ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ప్రభుత్వం సంకల్పబలంతో కఠినంగా ఈ 1/70 అమలుచేయవలసి ఉన్నప్పటికీ ఆవిధంగా చేయటంలేదు. ఈ విషయం మనకు కనపడుతోంది.

భూపరిమితి చట్టాలకు సంబంధించి ఇప్పటికే స్వాధీనం చేసుకున్న మిగులు భూమి పంపిణీ సక్రమంగా జరగటంలేదు. పేదలకు, పేదలకు మధ్య తగాదా పెట్టటానికి, భూస్వాములు, ధనిక రైతులు ఇచ్చిన భూములను తిరిగి వారే ఆక్రమించుకుని వాటిని తమ అధీనంలోనే ఉంచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజ్యాంగంలోని 323 నిబంధన క్రింద ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటుచేసినట్లయితే ల్యాండ్ సీలింగ్ వివాదాలన్నీ పరిష్కారమవుతాయి. ఆవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. భూసంబంధ లబ్దిదారులకు ఫలవంతమైన రక్షణ కల్పించాలంటే అక్కడ శాంతిభద్రతల పరిస్థితి కూడా వస్తుంది. పేదలకు పంపిణీ చేసిన భూమి మీదకు వారు పోవాలంటే అంతకుముందు ఆ భూమిని ఇచ్చిన భూస్వాములు వారికి భూమి ఇవ్వమనే పరిస్థితికి వస్తున్నారు. ఆనాడు చట్టం వచ్చినప్పుడు ఇస్తామని చెప్పాముగాని ఇప్పుడు మాత్రం ఇవ్వమనే పరిస్థితికి వస్తున్నారు. పంపిణీ జరిగిన తరువాత కూడా, ట్రిబ్యునల్స్‌కు టాగ్ చేసిన తరువాత కూడా, 20 ఏళ్లు అయిన తరువాత కూడా భూస్వాములు హైకోర్ట్‌కు వెళ్లి భూములు పేదలకు దక్కకుండా తిరిగి తామే పొందాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈవిధమైన వైవిధ్యాలు వస్తున్నాయి. వీటన్నింటినీ విచారణ చేయటానికి ప్రత్యేక ట్రిబ్యునల్స్ వేయటం మంచిది. ఈ సమస్య తీవ్రతనుబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించాలి. ఇప్పటికే ఈ రకమైన బంజర్ల విషయం ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. మా వ్యవసాయ కార్మిక సంఘం తరపున రెవెన్యూ మంత్రిగారికి కూడా మెమొరాండం ఇచ్చాము. అందులో కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పాము. ప్రభుత్వ బంజర్లకు సంబంధించినవన్నీ ఆవిధంగా చేయాలి. వాటిని పంపిణీ చేయాలి. ఇదంతా చేయటానికి ఈ సీలింగ్ చట్టాల్లో మార్పులు తీసుకురావాలి. సీలింగ్ చట్టాల్లో మార్పులు తీసుకురాకుండా అదే జల్లెడ చట్టంగా ఉంటే ఆ రంధ్రాలద్వారా భూములన్నీ అన్యాక్రాంతమైపోతాయి. మరలా తిరిగి రావు. సుప్రీంకోర్టు ఈ విషయంలో ఆదేశాలను ఇచ్చింది. ఆ ఆదేశాల ప్రకారం సీలింగ్ చట్టానికి సవరణలు తీసుకురావాలి. సీలింగ్ చట్ట ప్రకారం భూములను మరలా రీక్లాసిఫై చేయాలి. భూములు ఇచ్చిన వారికి పూర్తిగా రక్షణ కల్పించాలి. భూములు పొందిన పేదలు ఎక్కడైతే భూస్వాములకు ఎదురొడ్డి నిలబడతారో అక్కడ వారికి రక్షణ కల్పించవలసిన అవసరం ఉన్నది. 1979లో పుచ్చలపల్లి సుందరయ్యగారు ఈ శాసనసభలో ఉన్నారు. గౌరవ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. భూసంస్కరణల చట్ట ప్రకారం అప్పటికే భూములన్నీ పంచేశామని వారు చెప్పారు. ఎక్కడ పంచారు, ఎవరికీ భూములు రాకపోతే మీరెక్కడ పంచారని వారిని అడిగాము. దొంగ లెక్కలతో దాచుకున్న భూములు ఉన్నాయి, బినామీ పేర్లతో ఉంచుకున్న భూములు ఉన్నాయి కాబట్టి వాటన్నింటినీ మేము బయటకు తీస్తామంటూ ఒక పెద్ద ఉద్యమాన్ని చేశాము. నెల్లూరు జిల్లాలోని రెండు మండలాల్లో పెద్దయెత్తున 144 సెక్షన్ పెట్టి నిర్బంధం కొనసాగించారు. పోలీసులు కాల్పులు జరిపారు. గాలింటి తిరుపాలు అనే ఒక వ్యక్తి చనిపోయారు. అంత చేస్తేగాని బినామీ మార్పిడులు జరిగాయనే విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగితే అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు మేము అడిగినట్లుగా విచారణ జరిపిస్తామని, ఎక్కడైనా సీలింగ్ డిక్లరేషన్ ప్రకారం సక్రమంగా ఇవ్వలేదనే అనుమానం వచ్చిన చోట్ల పౌరులుగాని, సంఘాలుగాని ఫిర్యాదుచేస్తే

వాటిపై విచారణలు చేయవచ్చునని, రీఎంక్వైరీ చేయవచ్చునని, ఎవరైనా ఆవిధంగా చేయకపోతే కలెక్టర్ దృష్టికి ఆ అంశం వస్తే సూమోటోగా వారు విచారణ జరిపించవచ్చునని ఆనాడు చెప్పారు. అది మూలపడిపోయింది. చట్టానికి సవరణలు తీసుకురావటం మూలనపడిపోయింది. రీక్లాసిఫికేషన్ విషయం మూలనపడిపోయింది. దీనిని చూస్తే భూసంస్కరణలపట్ల ప్రభుత్వానికి ఎటువంటి శ్రద్ధ లేదనిపిస్తోంది. రాజకీయ సంకల్పం లేదు. భూమిని పంచటం వారికి ఇష్టం లేదు. ఇప్పటిదాకా చదివిన పాఠం, అనుభవాలు మనకు ఆవిధంగా కనపడుతున్నాయి. ఇప్పటి ఆర్థిక , రాజకీయ పరిస్థితులలో ఈ విషయం ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది. ఇది గమనించండి.

ఒక ఉదాహరణ చెబుతాను. భూముల పంపిణీవల్ల గ్రామసీమల్లో కొనుగోలు శక్తి పెరగటానికి, మార్కెటింగ్ పెరగటానికి వీలుంటుంది. వెస్ట్ బెంగాల్‌లో వారు చేసిన పనే ఇది. వామపక్ష సంఘటన ఒక చట్టం చేసి చేయలేదు. అంతకు ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వమే సీలింగ్ చట్టం చేసింది. వారు సొరుగులో పెట్టి పోయారు. వీరు వచ్చి సొరుగులో ఉన్న దాని దుమ్ము దులిపి అమలుచేశారు. దాని ద్వారా 11 లక్షలమంది ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు పంపిణీ చేశారు. అంతేకాకుండా వారికి నీటి వసతి, ఎరువులు, విత్తనాలు సొసైటీలు పెట్టి అందచేశారు. దానివల్ల ఈ చారెడు భూమి నాది, దీనికి నేను యజమానిని, నేను కష్టపడి పనిచేసుకుంటే ఉత్పత్తి పెరుగుతుంది, నా ఇంటికి సరిపడా కూడు, గుడ్డ కొనుక్కోవటానికి వీలుంటుందనే ఆలోచన వారికి వచ్చింది. భూమి పంపిణీపట్ల ఇన్ని ఉదాహరణలు మనకు కన్పిస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంటోంది. భూ వివాదాలకు సంబంధించి ఈనాడు ప్రభుత్వ భూమి ఎంత మిగులుతుంది, ఏ రకమైన భూములు పంచవచ్చు, ఏ రకమైన భూములు పంచకూడదనేది విచారణ చేయటానికి ఒక కమిషన్ వేయటం మంచిది.

మ.12.30

ఆ విధంగా ఒక కమీషన్ వేయకపోయినట్లయితే ఈ భూ సంబంధ వ్యవహారాల్లో కేవలం రెవిన్యూ యంత్రాంగం మాత్రమే పేదలకు న్యాయం చేయజాలదనిమా అభిప్రాయం . కాబట్టి నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఈ భూములను పేదలకు, వ్యవసాయ కూలీలకు, వ్యవసాయ కార్మికులకు పంచగిలిగితేనే వారి జీవితాలు కొంత మలుపు తిరగడానికి, తద్వారా వారి జీవన స్థితిగతులు మెరుగుపడడానికి అవకాశముంటుందని తెలియజేస్తున్నాను. తప్పకుండా అటువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి రావలసిన అవసరముందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.ఇకపోతే ఈ భూమికి సంబంధించిన వ్యవహారం చాలా విస్తృతమైనది. భూసంబంధ వ్యవహారాల పరిధి ఎంతో పెద్ద సబ్జెక్టు కాబట్టి ఇలాంటి వ్యవహారాలను చూడడానికి,ఈ భూ సంబంధ విషయాలనుపరిశీలించడానికి గాని, పరిష్కరించడానికి గాని తప్పనిసరిగా ఒక భూసంబంధ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కూడా ఉండవలసిన అవసరముందని మా పార్టీ భావిస్తున్నది. కాబట్టి ప్రభుత్వం ఈ రెండు విషయాలను తప్పనిసరిగా ఆలోచించవలసిన అవసరముంది. ఇప్పటివరకు చాలా మంది గ్రామాల్లో కేవలం భూస్వాముల, ధనిక రైతుల మద్దతు వుంటే చాలు తమకు ఓట్లు వచ్చినట్లేనని భావించడం జరిగేది. వారి మద్దతుతో గ్రామంలోని పేద వర్గాల, వ్యవసాయ కార్మికుల, కూలీల ఓట్లు కూడా వచ్చి పడేవని అనుకుంటూ వుండేవారు. కాని ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.పేద వర్గం వారిలో ఇప్పుడు చైతన్యం వచ్చింది. ధనిక వర్గాలు, భూస్వాములు చెప్పినట్లు నడుచుకునే రోజులు పోయాయి. వారు చెప్పినట్లు వింటామని చెబుతూనే, ఓట్ల కోసం డబ్బులు పంచిన వారి వద్ద డబ్బులు తీసుకుంటూనే వారు వేయాలనుకున్న వారికే ఓట్లు వేస్తున్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కూడా ఆ విధంగానే గెలిచిందన్న మాట వాస్తవమని మనందరికీ తెలిసిందే. కాబట్టి ఈనాడు గ్రామీణ పేదలు యజమానుల, భూస్వాముల మాటలు నమ్మి మోసపోయే స్థితిలో లేరన్న సత్యాన్ని మనం గమనించాలి. ఈ రోజు గ్రామీణ పేదలు ఏమి ఆలోచిస్తున్నారంటే డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం రైతాంగ సంక్షేమ కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నది. చెయ్యనీ అందుకు మాకు సంతోషమే. కొన్నేళ్లుగా వరుస కరువులతో విలవిలలాడిపోతున్న వారి కోసం ఇలాంటి పనులు ఎన్నైనా చెయ్యవలసిందే. అయితే మాలాంటి పేదల సంక్షేమం గురించి కూడా ఈ ప్రభుత్వం

పట్టించుకోవాలి కదా అన్న మాట ఈ నాడు రాష్ట్రంలోని గ్రామీణ పేదవర్గం నుండి కూడా వినపడుతున్నది. రైతాంగానికి అనేక చర్యలతో వెసులుబాటు కల్పించినట్లే మా విషయంలో కూడా కీలకమైన భూముల పంపిణీ సమస్య గురించి ఆలోచించాలని ఈ ప్రభుత్వాన్ని వారు కోరుతున్న విషయం ప్రభుత్వం గమనించాలి. గతంలో రాష్ట్రంలో వున్నప్రభుత్వ బీడు భూములు కాని బంజరుభూములు కానిఅదేవిధంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సీలింగ్ భూములు కాని గ్రామీణ పేదలకు పంపిణీ చేయడుం జరిగింది. కాని అవి ఈనాడు వాస్తవంగా ఎంతమంది చేతుల్లో వున్నాయి. అవన్నీ కేవలం కాగితాల మీదనే పేదల పేరు మీద వున్నవి కాని అవిఇంకా అయా యజమానుల చేతుల్లోనే వున్నాయన్న విషయం అందరికీ తెలిసిందే. పట్టాలు తమ పేరు మీద వున్నప్పటికీ యజమానులు ఆ భూముల దగ్గరికి ఆ పేదలను రానివ్వటం లేదు. అవన్నీ ఇంకా అనర్హుల చేతుల్లోనే వున్నప్పటికి పట్టించుకునే నాథుడే లేక పేదలు పేదలుగానే వున్నారు. కాని ఆ భూములు మాత్రం ఆ స్వార్థపరశక్తుల చేతుల్లోనే భద్రంగా వున్నాయి. నిరుపేదల పేరు మీద వున్న భూములుఎంత మంది స్వార్థపర శక్తుల చేతుల్లో వున్నాయన్న లెక్కలు తీయాలి. ఆ లెక్కలు తీసి అలాంటి స్వార్థపర శక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవడబం ద్వారా ఆ భూములను అర్హులైన వాస్తవ హక్కుదారులకు అప్పగించాలనేవాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరముందని ఒక తీర్మానం ద్వారా ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నాము. అలాంటి భూముల వివరాలను తీయడానికి ప్రభుత్వం ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ఫలానా టైమ్ లోపల సర్వే చేయిస్తామని, ఫలానా టైమ్ లోపల వారికి భూముల పంపిణీ చేస్తామని ఈ విధంగా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ద్వారా గ్రామీణ పేదలందరికీ భూవసతి కల్పిస్తామన్న విశ్వాసాన్ని వారిలో ప్రభుత్వం కల్పించవలసిన అవసరముంది. ఎందుకంటే ఈనాడు గ్రామీణ పేదలుఒకరిమీద ఆధారపడకుండా వారికాళ్ల మీద వాళ్లు ఆధారపడి స్వయంకృషితోతమ బ్రతుకుతాము బ్రతకాలన్నఆత్మ విశ్వాసంతో వున్నారు. అందుకుగాను ప్రభుత్వం తమకు కొంత భూమిని కేటాయించినట్లయితే దాన్ని తాము స్వయంగా సాగులోకి తెచ్చుకొని బ్రతకాలన్న ఆశతో వున్నారు. ఈ నాడు గ్రామీణ పేదలు భూదాహంతో వున్నారు. వారి భూదాహాన్ని గుర్తించి ప్రభుత్వం తప్పకుండా వారికి భూమిని పంచే కార్యక్రమం చేసట్టవలసిన అవసరముంది. కాబట్టి గ్రామీణ పేదలకు సంబంధించిభూ వ్యవహారాల పరిష్కారం విషయంలో ప్రభుత్వం ఒక కమీషన్ను అదేవిధంగా ఒక ప్రత్యేక మంత్రిత్వ ఆశాఖను ఏర్పాటు చేయవలసిన అవసరముందని కోరుతూ మేము ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సభలోని అన్ని పార్టీల వారుబలపరచి ఆమోదింపచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్ః ప్రభుత్వం తరఫున వచ్చే శుక్రవారం ఈ తీర్మానంపై జవాబు వుంటుందండీ. ఇప్పుడు 304 తీసుకుందాము.
Now, 304-To raise the matter regarding irregularities and misappropriation in implementation of Weaker Sections Housing Scheme.

శ్రీ పి. రామయ్యః అధ్యక్షా, ప్రభుత్వం తరఫున దీనిపై జవాబు చెప్పమనండి.

చైర్మన్ః లేదండీ! ప్రభుత్వం ఏమంటున్నదంటే ఇది భూసంబంధ వ్యవహారాలకు సంబంధించిన అంశం కాబట్టి దీనిపై డీటెయిల్డ్గా చెప్పవలసివుంటుంది. అంత డీటెయిల్డ్గా చెప్పడానికి ఇప్పుడు సమయం సరిపోదు. కావున వచ్చే శుక్రవారం సమాధానం చెబుతామంటున్నారు.

శ్రీ పి. రామయ్యః ఇప్పుడే జవాబు చెప్పమనండి అధ్యక్షా, కావాలంటే ఎవరైనా సభ్యులు దీనిపై మాట్లాడిన తరువాత ఈ రోజే ప్రభుత్వాన్ని రిప్లై ఇవ్వమనండి సార్.

చైర్మన్‌ః ఇప్పుడు సమయం తక్కువగా వుందండీ. పైగా మీకు సరిపడే సమాధానం ప్రభుత్వం వైపు నుంచి రాకపోతే మీరు సంతృప్తి పడరు కదా! అందువల్ల వచ్చే శుక్రవారం దీనిపై ప్రభుత్వం డీటెయిల్డ్‌గా సమాధానమిస్తుంది. ఇప్పుడు 304 తీసుకుందాము.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## బలహీనవర్గాల ఇళ్ల నిర్మాణ పథకములో జరిగిన అవినీతి అక్రమాల గురించి

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యంగా ఈ హౌసింగ్ ప్రోగ్రామ్ పేద ప్రజలకు సంబంధించిన ప్రోగ్రామ్. బిలో పావర్టీ లైన్‌లో ఉన్నవారికి, గృహాలు లేని వారికి గుడిసెలలో నివాసం ఉండేవారికి ఉద్దేశించిన ఈ పథకాన్ని ఏ విధంగా ఒక పథకం ప్రకారం తమ పార్టీ వారికి డబ్బు సంపాదించుకొనడానికి, వారి స్వంత పార్టీ వారికి మాత్రమే ఇచ్చే పద్ధతిలో గత ప్రభుత్వం దీనిని కన్వర్ట్ చేయడం జరిగింది. ఈ పథకం అమలులో ముఖ్యంగా రెండు మూడు విషయాలు గమనించవలసిన అవసరం ఉంది. ఈ పథకంలో జరిగిన మిస్ అప్రాప్రియేషన్‌కి సంబంధించి చెప్పాలంటే ముఖ్యంగా ఐడెంటిఫికేషన్ ఆఫ్ బెనిఫిషరీస్ విషయంలో పొరపాట్లు చేయడం జరిగింది. ఒకే వ్యక్తికి బినామీ పేర్లతో రెండు మూడు ఇళ్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా చాలా చోట్ల ముఖ్యంగా ఈ పథకంలో 50 శాతం ఎస్.సి, ఎస్.టిలకు ఇవ్వాలనే నిబంధనలు ఉన్నప్పటికీ దానిని సడలించి బి.సిలకు మరియు ఎస్.సి, ఎస్.టిలకు ఇవ్వడం జరిగింది. ఈ పథకంలో మిస్ అప్రాప్రియేషన్ గురించి మినిస్టరు గారిచ్చిన వివరాలను చూసినట్లయితే రాష్ట్రం అంతా కలిసి ఒక కోటి ముప్పై అయిదు లక్షల పందొమ్మిది వేల ఎనభై అయిదు రూపాయల దుర్వినియోగం మాత్రమే జరిగిందని దానిని రికవరీ చేయడం కోసం పెట్టామని చెప్పడం జరిగింది.

మ 12.40

ఇది పూర్తిగా సత్య దూరమైన సమాచారం . ఎందుకంటే చిత్తూరు జిల్లా కలెక్టర్ గారే అక్కడ జరిగినటువంటి ఒక డిడి ఆర్‌సి మీటింగులో రిపోర్టు ఇవ్వడం జరిగింది. కేవలం తొమ్మిది ఎంక్వైరీస్ చేస్తే రూ. 1,82,69,000 ల మేరకు మిస్సాప్రోప్రి యేషన్ అక్కడ జరిగినట్లు, చిత్తూరు జిల్లాలో ఇంకా 24 ఎంక్వైరీస్‌కు సంబంధించి రిపోర్టులు రావలసి వుందని ఆనాడు చెప్పడం జరిగింది. 9 ఎంక్వైరీస్‌కు సంబంధించిన ఆ రిపోర్టులో ఏమి చెప్పారంటే, 42వేల బస్తాల సిమెంట్ 56వేల కేజీల స్టీల్, క్యాష్ కాంపోనెంట్ రూ. 22 లక్షలు మిస్సాప్రోప్రియేషన్ జరిగిందని చెప్పారు. ఆ 24 ఎంక్వైరీస్‌లో ఈ తొమ్మిది ఎంక్వైరీలు గాకుండా మిగిలినవి ఏవైతే వున్నాయో వాటి వ్యాల్యూ ఎంత? మాకు తెలిసిన దాని ప్రకారం కేవలం చిత్తూరు జిల్లాలో రూ. 2.5కోట్ల నుంచి రూ. 3 కోట్ల వ్యాల్యూకు సంబంధించి ఎంక్వైరీ జరిగింది. ఈ రిపోర్టులో చాలా స్పష్టంగా మండల్‌వైజ్‌గా, కాలనీవైజ్‌గా చెప్పారు. కాలనీస్‌లో ఎన్ని హౌసెస్‌కు సంబంధించి మిస్సాప్రోప్రియేషన్ జరిగిందో కూడా చెప్పారు. జిల్లాలో 22 మండలాలలో మాత్రమే ఎంక్వైరీ చేయడం జరిగింది. ఎంక్వైరీ చేసిన ఈ 22 మండలాల్లో అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నియోజకవర్గంలో గల ఒక్క మండలం కూడా లేదు. నేను మంత్రిగారిని ఖచ్చితంగా కోరుతున్నాను, ఏవైతే 24 ఎంక్వైరీస్ చేస్తున్నారో వాటితోబాటు కుప్పం నియోజకవర్గంలో కూడా ఎంక్వైరీ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, కుప్పం నియోజకవ ర్గంలోనే అన్నింటికంటె ఎక్కువగా మిస్సాప్రోప్రియేషన్ ఆరోజు జరిగింది. ఈ మిస్సాప్రోప్రియేషన్ అన్నది ఒక పథకం ప్రకారం జరిగింది. 1999 ఎలక్షన్స్, అదే విధంగా మొన్న జరిగిన ఎలక్షన్స్ ముందు ఓటర్లను ప్రభావితం చేయాలనే ఉద్దేశ్యంతో ఆవి ధంగా చేశారు. కేవలం ఈ చిత్తూరు జిల్లాలోనే రూ. 2.50 కోట్లకు పైన మిస్సాప్రోప్రియేషన్ జరిగితే ఇక ఈ రాష్ట్రంలో అది ఎంత వున్నదన్న విషయాన్ని ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఏదైతే సెకండ్ రిపోర్టు ఇచ్చారో దాంట్లో 190 ఎంక్వైరీస్

పెండింగులో వున్నాయని, 297 మంది హౌసింగ్ అఫీషియల్స్ మీద కేసులు పెండింగులో వున్నాయని చెప్పారు. ఏవైతే ఎంక్వైరీస్ పెండింగులో వున్నాయో వాటి విలువ ఎంత? వాటిని ఏవిధంగా జరుపుతున్నారు? ఈ హౌస్‌లో కూడా చర్చకు వచ్చింది, ఒక్క శ్రీకాళహస్తి మండలంలోనే కోట్ల రూపాయలు మిస్‌ప్రోప్రియేషన్ అయిందని చెప్పడం జరిగింది. రూ. 1.82 కోట్ల మిస్‌ప్రోప్రి యేషన్ జరిగితే రూ. 2.87 లక్షలు రికవరీ చేశామని అన్నారు. మొత్తం ఎంతమేరకు ఈవిధంగా ప్రభుత్వధనం దుర్వినియోగం అయింది? వాటి మీద ఏమేమి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. ఏవైతే చర్యలు తీసుకుంటున్నామని అంటున్నారో ఆ చర్యలు కేవలం హౌసింగ్ అధికారుల మీదే తీసుకుంటున్నారు. ఎవరైతే ఒక్కరే నాలుగైదు ఇళ్లు కట్టుకున్నారో వారి నుంచి రికవరీ చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు. ఎంక్వైరీస్ అన్నవి పూర్తిగా అధికారుల మీదే తప్ప ఎవరైతే ineligible beneficiaries వున్నారో, ఎవరైతే ప్రభుత్వ ధనంతో పెద్ద పెద్ద మేడలు కట్టుకున్నారో అటువంటి వారి నుంచి ఏవిధంగా మీరు రికవరీ చేస్తున్నారు? మాకు తెలిసిన సమాచారం ప్రకారం ఈ పెండింగ్ ఎంక్వైరీస్ వ్యాల్యూ రూ. 12 కోట్ల పైనే వుందని చెబుతున్నారు. ఇది వాస్తవం . It is only a tip of iceberg. కొన్ని జిల్లాలలోనే నోటీసు వచ్చిన వాటిని ఎంక్వైరీ చేస్తే ఇంత పెద్ద మొత్తంలో ఎమౌంట్ ఇన్వాల్వ్ అయిందని చెబుతున్నారు, ఇక పూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంక్వైరీ చేస్తే అది నూర్ల కోట్ల రూపాయల మిస్‌ప్రోప్రియేషన్ జరిగినట్లు తెలుస్తుంది. అధ్యక్షా, ఈ గృహ నిర్మాణ పథకం పేద ప్రజలకు సంబంధించిన విషయం . Below Poverty line వారికి ఇవ్వవలసిన ఇళ్లు కేవలం వాళ్ల కేడర్‌ను సంతోషపరిచే విధంగా చేయడం జరిగింది. దీన్ని ఏవిధంగా రెక్టిఫై చేస్తారు, ఈ ఎమౌంటును ఏవిధంగా రికవరీ చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, నాకు కొంత ఎక్కువ సమయం ఇవ్వాలి. బలహీన వర్గాల ఇళ్ల గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ వాళ్లకు లేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

నేను చెప్పేది ముందు వినండి, తర్వాత మీ ఇష్టం వచ్చింది మాట్లాడవచ్చు . మీకు అవకాశం వుంటుంది కదా. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో బలహీన వర్గాలకు గృహ సముదాయం అన్నది తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఈ రాష్ట్రంలో పక్కా గృహాల నిర్మాణం చేపట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఈరాష్ట్రంలో 1983-89 వరకు ఎన్.టి. రామారావుగారి హయాంలోగాని, ఆ తర్వాత చంద్రబాబు నాయుడిగారి హయాంలో గాని రాష్ట్రంలో 33,59,467 పక్కా గృహాలు నిర్మించడం జరిగింది. ఒకసారి మీరందరూ ఆలోచన చేయాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ఈ రాష్ట్రంలో హౌసింగ్ కార్యక్రమం మొదలైన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ఇళ్లు 8,13,956 మాత్రమే . దానికే వీళ్లు గొప్పలు చెబుతున్నారు. రూ. 400 లతో 51వేల పూరి పాకలు కట్టిన విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దేశం మొత్తం మీద బలహీన వర్గాలకు గృహ సముదాయ కల్పనలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో వున్న విషయాన్ని గౌరవ సభ్యులు ఒకసారి గమనించాలి. గత 9 సంవత్సరాలలో నారా చంద్రబాబు నాయుడిగారి ఆధ్వర్యంలో , తెలుగుదేశం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో 26,41,000 ఇళ్లు ఈ రాష్ట్రంలో వివిధ వర్గాలకు కేటాయించడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

చంద్రబాబు నాయుడిగారి ఆధ్వర్యంలో, 9 సంవత్సరాల కాలంలో 26,41,000 ఇళ్లు ఎస్‌సి, ఎస్‌టిలకు గాని, మైనారిటీస్‌కు గాని, బలహీన వర్గాలకు గాని ఈ రాష్ట్రంలో నిర్మించి ఇవ్వడం జరిగింది. ఈరోజు భారతదేశంలో వంద ఇళ్లు కడితే అందులో నలభై ఇళ్లు మన రాష్ట్రంలో నిర్మించడం జరిగింది. ఇది కూడా సభ్యులు ఒకసారి గమనంలోకి తీసుకోవాలి. మీకందరికీ తెలుసు, గత

శాసనసభలో మనమందరమూ కూడా బలహీన వర్గాలకు ఇస్తున్నటువంటి రూ. 17500 లతో పేద వాడు ఇళ్లు కట్టుకోలేని పరి స్థితి వుందని చెప్పి దాన్ని చంద్రబాబు నాయుడిగారి దృష్టిలో పెడితే, వెంటనే ఆయన దాన్ని రూ. 22500 లకు పెంచారు.
మ.12.50

మనం చంద్రబాబుగారి దృష్టికి తీసుకువెళితే వెంటనే దానిని రు.22,500 లకు పెంచారు. ఈ రోజు మీరు అధికారంలోకి వచ్చారు. నిజమైన పేదవాడు, పూర్తిగా డబ్బు లేనివాడు రు.22,500 లకు ఇప్పుడు ఎలా ఇల్లు కట్టుకోగలడు? నిజమైన పేదవాడు ఇల్లు కట్టుకోవాలంటే వారికి ఈ కార్యక్రమం అందాలంటే ఈ డబ్బును పెంచవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. గత సంవత్సరం మేము సుమారుగా 8,50,000 ఇళ్లు కట్టాము. మనం మంజూరు ...............

(అంతరాయం)

ఈ రోజు సభ్యులు ఒక విషయం తెలుసుకోవాలి. రాష్ట్రంలో 294 నియోజక వర్గాలున్నాయి. రాష్ట్రంలో 8,50,000 ఇళ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తే, ఎక్కడో ఒక చోట అవతవకలు జరిగాయని, ఈ రకంగా మాట్లాడడం భావ్యం కాదు. ఎంక్వైరీ చేయండి. అధికారం మీ దగ్గర ఉంది. ............

(అంతరాయం)

మాట్లాడమంటే మాట్లాడతాను. నన్ను డిస్ట్రబ్ చేస్తే నేను మాట్లాడను కూర్చుంటాను.

(అంతరాయం)

శ్రీ పి.శశిధర్ రెడ్డి(మెదక్)ః వాస్తవాలు మాట్లాడితే మేము ఏమి అనము. సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇళ్లు కట్టకుండా బిల్లు పెట్టారు. నిజమైన పేదలకు ఇళ్లు రాలేదు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు కాబట్టి అడుగుతున్నాము. నిరుపేదలకు , ఇళ్లు లేని వారికి ఇళ్లు కేటాయించినట్లయితే మేము అనము. ఇది హర్షదాయకం కాదు. వారి పార్టీ కార్యకర్తలకు ఇచ్చారు.

ఛైర్మన్ః మీరు మాట్లాడితే రికార్డులలోకి వెళ్లదు. కూర్చోండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ కె.అచ్చన్నాయుడుః మన రాష్ట్ర పనితీరుకు సంబంధించి అవార్డు కూడా ఇవ్వడం జరిగింది. అందులో గత సంవత్సరం వివిధ పార్టీల క్రింద 8,39,000 ఇళ్లు మంజూరు చేస్తే, 3,75,000 ఇళ్లు పూర్తి చేయడం జరిగింది. 1979వ సంవత్సరంలో మన రాష్ట్రంలో గృహ నిర్మాణ సంస్థ ఏర్పడినప్పటి నుండి ఈ రోజు వరకు 43 లక్షల ఇళ్లు మన రాష్ట్రంలో కట్టిస్తే , వాటిలో 26,41,000 ఇళ్లు తొమ్మిది సంవత్సరాలలో చంద్రబాబుగారి ఆధ్వర్యంలో ఇళ్లు కట్టడం జరిగింది. ఈ రోజు ఇళ్ల మంజూరు గురించి, దానిలో జరిగిన అవకతవకల గురించి మీరు మాట్లాడుతున్నారు.

ఛైర్మన్ః ఎవరు ఏమి మాట్లాడినా ప్రజలకు తెలుసు కదా మీరు కూర్చోవాలి. అవకాశం ఇస్తే మాట్లాడాలి. లేకపోతే కూర్చోవాలి.

(అంతరాయం)

శ్రీ కె.అచ్చన్నాయుడుః 8,39,000 ఇళ్లు మంజూరు చేస్తే 3,75,000 ఇళ్లు పూర్తి చేయడం జరిగింది. సోదరుడు కిరణ్ కుమార్ రెడ్డిగారు మాట్లాడుతూ ఇళ్ల మంజూరు విషయంలో ఇల్లు ఉన్న వారికి ఇల్లు ఇచ్చామని, కొంతమంది డబ్బులు తీసుకొని ఇళ్లు మంజూరు చేశారని ఒక ఆరోపణ చేశారు. ఇళ్ల మంజూరు ఎమ్ఎల్ఏలకు ఇచ్చింది ఎవరు? 1989-94 మధ్య కాలంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇళ్లు ఇచ్చే అవకాశం శాసనసభ్యులకు ఉండాలని ఒక జిఒ తెచ్చారు. అన్నీ చెబుతాను వినండి. లేదంటే మీరు మాట్లాడండి. బాడ్, బాడ్.

(అంతరాయం)

ఆ జిఒ తెచ్చింది కాంగ్రెసు ప్రభుత్వమేనని గుర్తు పెట్టుకోవాలి. ఈ రోజు చాలా విషయాలలో కిరణ్ కుమార్ రెడ్డిగారు అవకతవకలు జరిగాయని అన్నారు. 294 నియోజక వర్గాలలో తొమ్మిది లక్షల ఇళ్లు కేటాయిస్తున్నాము. నిన్న ఒక జిఒ ఇచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఇళ్లు మంజూరు చేసిందనే ఒకే ఒక ఉద్దేశ్యముతో మీరు 2,26,000 ఇళ్లు రద్దు చేస్తూ జిఒ ఇష్యూ చేశారు. ఆ నెపంతో రద్దు చేయడం భావ్యం కాదు. ఈ రోజు అవకతవకలు జరిగాయని అంటున్నారు. ప్రభుత్వం మీది. ఎంక్వైరీ వేయండి. ఫైనాన్సు మినిస్టరుగారు వచ్చారు. కలెక్టర్స్ కాన్ఫరెన్స్ టివిలో చూశాను. వారు ఆ ఇళ్లు రద్దు కావని అన్నారు. కొత్తగా లబ్దిదారులకు ఇచ్చారు. 12.7.04న జి.ఒ.ఆర్‌టి నెం .157 ప్రకారం 2,26,000 ఇళ్లు రద్దు చేశారు. కోపం ఉంటే మా మీద తీర్చుకోండి. 2,26,000 ఇళ్లు కేటాయించబడిన వారు పూరి గుడిసెలో ఉంటూ ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ప్రభుత్వం వైపు చూస్తున్నారు. మేము ఏ పార్టీ వాళ్లము కాదు, మాకు ప్రభుత్వం మంజూరు చేసింది, ఈ రోజు కొత్తగా వచ్చిన ప్రభుత్వం జిఒ ప్రకారం ఇళ్లను రద్దు చేసిందని వారు బాధ పడుతున్నారు. మే 14 వతేదిన వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ జిఒలో 15 వతేది లోపు ఎవరైతే ఇల్లు కట్టుకోలేదో ఆ ఇళ్లను రద్దు చేశామని, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న శాసనసభ్యులు మంజూరు చేశారనే నెపంతో ఇంతమంది ఇళ్లను రద్దు చేయడం భావ్యం కాదు.

మ.1.00

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, అచ్చన్నాయుడుగారు ఒక మాట అన్నారు. రద్దు కావని చెప్పారు, దానికి విరుద్దంగా రద్దు చేశారనే మాట . నేను చెప్పిన మాట టివిలో ఎలా విన్నారో తెలియదు. చాలా స్పష్టంగా చెప్పాను. అంతకుముందు ప్రారంభమై ఏ స్టేజిలో ఉన్నా త్వరగా పూర్తి చేయాలన్నాము. స్టార్ట్ కాకుండా ఉన్న వాటిని ఆపు చేయండి. ఎందుకంటే ఇంతకు ముందు గవర్నమెంట్‌లోకి రాగానే 1995లో తెలుగుదేశం పార్టీ వారు ఈ విధంగానే క్యాన్సిల్ చేశారు. మీరు ఎలా చేశారో, మేము అదే విధంగా చేశాము. గతంలో మా గవర్నమెంట్‌లో ఉండి అలాట్‌మెంట్ చేసిన వాటిని ప్రభుత్వం మారగానే స్టార్ట్ కాని వాటిని ఆపివేయమన్నారు. ఇప్పుడు కూడా ఆపడం అంటే వారు ఇచ్చిన జాబితాలో స్టార్ట్ కాని వాటిని ఆపమని చెప్పాము. మొదలు పెట్టిన వాటిని రద్దు చేయడం లేదు. అర్హులైన పేద వారికి జాగ్రత్తగా చూచి ఇస్తాము తప్ప మొత్తం రద్దు చేస్తామని చెప్పడం లేదు. వంద ఇళ్లు కట్టుకుంటుంటే ఆపితే రద్దు. వంద ఇళ్లు కట్టకుండా మొదలు పెట్టని వాటిని జాగ్రత్తగా చూసి, మా క్రయిటేరియా ప్రకారం అర్హులైన వారికి ఇస్తామని, ఆ విధంగా కట్టుబడి ఉన్నాము తప్ప కోపం లేదు.

(అంతరాయం)

శ్రీ కె.అచ్చన్నాయుడుః ఒకసారి దీని మీద ప్రభుత్వం సానుకూలంగా స్పందించవలసిన అవసరం ఉంది. దీనికి సంబందించి మనం ఫీల్డ్‌లోనికి వెళ్లవలసిన అవసరం ఉంది. ఎవరు ప్రారంభించ లేదో వారి ఇళ్లు రద్దు చేశారని అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం మీద కోపంతో 2,26,000 ఇళ్లను రద్దు చేస్తే, వారంతా ఎండకు ఎండుతూ ఉన్నారు. వర్షా కాలం వచ్చింది. వారికి ఉన్న పూరి గుడిసె తీసి వేసి పునాది వేశారు. మీకు ఏమైనా అనుమానం ఉంటే, ప్రారంభం కాలేదంటే ఒక కమిటీ వేయండి. ఆ కమిటీని జిల్లా జిల్లాకు పంపించండి. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వండి. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెసు శాసన సభ్యులు, తెలుగుదేశం శాసన సభ్యులు మంజూరు చేసినవి అని చూడకుండా ఇళ్లు ఉన్న వారికి ఇచ్చినట్లయితే క్యాన్సిల్ చేయండి. ముఖ్యమంత్రిగారున్నారు , వారికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. మీరు ఆలోచన చేయండి. ఎంక్వైరీ చేయండి. పునాది తీసుకొని వర్షాలతో బాధ పడుతున్నారు. వారికి ఇవ్వండి. మేము తప్పు చేస్తే మా నియోజక వర్గంలో ఎవరికైనా ఇల్లు ఉన్న వారికి ఇల్లు కేటాయించినట్లయితే నిర్దాక్షిణ్యంగా రద్దు చేయండి. దీని గురించి ఆలోచన చేయమని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు మొన్న పల్లెబాట కార్యక్రమంలో వెస్ట్ గోదావరి జిల్లాకు వచ్చినప్పుడు 8 లక్షల ఇళ్లు కేటాయించామని అన్నారు. మీరు బడ్జెట్‌లో పెట్టింది 6 లక్షల ఇళ్లు మాత్రమే. మేము మంజూరు చేసిన ఇళ్లలో మూడు లక్షలు ఇళ్లు క్యాన్సిల్ చేసినవి మరియు మూడు లక్షలు ఇళ్లు కలుపుతూ ఆరు లక్షల ఇళ్లు అనడం భావ్యం కాదు. ఇది ఒక మంచి కార్యక్రమం . అవకతవకలు జరగలేదు అని అనడం లేదు. 294 నియోజక వర్గాలలో ఎక్కడో ఒక చోట జరిగితే , దానిని దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా చేయడం భావ్యం కాదు. ఎన్నికల ముందు ఈ కార్యక్రమాన్ని ఒకె చేశాము. పేద వారి గురించి ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఇళ్ల కేటాయింపుకు సంబందించి శాసనసభ్యులకు ఇవ్వడం వల్ల తప్పు జరుగుతుందని అనుకుంటే హౌసింగ్ కార్యక్రమాన్ని లోకల్ బాడీస్‌కు ఇస్తే బాగుంటుంది. అందరూ చాలా సందర్భాలలో లోకల్ బాడీస్‌కు ఇస్తే బాగుంటుందన్నారు. ఆ విధంగా ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని, మీరు కూడా ఆలోచన చేయమని కోరుతున్నాను. మళ్లీ మళ్లీ కోరుతున్నాను.

(అంతరాయం)

ఒకవేళ శాసన సభ్యులకు సంబంధం లేకుండా స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వాలని మాట్లాడుతున్నాము. స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేశామని అంటున్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని లోకల్ బాడీస్‌కు ఇవ్వాలని కోరుతున్నాను. మళ్లీ, మళ్లీ, మళ్లీ మూడు సార్లు చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు మేము ఇచ్చామనే నెపంతో ఈ విధంగా చేయడం భావ్యం కాదు. గ్రామాలలోకి వెళితే చాలా బాధగా ఉంది మేము ఇళ్లు పూర్తిగా లేని వారికి ఇచ్చాము. వారు వర్షా కాలంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి పంపించండి. అర్హులైన వారికి మంజూరు చేశామో లేదో పరిశీలించండి. ముఖ్యమంత్రిగారు దీనిపై దృష్టి సారించాలి. నిజమైన పేదవాడి గురించి మాట్లాడుతున్నాము. నిజమైన పేదవాడు ఇల్లు కట్టుకోవాలంటే రు.22, 500లు సరిపోవు. పూర్తిగా ఏమి లేనివాడు ఇల్లు కట్టుకోవాలంటే ఈ డబ్బు సరిపోదు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఈ డబ్బును పెంచవలసిన అవసరం ఉందని, ఆ విధంగా పేద వాడిని ఆదుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రంలో పేద వారికి ఇళ్లు ఉండవలసిన అవసరం ఉంది. లోకల్ బాడీస్‌కు ఇచ్చి, మానిటరింగ్ చేసి, నిజమైన అర్హులైన వారికి ఇచ్చే కృషి చేద్దామని ఆ విధంగా ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. క్యాన్సిల్ చేసిన వాటిపై కమిటీ వేయండి.

మ.1.10

అధ్యక్షా, ఈ క్యాన్సిల్ చేసే ఇళ్లపై మీరు పునరాలోచించండి, కమిటిలు వేయండి మీరు బేషజాలకుపోనవసరం లేదు. మేము ఎప్పుడు రాజకీయాలు మాట్లాడడం లేదు. మీకు అప్పచెబుతున్నాము. పేద వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు, వారికి ఇవ్వకపోతే ఇంత బాధపడుతున్నాము అంటే గ్రామాల్లో ఇబ్బందులు ఉన్నాయి, ప్రజలు బాధపడుతున్నారు. ఈ ప్రభుత్వం

ఇచ్చిన జిఓను రద్దు చేస్తూ ఎబియస్సులో పెడుతూ కమిటి వేసి గ్రామాలకు పంపించి నిజమైన పేద వాళ్లకు ఇళ్లు మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.దేముడు(చింతపల్లి): అధ్యక్షా, కాంగ్రేస్ ప్రభుత్వం , తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఇళ్లు ఇచ్చారు. నేను ఇవ్వలేదని అనను. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు ఇవ్వాలి. ఆ నిబంధనల ప్రకారం ఇచ్చిందా? లేదా? ఎవరికి ఇచ్చింది అన్నది మనకు కావాలి. ఇళ్లు ఎన్ని కేటాయించింది ముఖ్యంకాదు. ఈ భూమి మీద ఎన్ని ఇళ్లు కట్టారు, ఎవరికి ఇచ్చారు అన్నది ముఖ్యం . తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల నిబంధనల ప్రకారం ఇళ్ల కేటాయింపు ఆపు చేశారు, కొన్ని ఇళ్లు ఎన్నికలు అయిపోయిన తరువాత వెంటనే శాసన సభ జరుగుతుందని తెలిసి కూడా అర్హులైన వారికి కాకుండా అర్హులు కాని వారికి నా నియోజకవర్గంలో ఇచ్చారు. మైదాన ప్రాంతాల్లో ఎస్.సి., ఎస్.టి.లకు కోటా ప్రకారం ఇవ్వకుండా డైరక్టుగా వేరేవేరే వాళ్లకు ఇచ్చారు. ఒక్కొరికి 2,3 ఇళ్లు కూడా ఇచ్చారు. శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చిన ఇళ్లు ఇప్పుడు పడిపోయి సిధిలావస్థలో ఉన్నాయి. వర్షం వస్తే ఆ ఇళ్లల్లోని వారు ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి ఉన్నది. అలాంటి పరిస్థితులలో నిబంధనల ప్రకారం ఇళ్లు ఇవ్వకుండా నిబంధనలు దాటి ఇచ్చారు. దీని మీద ప్రభుత్వం ఎంక్వైరీ చేయించాలని నేను కోరుతున్నాను. బలహీనవర్గాలకు మామూలు కోటాలో ఇళ్లు ఇస్తే మాత్రం పూర్తి న్యాయం జరగదు, స్పెషల్ కోట క్రింద ఇళ్లు కేటాయిస్తేనే న్యాయం జరుగుతుందని నేను అనుకుంటున్నాను. ఇప్పటి దాకా పార్టీల పరంగానే ఇళ్లు ఇచ్చారు తప్ప నిజమైన పేదవాడిని ఐడింటిటి చేసి మాత్రం ఇవ్వలేదు, నూటికి కొద్ది మందికి మాత్రమే ఇస్తున్నారు తప్ప, ఎక్కువ టోటల్ కూడా పార్టీల పరంగా ఇచ్చుకున్నారు తప్ప పార్టీ రహితంగా మాత్రం ఇవ్వలేదు. కమ్యునిష్టు పార్టీ వాళ్లం కరెక్టుగా ఇస్తాము. మేము గతంలో తెలుగుదేశం పార్టీకి మిత్ర పక్షంగా ఉన్నాము అప్పుడు కూడా మేము నిబంధనల ప్రకారం ఇచ్చామే తప్ప నిబంధనలకు వ్యతిరేకంగా ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదు. బలహీనవర్గాలకు అన్యాయం జరిగిందని మీ అందరికి తెలుసు, ఈ అన్యాన్ని అరికట్టడానికి హౌస్ కమిటి వేసి దీనిని సరిచేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఏజన్సీ ప్రాంతాల్లో సెమీ పర్మినెంటు హౌసెస్ కూడా ఇవ్వాలని చెప్పి తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, అనేకమంది బలహీనవర్గాల వారికి ఆర్థికంగా వెనుకబడిన వారికి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డు వారికి, ఐఎవై, రకరక పథకాల క్రింద ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతున్నది. గత ప్రభుత్వంలో 1999 నుంచి 2003వరకు బలహీనవర్గాలకు ఎన్ని ఇళ్లు మంజూరు చేశారు? ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనా ఎలాట్మెంటు చేయడంలోనే మొదటి అవకతవకలు జరిగింది. డిడిఆర్సి, ద్వారా కాని ఎంఎల్ఎల ద్వారా కాని ఇళ్లు కేటాయింపులు జరగాలని ఒక పద్ధతి ప్రభుత్వం పెట్టింది, అదే కొనసాగుతుంది. అటువంటి నేపద్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల ద్వారా కాకుండా తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్నికల్లో నిలబడి ఓడిపోయిన వారిని నియోజకవర్గం ఇన్చార్జీగాపెట్టి వాళ్లకి ఇళ్లు ఎలాట్మెంటు ఇచ్చే పద్ధతి ఒకటి అమలలో ఉండేది. ఆ పద్ధతి ద్వారా ఎన్ని ఇళ్లు మంజూరు చేశారు? 4 సంవత్సరాలలో అవి అన్నీ నిజంగా అర్హులైన వారికి ఇచ్చారా? 14-11-2003 నాడు అసెంబ్లీ రద్దు అయిన తరువాత అపధర్మ ప్రభుత్వంలో ఎన్ని ఇళ్లు బలహీన వర్గాల వారికి మంజూరు చేశారు. నిర్ణయాత్మకమైన నిర్ణయాలు తీసుకొనే అధికారం అపదర్మ ప్రభుత్వానికి ఉందా? ఇళ్లు ఏ విధంగా కేటాయింపులు చేశారు. ఎంత డబ్బు దుర్వినియోగం అయినది. ప్రభుత్వం ఇచ్చిన నోట్లో వివిధ స్థాయిలలో అధికారుల మీద చర్య తీసుకున్నామని కూడా ఇచ్చారు. కొన్ని వెలుగులోకి రాకుండా ఉంటే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. నిరుపేదలకు, దరిద్రులకు ఇచ్చే ఇళ్లను ఒక్కొక్క ఇంటికి వెయ్యి, 2 వేల రూపాయల వరకు అమ్ముకొని ఆ విధంగా ఎలాట్మెంటు ఇచ్చారు. ఎన్ని ఇళ్లు ఆ విధంగా జరిగాయి, ఇచ్చిన ఇళ్లను రద్దు చేయడం, సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవడం, ప్రభుత్వానికి రావలసిన డబ్బు రాబట్టడం చేపట్టాలి. ఆ విధంగా చేసినప్పుడే నిజంగా అర్హులైన వారికి సహాయం చేసిన వాళ్లం అవుతాము, ఆ వివరాలు చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, 1979లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడమయింది. మన రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలలో లక్షలాదిమంది దారిద్ర్యరేఖకు దిగువున వున్నారు. వారు ఉండడానికి కనీసం మంచి గృహవసతి లేదు, ఉన్నపూరెగుడిసెను కప్పుకొనడానికి కప్పులేదు. అందుకోసం ప్రభుత్వ పరంగా రాష్ట్రంలో ఉన్న దళితులను, గిరిజనులను, బలహీనవర్గాలలో పేదలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 1979లో బలహీనవర్గాల గృహనిర్మాణ సంస్థను ఏర్పాటు చేసిన సంగతి మీద్వారా గౌరవ సభ్యులందరికి తెలిసిందే.
మ.1.20

అధ్యక్షా, అప్పటి నుండి ఇప్పటివరకు గృహ నిర్మాణం చేసుకుంటూ వస్తున్నటువంటి విషయం మనందరికీ తెలిసిందే. ఈ గృహ నిర్మాణానికి కావలసిన డబ్బును ప్రభుత్వం కొంత సబ్సిడీ ద్వారా ఇస్తుంది. ప్రభుత్వం ఆర్థిక సంస్థల నుండి తీసుకొనిస్తే ఇళ్లు కడుతున్నాము. అదే విధంగా కేంద్రప్రభుత్వం ఇందిరా ఆవాజ్ యోజన పథకం క్రింద ఇస్తుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గృహ నిర్మాణ లాభోక్తుల సెలక్షన్‌లో గౌరవసభ్యులకు యాభై శాతం ప్రాధాన్యత ఇస్తున్నాం, మిగతా యాభై శాతం డి.డి.ఆర్.సి కాని ముఖ్యమంత్రి గారు కాని శాంక్షన్ చేసే విషయం మనకు తెలిసిందే. బి.డి కార్మికులకు, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు, దళితులకు, గిరిజనులకు, మైనారిటీలకు కూడా ఇస్తున్నాం, ఆ విషయం కూడా మనకు తెలిసిందే. గౌరవసభ్యులు అచ్చంనాయుడు గారు మాట్లాడుతూ రెండు లక్షల ఇరవై ఆరు వేల ఇళ్లు రద్దు చేశామని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షనాయకులు ఇక్కడే ఉన్నారు. 1994లో అప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వర్గీయ శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇళ్లు ఇస్తే 1995 మార్చి, 15 నాడు లక్షా అరవై వేల ఎనిమిద వందల ఎనభై రెండు ఇళ్లు వారు క్యాన్సిల్ చేశారు. క్యాన్సిల్ చేసారా, లేదా వారినే చెప్పమనండి. అప్పుడు క్యాన్సిల్ చేసి ఈరోజు ఎందుకు ఇంత గగ్గోలు పెడుతున్నారో అర్థం కావడం లేదు. అప్పుడు ఎందుకు వారు ఆ విధంగా చేసారు, కక్షతో చేసారా లేక మా ప్రభుత్వం శాంక్షన్ చేసింది కాబట్టి లాభోక్తులు ఉండొద్దని చేసారా? ఏవిధంగా చేశారని వారిని మీ ద్వారా అడుగుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నా దగ్గర తెలుగుదేశం ప్రభుత్వం వారిచ్చిన జి.ఒ కూడా ఉంది. వాళ్లు 1,62,000 ఇళ్లు క్యాన్సిల్ చేసారు. 2004 జనవరి 3న 1,22,572 ఇళ్లు క్యాన్సిల్ చేసారు. ఇళ్లు స్టార్ట్ చేయలేదని, కట్టుకోవడం లేదని లాభోక్తుల దగ్గరనుండి రిపోర్ట్ తెప్పించుకొని 1,22,572 ఇళ్లు క్యాన్సిల్ చేసారు. అదే విధంగా 2004 జనవరి 23న గత ప్రభుత్వం ఇళ్లకు సంబంధించి ఒక జి.ఒ ఇచ్చింది, పది రోజుల లోపల లాభోక్తులు ఇళ్లు ప్రారంభించి, తొంభై రోజులలో పూర్తి చేసుకోవాలని అందులో క్లియర్‌గా ఉంది. ఇవి వారిచ్చిన ఆదేశాలే. ఇళ్లు మంజూరు చేసినప్పటికీ దానికి అనుగుణంగా పది రోజులలో ప్రారంభించవలసిన ఇళ్లు లాభోక్తులు ఐదు నెలలైనా ప్రారంభించలేదు. ఐదు నెలల తర్వాత కట్టుకోవాలనే ఆలోచన వాళ్లలో రాలేదు, అందుకోసం వివిధ జిల్లాల కలెక్టర్ల నుండి పూర్తిగా వెరిఫై చేసి ఎవరైతే ఇళ్లు కట్టుకోడానికి ముందుకు రాలేదో, ఎవరైతే ఇళ్లు ప్రారంభించలేదో అటువంటి వాళ్ల రిపోర్టును పంపించండని కలెక్టర్లకు చెప్పడం జరిగింది. పంపించనిటువంటి వివరాలను బట్టి వారికి ఇంట్రస్ట్ లేదని సుమారు 5 నెలలు దాటిపోయిందనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఆ ఇళ్లను క్యాన్సిల్ చేసింది తప్ప వేరే కాదు. ఎవరైతే అర్హులున్నారో, ఎలిజిబుల్ క్యాండిడేట్స్ ఉన్నారో వారికి ఇళ్లు మంజూరు చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. పేదలకు, బలహీన వర్గాల వారికి వసతి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఈ పథకంలో చాలా డబ్బు గతంలో దుర్వినియోగం అయ్యింది. గౌరవసభ్యులు కిరణ్‌కుమార్ రెడ్డి గారు వారి జిల్లాకు సంబంధించినటువంటి గృహ నిర్మాణంలో జరిగిన అవకతవకల గురించి ప్రభుత్వ దృష్టికి 304 ద్వారా తీసుకొచ్చారు. ఆ విషయాలు మీ ముందు ఉంచుతాను. దయచేసి గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో 2000 జనవరి 19న అక్కడ ఉన్నటువంటి శాసనసభ్యులు జిల్లాకలెక్టర్‌కి గృహ నిర్మాణంలో అవకతవకలు జరుగుతున్నాయని, విచారణ చేయమని తెలియజేయడం జరిగింది. ఆ విచారణలో ఒక్క చిత్తూరు

జిల్లాలోనే రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని కలెక్టర్ గారి నివేదికలో ఉంది. ఇది మేము తయారుచేసిన నివేదిక కాదు. కలెక్టర్ గారు అన్ని ఎంక్వయిరీలు చేసి నివేదిక పంపించడం జరిగింది. సుమారు 7,751 ఇళ్లు గైడ్‌లైన్స్‌కి అనుకూలంగా మంజూరు చేయబడ లేదు. అందులో అవకతవకలు జరిగాయి. చిత్తూరు జిల్లాలో రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. మండల వారీగా కూడా నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంది. ఇరవై రెండు మండలాలలో ఒక కోటి ఎనభై రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై అయిదు రూపాయలు దుర్వినియోగం అయినట్లుగా 2164 ఇళ్లు పూర్తి చేయకుండానే స్టీల్ తీసుకోడం, సిమెంట్ తీసుకోడం, డబ్బు తీసుకోడం జరిగిందని కలెక్టర్ గారి నివేదికలో ఉంది.

<u>మండల వారీ ఇన్‌ఫర్మేషన్</u>

| | | (రు.) |
|---|---|---|
| పీలేరు | - | 7,35,540/- |
| ఎర్రవారి పాలెం | - | 5,83,094/- |
| రొంపిచర్ల | - | 3,07,505/- |
| చిన్నగొట్టిపల్లు | - | 4,34,765/- |
| చోడేపల్లి | - | 3,61,656/- |
| రామ సముద్రం | - | 85,188/- |
| పుంగనూరు | - | 1,62,196/- |
| నిమ్మనపల్లె | - | 16,000/- |
| పుంగనూరు | - | 7,15,450/- |
| కురబాలకోట | - | 2,42,375 |
| బి. కొత్త కోట | - | 24,480/- |
| కె.వి. పల్లె | - | 16,71,758/- |
| కలికిరి | - | 51,250/- |
| వాయలపాడు | - | 3,15,554/- |
| కలకాడ | - | 84,442/- |
| కె. నగర్ | - | 67,700/- |
| ఎరిపేడు | - | 2,69,795/- |
| తోటంబేడు | - | 1,27,690/- |
| కె.వి.బి. పురం | - | 7,31,908/- |
| వరదాయపాలెం | - | 2,49,250/- |
| బి.ఎన్.కండ్రియ | - | 3,35,800/- |
| శ్రీకాళహస్తి | - | 1,06,94,344/- |

మొత్తం కోటి ఎనభై రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై అయిదు రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. అదే విధంగా 7751 ఇళ్లు పూర్తిగా దుర్వినియోగం అయ్యాయన రిపోర్ట్ వచ్చింది. మిగతా 33 మండలాలలో గత ప్రభుత్వంలోనే 38,02,803 రూపాయలు దుర్వినియోగం అయినట్లుగా కలెక్టర్ గారి నివేదికలో ఉంది. ఇది కాకుండా మొత్తం రాష్ట్రంలో తొమ్మిది కోట్ల ముప్పై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. జిల్లాల వారీగా చూస్తే శ్రీకాకుళంలో 25 లక్షల 85 వేలు, విజయనగరంలో 15 లక్షల 47 వేలు, విశాఖపట్నంలో కోటి ఇరవై అయిదు లక్షల ఎనభై తొమ్మిది

వేలు, తూర్పు గోదావరిలో 72,95,00/ పశ్చిమ గోదావరిలో 85 వేల 15 లక్షల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి.

మ. 1.30

కృష్ణా జిల్లాలో 54,34,000, గుంటూరులో 1,45,37,000, ప్రకాశం జిల్లాలో 5 వేలు, నెల్లూరులో 2,44,000, కర్నూలులో 21,33,000, అనంతపూర్‌లో 2,38,000, కడపలో 14,74,000, ఖమ్మంలో 60,00,000, వరంగల్‌లో 24,55,000, కరీంనగర్‌లో 6,53,000, అదిలాబాదులో 4,48,000, నిజామాబాదులో 58,12,000, మెదక్‌లో 6,21,000, నల్గొండలో 3,09,000, మహబూబ్‌నగర్‌లో 26,32,000, రంగారెడ్డిలో 80,84,000, హైదరాబాదులో 1 కోటి, మొత్తం 11కోట్ల 52 లక్షల 39 వేలు దుర్వినియోగం అయింది.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఇది క్లియర్‌గా అధికారులు ఇచ్చారు. ఇప్పటికిప్పుడు విచారణ చేసింది కాదు. గత ప్రభుత్వం చేసి, తేల్చింది. వివిధ స్థాయిలలో చర్యలు కూడా తీసుకుంది. డీటెయిల్డ్‌గా ఉంది. ఈ విధంగా రు. 11 కోట్ల 52 లక్షల 39 వేలు దుర్వినియోగమయింది. ఒక్క చిత్తూరు జిల్లాలోనే రు. 2 కోట్ల 20 లక్షల దుర్వినియోగం అయింది. దీని మీద వివిధ స్థాయిలలో ఎంక్వయిరీ నడుస్తోంది. కొన్ని రిపోర్ట్స్ వచ్చాయి. ఇప్పటి వరకూ 1 కోటి 80 లక్షలు మాత్రమే రికవరీ చెయ్యాలని, దోషులయిన అధికారుల నుంచి వసూలు చెయ్యాలని వచ్చింది. క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించాము. ఈ విధంగా దుర్వినియోగం గత ప్రభుత్వ హయాంలో జరిగింది. లబ్దిదారులు మూడు, నాలుగు ఇళ్లు కట్టుకున్న సందర్భం ఉంది. అప్‌స్టెయిర్స్ కట్టుకున్నారు. పశువుల కొట్టాలు కట్టుకున్నారు. చిన్న కిచెన్ రూమ్ కట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. వారి మామిడి తోటలలో ఇల్లు కట్టి,చూపిన సందర్భం ఉంది. గత ప్రభుత్వ హయాంలో జరిగింది.

(షేం షేం అంటూ అధికార పక్ష సభ్యుల నుండి కేకలు)

విచ్చలవిడిగా, ఇష్టం వచ్చినట్లు దుర్వినియోగం చెయ్యడం జరిగిందని తెలియచేస్తున్నాను.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఇది వాస్తవం. గత ప్రభుత్వం ఆదేశించిన తరువాత వచ్చిన నివేదిక. మేము ఆదేశించింది కాదు. పూర్తిగా దుర్వినియోగమయింది.

శ్రీ ఇ. దయాకర రావు: అధ్యక్షా, కొట్టాలు కట్టుకున్నారు, రెండు, మూడు కట్టుకున్నారని మంత్రిగారు చెప్పారు. ఉండవచ్చును. కాదనడం లేదు. కానీ దాని మీద కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఎలు ఉన్న చోట, టి.డి.పి ఎం.ఎల్.ఎలు ఉన్న చోట కూడా సమగ్రంగా విచారణ చెయ్యమనండి. మాకేం అభ్యంతరం లేదు. దోషులెవరున్నారో ఆ అధికారులను శిక్షించమనండి. ఏ ఎం.ఎల్.ఎ నియోజక వర్గంలో జరిగిందో, ఆ ఎం.ఎల్.ఎ పేరు ఎక్స్‌పోజ్ చెయ్యమనండి. ఇబ్బంది లేదు. అటువంటి వారు ఉంటే ఎంక్వయిరీ చేసి తీసివేయండి. పేదలకు ఇళ్లు శాంక్షన్ అయితే మొదలు పెట్టించండి. మొత్తం క్యాన్సిల్ చేశారు. అది పద్ధతి కాదు. చాలా గ్రామాలలో పేదలు బేస్‌మెంట్ వేసుకుని ఉన్నారు. వారికి అవకాశం ఇవ్వండి అని అంటున్నాము. మళ్లీ ఒకసారి ఆలోచించండి. జి.వొ విత్‌డ్రా చేసుకోండి. పొరపాట్లు ఉంటే, ఎంక్వయిరీ చేసి, యాక్షన్ తీసుకోండి. అదే డిమాండ్ చేస్తున్నాము. అర్హత గల వారికి ఇళ్లు కట్టుకునే ఏర్పాటు చెయ్యండి. రెడ్యానాయక్ గారూ జిద్‌కు రాకండి. గతంలో చేశారు కనుక మేము

చేస్తాము అనే పద్ధతిలో పోకండి. మేము అప్పుడు ఎందుకు చేశామనేది చూస్తే సంవత్సరం తరువాత కూడా కట్టకపోతే చేశాము. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు చేసినవి, సంవత్సరం తరువాత కూడా కట్టకపోతే క్యాన్సిల్ చేశాం తప్ప వేరే ఉద్దేశంతో కాదు. చూడండి. ఏ సంవత్సరంలోఎప్పుడు మంజూరయ్యాయి అనే లిస్ట్ సభ ముందు పెట్టండి.

( టి.ఆర్.ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు దయాకర రావుగారు చెప్పేది వాస్తవం కాదు. 1994 డిసెంబరులో ఎన్నికలు జరిగాయి. ఈ జి.వొ 15 మార్చి, 1995న క్యాన్సిల్ చెయ్యాలని ఇచ్చారు. 1,85,000 ఇళ్లు క్యాన్సిల్ చేసింది. ఇది వాస్తవం కాదా? ఆ విధంగా మాట్లాడతారా? 15 మార్చి,1995న డిసెంబరులో ఎన్నికలు అయ్యాయి. 4 నెలల తరువాత క్యాన్సిల్ చేశారు. ఇదొకటే కాదు.

శ్రీ ఇ. దయాకర రావుః ఎప్పుడు శాంక్షన్ చేశారు?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః 15.10.94న శాంక్షన్ చేశారు.

శ్రీ ఇ. దయాకర రావుః ఆరు నెలలు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః మేము అంతే కదా? మార్చి 15న చేశాము.

(ఇంటరప్షన్స్)

ఆరు నెలలు కాదు. అయిదు నెలలు. నెలల సమస్య కాదు.

ఛైర్మన్ః ఛైర్‌ను ఉద్దేశించి మాట్లాడాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః నెలల సమస్య కాదు. 15.10న శాంక్షన్ ఇచ్చాము. దయాకర రావుగారిని సూటిగా అడుగుతున్నాను. నా నియోజక వర్గంలో నేను నాలుగు సార్లుగా ఎన్నిక అవుతున్నాను. నాకు 500 ఇళ్లు శాంక్షన్ చేశారు. నా మీద రెండు సార్లు ఓడిపోయిన వ్యక్తికి 2000 ఇళ్లు ఇచ్చారు. ఇది న్యాయమా? ఏ బేసిస్‌లో ఇచ్చారు? ఇది పద్ధతా? ఎలిజిబులా? లబ్దిదారులకే ఇచ్చారా? ఈ విధంగా మాట్లాడుతున్నారు.

(షేం షేం అంటూ అధికార పక్ష సభ్యుల నుండి కేకలు)

మరొకటి. ఖచ్చితంగా వారి పార్టీకి చెందిన వ్యక్తులకు, పేదలు అనేది చూడకుండా ఒక్కొక్కరికి రెండు, మూడు ఇళ్లు కూడా ఇచ్చారు. ఇది వాస్తవం. ఈ విధంగా మాట్లాడడం సరికాదు. పూర్తిగా న్యాయంగానే ఇచ్చారా? ఏ మాత్రం న్యాయం లేకుండా ఇచ్చారు. పేదలకు ఇవ్వలేదు. వెయ్యి రూపాయలు చొప్పున, అయిదు వందల చొప్పున తీసుకుని ఇచ్చారు. నా నియోజక వర్గానికి రండి. నేను ప్రూవ్ చేస్తాను. చెయ్యకపోతే రాజీనామా చేస్తాను. ఎక్కువ మాట్లాడవద్దు. తెలుగు దేశం ప్రభుత్వ కాలంలో హౌసింగ్‌లో

అవినీతి చోటు చేసుకుంది. ఇళ్లు కట్టకుండా డబ్బు తీసుకున్నారు. దుర్వినియోగం జరిగింది. ఇది వాస్తవం. దాచుకున్నా దాగేది కాదు. కావాలంటే రండి. దయాకరరావుగారికి చూపడానికి సిద్ధంగా ఉన్నాను. దయచేసి అర్థం చేసుకోవాలి.

(ఇంటరప్షన్)

కాంగ్రెస్ పార్టీ విచారణ చెయ్యలేదు. అప్పటి జిల్లాపరిషత్ కానీ బయట కానీ గగ్గోలు పెడితే, తప్పని సరిగా, విధి లేని పరిస్థితిలో ఎంక్వయిరీ వేశారు. రిపోర్ట్ వచ్చింది. కక్షతో మేము చెయ్యలేదు. నేను ఎంక్వయిరీ చెయ్యలేదు. చెప్పేది వాస్తవం.

(ఇంటరప్షన్స్)

CHAIRMAN: I am to announce to the House that amendments to the A.P. District Planning Committees Bill, 2004 will be received upto 10 a.m. on 19-07-2004.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నాకు తెలుసు. నేను చెబుతాను. కూర్చోండి. వారికి కాదు అనే సమస్య లేదు. చంద్రబాబు నాయుడుగారూ మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి మళ్లీ ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. రెడ్యానాయక్ గారు చాలా విషయాలు చెప్పారు. 1995-04 వరకూ 25 లక్షల, 45 వేల 511 ఇళ్లు కడితే, దానికి ఖర్చు చేసింది రు. 2427 కోట్లు. మళ్లీ నోట్ చేసుకోండి . రు. 2427 కోట్లు ఖర్చు చేశాము. మంత్రిగారు చెప్పింది రు. 11 కోట్ల 52 లక్షలకు పైగా అవినీతి జరిగిందని చెప్పారు. అనేక రిపోర్ట్స్ ఉన్నాయి, అధికారులు మిస్‌యూజ్ చేశారని వారే చెప్పారు. నేను అడుగుతున్నాను. రు. 11 కోట్ల 52 లక్షలు చిత్తూరు జిల్లాలో జరిగిందని అన్నారు. ఇందులో కాంగ్రెస్ వారున్నారు, తెలుగు దేశం వారున్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఇమీడియెట్‌గా యాక్షన్ తీసుకోమనండి. మేము వద్దనడం లేదు. మొత్తం రికవరీ చెయ్యండి, యాక్షన్ తీసుకోండి. హౌసింగ్ లో చెప్పారు. మొత్తం టి.డి.పి వచ్చిన తరువాతనే పర్మనెంట్ హౌసింగ్ విధానం తెచ్చాము. అంతకు ముందు ఎప్పుడూ లేదు. కాంగ్రెస్ హయాంలో 8 లక్షల 13 వేల 95 ఇళ్లు కడితే, తెలుగు దేశం హయాంలో 33 లక్షల 59 వేల 467 ఇళ్లు కట్టి, దేశ ంలోనే ఒక చరిత్ర సృష్టించింది తెలుగు దేశం.
మ 1.40

అదే మాదిరిగా రెండవ ఇస్యూ ఏమంటే ఇప్పుడు ఆరోపణ చేశారు. ఈ ఆరోపణలపైన నేను అడుగుతున్నాను. 1994 డిసెంబరులో 1995 మాట్లాడారు. 5, 6 నెలలు అయిన తరువాత ఎవరు కట్టలేదో ఆ ఇళ్ల రద్దు చేశాము. ఇక్కడ మిమ్ములను డైరెక్టుగా అడుగుతున్నాను. 2.26 లక్షల ఇళ్లు మీరు రద్దు చేశారు. ఈ రోజు పేపర్లో వచ్చింది. ఇది మంచిది కాదు. అంతే కాకుండా మా మీద కోపం ఉండవచ్చు కాని పేదవారి పైన కోపం చూపించకండి. దయచేసి అర్థం చేసుకోండి. 2.26 లక్షల ఇళ్ల క్యాన్సిల్ చేయకుండా పేదవారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇంకో పక్క మీరు చెబుతున్నారు. ఈ పాలసీ మీరు ఉన్నప్పుడే పెట్టారు. మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎమ్.ఎల్.ఏలకు ఇంత ఇవ్వాలని, ముఖ్యమంత్రి కోటా అని పెట్టారు. అవన్ని మీరు ఆలోచించండి. ఈ ఆరోపణలు వస్తున్నాయి. నేను స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. మీరు మా పైన, మేము మీ పైన ఆరోపణలు చేయడం జరుగుతుంది. అది నిరంతరం జరుగుతూ ఉంటుంది. ఎవరికి ఇళ్లు లేవో ఆ లిస్ట్ తయారు చేయండి. ఆ ఇళ్లు కట్టే పని లోకల్ బాడీస్‌కు అప్పచెప్పండి. ఆ విధంగా ప్రయారిటీస్ తయారు చేసి మొత్తం ఇళ్లు కట్టే పని స్థానికులకు ఇవ్వండి. అవి

కూడా బలోపేతం అవుతాయి. ఆ విధంగా ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. ఆలోచించండి. ఎక్కడైతే అవకతవకలు జరిగాయో మీకు సమాచారం ఉంటే ఎంక్వయిరీ చేయండి. రికవరీ చేయండి. మేము ఎక్కడా భయపడడం లేదు. మేము ఎంక్వయిరీకి సిద్ధంగా ఉన్నాము. ఈ రెండింటి పైన క్లియర్‌గా సమాధానం చెప్పవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని రెండు, మూడు ఇస్యూస్ అడుగుతున్నాను. ఇక్కడ ఏదో క్యాన్సిల్ చేశారు అంటున్నారు. 1999 ఎలక్షన్స్‌లో వారే గెలిచారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎన్ని ఇళ్లు శాంక్షన్ చేశారు? ఎన్ని ఇళ్లు క్యాన్సిల్ చేశారు? 5 లక్షల ఇళ్లు శాంక్షన్ చేసి 2.83 లక్షలు ఎలక్షన్స్ అయిపోతూనే క్యాన్సిల్ చేశారు. మీరు మర్చిపోతున్నారు. 2004 లో మీరే ముఖ్యమంత్రిగా ఉన్నారు.

శ్రీ ఇ. దయాకర రావు:- టైమ్ ఎప్పుడు?

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- పద్ధతి తెలియదు. సబ్జెక్టు తెలియదు. ఎందుకు ఊరికే అరుస్తారు. కూర్చోండి. సబ్జెక్టు తెలుసుకుని మాట్లాడండి. అధ్యక్షా, 2004 లో 1.22 లక్షలు క్యాన్సిల్ చేశారు. ఇది ముఖ్యంగా ప్రభుత్వం మొదలు కాకుండా ఉన్నప్పుడు క్యాన్సిల్ చేస్తే కాంగ్రెస్ కక్షతో చేశారు అన్నారు. ఇది మంత్రి గారు క్లారిఫై చేయాలి. ఇంకొకటి గమనించండి. మొదటి సంవత్సరం ఎమ్.ఎల్.ఏలు అయిన తరువాత ఒక్కో ఎమ్.ఎల్.ఏకు 500 ఇళ్లు ఇచ్చారు. రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం, నాల్గవ సంవత్సరం ఒక్క ఇల్లు ఇవ్వలేదు. లాస్టియర్‌లో ఇచ్చారు. అది కూడా ఎట్లా ఇచ్చారంటే ఈ కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏలకు 500 ఇళ్లు అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రి 2.40 లక్షల ఇళ్లు ఈ రాష్ట్రంలో వారి కార్యకర్తలకు పంచడం జరిగింది. ఇది వాస్తవం ఔనా, కాదా? డిడిఆర్‌సి కోటా కాకుండా ముఖ్యమంత్రి గారు 2.40 లక్షల ఇళ్లు ఈ 8 లక్షలలో ఇచ్చిన మాట వాస్తవం ఔనా, కాదా? ఈ ఎంక్వయిరీ ఏదైతే చేశారో వారు భుజాలు తడుముకుంటున్నారు. మేము చేసింది కాదు. వారి ప్రభుత్వంలోనే కంప్లయింట్ వచ్చింది. This is only a tip of the iceberg. ఎంక్వయిరీ సక్రమంగా చేస్తే ఇది నూటికి నూరు పాళ్లు పోతుంది. ఏదైతే రికవరీ ఉన్నదో పేద లబ్ధిదారులకు పోవలసిన ఇళ్లు వారి కార్యకర్తలకు ధారాదత్తం చేసి వారికి డబ్బు సంపాదించిపెట్టడానికి పెట్టడం జరిగింది. ఇది మంచి పద్ధతి కాదు. పేద వారికి ఇవ్వవలసింది వారికే ఇవ్వవలసిన అవసరం ఉంది. మీరు ఖచ్చితంగా ఇవ్వలేదు. జుడిషియరీ ఎంక్వయిరీ వేయవలసిన అవసరం ఉంది. ఈ ఎమౌంటు రికవరీ చేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. ఏదైతే జుడిషియరీ ఎంక్వయిరీ వేస్తారో దానిలో రాబోయే రోజులలో ఇటువంటివి జరగకుండా ఉండడానికి చర్యలు కూడా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, 1998-2002 వరకు కాగ్ రిపోర్టు ప్రకారం చెబుతున్నాను. నా స్వంతం కాదు. 4.53 లక్షలు కట్టే బదులు 3.62 లక్షలు కట్టారని డబ్బు దారి మళ్లించారని కాగ్ రిపోర్టులో ఉంది. ఇప్పుడు మంత్రి గారు చాలా చదివారు కాని ఆ చదవడం వచ్చే సరికి మరొక భాగం. కాగ్ ఇచ్చిన అబ్జెక్షన్స్‌కు సంబంధించి పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. అది చేయిస్తారా? 1998-2000 వరకు మంజూరు చేసిన ఇళ్లకు దిక్కు లేదని ఆ రిపోర్టులో ఉంది. రు.125 కోట్లు కేంద్ర సహాయం డైవర్ట్ చేయడం జరిగింది అని కూడా ఉంది. ఎప్పుడు జరిగినా, అంతకు ముందు జరిగినా, తరువాత జరిగినా రేపు జరగకుండా ఉండడానికి ఒక స్పష్టమైన పద్ధతి ఉండాలి. దానికి సంబంధించినంత వరకు చర్యలు ఉండాలి. తప్పు జరిగితే ఆ వైపు ప్రభుత్వం చూడాలి.

రెండవ అంశం. ఇళ్లకు సంబంధించి ఔను అనను. కాదు అనను. 10 సార్లు మా నియోజక వర్గం నుంచి కమ్యూనిస్టు పార్టీ గెలుస్తున్నది. మేము ఇచ్చినవి 1, 2 ఇళ్లు కూడా కట్టిన దాఖలా లేదు. మా సోదరుడు దేముడు చెప్పారు. మేము ఉన్న దగ్గర ఖచ్చితంగా పాటించలేదు. కార్యకర్తలకు పెట్టలేదు అని చెప్పలేము. కార్యకర్తలు అంటే వోట్లు వేసిన వారంతా కార్యకర్తలు అవుతారా? పార్టీ మెంబర్‌షిప్ అంటే నాగం జనార్ధన రెడ్డి గారు లాంటి వారు అటువంటి పనులు చేస్తారు. కానీ నేను చేయను. దీనిలో సిమెంటు కుంభకోణం అన్నారు. సిమెంటు దర్వాజాలు, సిమెంటు కిటికీలు ఇస్తున్నారు. అది ఎందుకు వచ్చింది? ఎట్లా వచ్చింది? లబ్ధిదారుడు నాకు అవసరం లేదు అన్నా వారి నెత్తిన ఎందుకు పెడుతున్నారు? ఎందుకు వచ్చిన సిస్టమ్? తిన్న దాని మీద కక్కించడానికి ప్రయత్నం. జరుగుతున్న లోపాన్ని ఎలా సరిదిద్దాలో చూడండి. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. నాకు వద్దో మొర్రో అన్నా అవి తెచ్చి లబ్ధిదారుడి ఇంటి ముందు వేసి పోతున్నారు. ఎవరు తయారు చేస్తున్నారో కాని అది వైట్ కాలర్ అవినీతి. చడీ చప్పుడూ లేకుండా అధికార్లకు వచ్చే పైసలు. దానిని ఎందుకు తీయకూడదు? అవసరం అన్న వారికి ఇవ్వండి. లబ్ధిదారుడు వద్దు అంటే ఎందుకు ఇవ్వాలి? ఇది ఆలోచన చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఇంకో ముఖ్యమైన అంశం. మత్స్య కార్మికులకు, నాయీ బ్రాహ్మలకు, బీడీ కార్మికులకు సంబంధించి వీరికి ఎంపిక చేసినా లబ్ధిపొందలేక ఉన్నారు. కనీసం అక్కడ స్థానిక ఎమ్.పి.పి ఆఫీసు కాని, ఎమ్.ఆర్.ఓ ఆఫీసు కాని వీరికి సంబంధించిన డబ్బు అందడం లేదు. లోకల్‌గా ఉన్న మండల్ ఆఫీసులకు లింకప్ చేయండి. లబ్ధిదారులను ఎంపిక చేసిన తరువాత దాని క్రింద రావడానికి ప్రయత్నం చేయాలి. అక్కడ ఉన్న సర్పంచ్‌తో కాని, ఆ పర్టిక్యులర్ వారికి సంబంధించిన వారితో ప్రయత్నం చేయండి. లిస్ట్ కూడా వేస్తే దుర్వినియోగం జరుగుతోంది. అందుచేత అవి కట్టకుండా పోతున్నాయి. ఈ జరిగిన అవినీతి కాకుండా భవంతులు ఉన్నా కూడా ఇచ్చారు. ఇంకో విచిత్ర విషయం ఏమంటే పేపర్లలో వచ్చింది. 'పేదల ఇళ్లు బినామీల పాగా, ఇంద్రభవనాలను తలపింప చేసే ఇళ్లు, అధికారమే వారికి ఆవాసం '. ఇళ్లను ఖాళీ చేయించడానికి 12 సార్లు లాఠీఛార్జీ చేయడం జరిగింది. అనేకమైన తప్పులు జరిగిన మాట వాస్తవం. అది కంటిన్యుయస్ ప్రాసెస్. జరిగిన దాని దగ్గర తెలుస్తున్నప్పుడు దాని మీద చర్య జరగవలసిన అవసరం ఉంది. జరిగిన చర్య మరలా జరగకుండా ఉండడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటారు?
మ.1.50

ఏ రకంగా అయినా వీటిని వెలికితీయాలి. ప్రజాధనం రికవర్ చేయాలి. ఒక లబ్దిదారుడు నాలుగు ఇళ్లు ఒక దగ్గర కట్టుకున్న దాఖలాలు వున్నాయి. దీనికితోడు యంఆర్‌వో సర్టిఫై చేస్తున్నాడు. ఆక్యుపెన్సీకి సంబంధించి యంఆర్‌వో సర్టిఫై చేస్తున్నాడు. కాగ్ చెప్పిన దానిలో , 15 సంవత్సరాల క్రితం కట్టిన ఇళ్లకు కూడా ఇప్పుడు బిల్ తీసుకున్న సందర్భం వుంది. మాజీ ముఖ్యమంత్రి ఒక విషయం చెప్పారు. మన విప్ గారు చెప్పిన మాట కూడా వాస్తవం . ఎందుకంటే మనమంతా నాలుగు సంవత్సరాలు ఎంఎల్‌ఏలుగా వున్నాము. చివరకు వచ్చేవరకు 500కి 117 పోతున్నాయి. నేను రోశయ్య గారితో విజ్ఞప్తి చేశాను. ఏటా 5 లక్షల యిళ్లు యిస్తామని చెప్పి ఒక సారి యిచ్చారు. చివరకు వచ్చిన 500 ఇళ్లలో 117 ఇళ్లు నేను యిచ్చినవి పోతున్నాయి. లబ్దిదారులు గోల చేస్తున్నారు. దీనికి ఒక ప్రాతిపదిక పెట్టండి. ఎన్నికల సందర్భంగా బోగస్‌గా యిచ్చిన ఇళ్ల విషయంలో క్యాన్సిల్ చేయడాన్ని నేను ఏకీభవిస్తున్నాను. లబ్దిదారులు ఇళ్లకు బేస్‌మెంట్ వేసుకుని వుంటే , అటువంటి ఇళ్లకు సంబంధించి ఏప్రిల్ వరకు కట్ ఆఫ్ డేట్ పెట్టారు. రియాలిటీ లేకుండా కట్ ఆఫ్ డేట్‌తో ఇళ్లు చూపించారు. మండల్ వారీగా స్పెషల్ ఆఫీసర్‌ను వేయండి. బేస్‌మెంట్ వరకు వేసుకున్న వారికి, నిరాశ్రయులకు యివ్వడం న్యాయం . చంద్రబాబునాయుడు గారు చెప్పిన దానితో డిఫర్ అవుతున్నాను. మంచిదే, స్థానిక సంస్థలకు యివ్వండి, కానీఅది గతంలో చేసి వుంటే బాగుండేది. ఇప్పటికైనా ఫుల్‌స్టాప్ పెట్టాలి. లేనట్లయితే చాలా యిబ్బందులకు గురి అవుతారు. ఎంఎల్‌ఏగా వుండి అంతే చేశాము. రాజ్యాంగేతర శక్తులు కూడా ఖండించాము. టిడిపి ఇళ్లు, కాంగ్రెస్ ఇళ్లు, ప్రతిపక్షాల ఇళ్లు అనేవారు. ఆ విధంగా వుండడం రాజ్యాంగాన్ని అవమానపర్చడం, ప్రజాస్వామ్యాన్ని కించపరచడం అని నా అభిప్రాయం . ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక స్పష్టమైన వైఖరి, స్పష్టమైన విధానం వుండాలి. స్పష్టమైన పద్ధతి లేకపోతే చరిత్ర మనలను క్షమించదు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గృహనిర్మాణం పూర్తిగా అవకతవకలకు, అవినీతికి నిలయమైందని స్పష్టంగా అర్థం అవుతోంది. మంత్రిగారు రు. 10 కోట్ల లోపు అని చెబుతున్నారు. వేలాదిమందికి ఇళ్లు యిచ్చారు. నాకు తెలిసిన మేరకు ఒక ఇల్లు చూపించి మూడు బిల్స్ తీసుకున్నారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో కూడా యిలా జరిగింది. క్వార్టర్డ్ యిళ్లు వచ్చాక ఒక ఇల్లు చూపించి మూడు తీసుకున్నారు. గుడిసెలు వున్న వారికి ఇళ్లు దొరకలేదు. ఇళ్ల సెలక్షన్స్‌లో కూడా అవకతవకలు జరిగాయి. మంత్రి కోటా, ముఖ్యమంత్రి కోటా, ఈ రకంగా వాటాలు పంచుకున్నట్లుగా అయింది. గృహనిర్మాణ సంస్థను సమగ్రంగా దర్యాప్తు చేయించాలి. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి లోతుగా పరిశీలిస్తే బాగుంటుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మండల స్థాయిలో కమిటీని ఏర్పాటు చేయండి. అర్హులైన వారి ఇళ్లు రద్దుచేయనవసరం లేదు. కానీ అటువంటి వారు తక్కువ వున్నారు. వాస్తవాలను పరిశీలన చేసి , న్యాయ విచారణ జరిపించండి. ప్రతి జిల్లాలో గందరగోళ పరిస్థితులు వున్నాయి. కరీంనగర్ జిల్లా విషయం పేపర్లో కూడా వచ్చింది కనుక చెబుతున్నాను. బియం నో మరెవరో వున్నారు. గృహనిర్మాణసంస్థ వారు టెంట్స్ వేసుకొని చేశారు. డియంవోకు, ఉద్యోగులకు పోట్లాటలు కూడా జరిగాయి. ఐఎవైకి సంబంధించి ఈ సమస్య యింకా ప్రారంభం కాలేదు. ఐఎవైకి సంబంధించి గ్రామసభలలో సెలెక్ట్ చేసే విధానం వుంది. అందులో అవకతవకలు వుంటే విచారణ చేయాలి. గృహనిర్మాణ సంస్థలో యిటువంటి అవకతవకలు జరగకుండా సమగ్ర దర్యాప్తు జరిపించి అర్హులైన పేదలకు ఇళ్లు యివ్వడానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. కృష్ణారావు(కొల్లాపూర్): అధ్యక్షా, ప్రతిపక్షాల వారు మాట్లాడారు. రాజకీయ కక్షతో క్యాన్సిల్ చేస్తున్నారని చెప్పారు. ఫిబ్రవరి 29 నాడు ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ యిచ్చిన తరువాత మహబూబ్‌నగర్‌లో బియం, హౌసింగ్ ఆఫీస్‌కు వెళ్లాను. నాతోబాటు పాత్రికేయులు వచ్చారు. ఆరోజు టోటల్‌గా 14 వేల ఇళ్లు ఎటువంటి లిస్ట్ లేకుండా ,యాంటీ డేటెడ్‌గా శాంక్షన్ చేయడం జరిగింది. ఇది వాస్తవం . అవి ప్రజా ప్రతినిధులు యిచ్చిన ఇళ్లు కాదు. కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరికైతే యిచ్చారో ఆ లిస్ట్ యాజ్ ఇట్ ఈజ్ గా యింప్లిమెంట్ చేయడం జరిగింది. వాస్తవంగా ఇళ్లు లేని వారికి కాకుండా, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి , యాంటీ డేట్ వేసి బోగస్‌గా యిచ్చారు. అన్ని పత్రికల్లో, టివిలలో ప్రత్యక్ష ప్రసారం జరిగింది. ఆనాడు గౌరవ రాజశేఖరరెడ్డిగారు ఎన్నికల సంఘానికి నివేదించారు. పేదవారికి కాకుండా టిడిపి కార్యకర్తలకు, నాయకులకు యివ్వడం జరిగింది. వారి యిష్టానుసారం యిచ్చారు కాబట్టి వాటిని క్యాన్సిల్ చేసి న్యాయంగా గృహాలు లేని పేదలకు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యస్.వి. నాయుడు( కాళహస్తి ): అధ్యక్షా, ఇప్పుడు చిత్తూరు జిల్లాలో రు. 2 కోట్ల 40 లక్షల అవకతవకలు హౌసింగ్‌లో జరిగినట్లుగా మంత్రిగారు చెప్పారు. కాళహస్తి నియోజకవర్గంలో రు. 1 కోటి 50 లక్షల అవకతవకలు జరిగిన మాట వాస్తవం . ఈ రాష్ట్రంలోనే ఎక్కడా జరగని విధంగా సుమారు 5 వేల ఇళ్లు కనబడని పరిస్థితి నా నియోజకవర్గంలో వుంది. అప్పటి ప్రభుత్వం ఇద్దరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను , నలుగురు వర్క్స్ యిన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేయడం జరిగింది. రు. 65 లక్షలు కాళహస్తి నియోజకవర్గానికి శాంక్షన్ కూడా చేయడం జరిగింది. అయితే అది తప్పుడు నివేదిక. 5 వేల ఇళ్లు ఏవయితే వున్నాయో, వాటికి సంబంధించి ఎంక్వయిరీ చేసి, సస్పెండ్ చేయడం మాత్రమే కాకుండా నష్టపోయిన లబ్దిదారులకు ఇవ్వవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి , వారి నుండి రికవరీ చేసి లబ్దిదారులకు ఇళ్లు యివ్వండని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, బలహీనవర్గాల గృహనిర్మాణానికి సంబంధించి జరిగిన అవకతవకలకు సంబంధించి చాలా జిల్లాలలో జరిగినట్లుగా అందరూ చెబుతున్నారు. ముఖ్యంగా నా నియోజకవర్గం హైదరాబాదు నగరానికి ఆనుకొని వుంది. నా నియోజకవర్గంలో కర్మన్‌ఘాట్ విలేజ్ వుంది. అది హైదరాబాద్ ఈస్ట్ డివిజన్‌లో వుంది. రింగ్ రోడ్‌కు సమీపంగా వున్న ల్యాండ్ రు. 1000, రు. 2000 యార్డ్ వుంది. నా నియోజకవర్గంలో ఒక్కొక్క ఇంటిని రు.40వేలకు రు. 50 వేలకు అమ్ముకునే పరిస్థితి వుంది. కర్మన్‌ఘాట్ విలేజ్ లో 1090 ఇళ్లు మంజూరు చేస్తే , 1985లో పట్టా సర్టిఫికేట్స్ యిచ్చారు అధ్యక్షా. ఈరోజు లేఅవుట్‌కు పట్టా సర్టిఫికేట్‌కు సంబంధం లేని పరిస్థితి వుంది. అక్కడున్న లే అవుట్ వేరు. అక్కడి లబ్ధిదారులు వేరు. అక్కడి బెనిఫిషరీస్ పూర్తిగా వేరుగా వున్నారు. ఒక్క నా నియోజకవర్గంలోనే రు. 2 కోట్లు, రు. 3 కోట్లు విలువచేసే హౌసింగ్‌ను పూర్తిగా దుర్వినియోగం చేశారు. నిన్న, మొన్న పత్రికల్లో కూడా వ్రాశారు. హైదరాబాదు నగరానికి ఆనుకొని వున్నందున ప్రత్యేకంగా దృష్టి సారించవలసిన అవసరం వుంది. టివి 9లో ఒక మాజీ శాసనసభ్యుడు అమ్మినట్లుగా చూపించారు. ఎంక్వయిరీ చేయించమని అడిగినా ఒక్కరోజు కూడా దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. కర్మన్‌ఘాట్‌లో వున్న రు. 4 కోట్లు, రు. 5 కోట్లు విలువచేసే గృ హనిర్మాణంలో అవకతవకలు వున్నాయి. కర్మన్‌ఘాట్ మరియు మన్సూరాబాద్‌లలో జరిగిన అవకతవకల మీద ప్రత్యేకంగా కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రం మొత్తం మీద హౌసింగ్‌లో జరిగిన అవకతవకలపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తే తప్ప న్యాయం జరగదని ఈసందర్భంగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మ.2.00

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ : అధ్యక్షా, నా దగ్గర ఉన్నటువంటి సమాచారం మేరకు గతంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు, ఉన్న రిపోర్టు ప్రకారం గతంలో 11 కోట్ల 52 లక్షల 39 వేల రూ.లు దుర్వినియోగం జరిగిందని మన దగ్గర ఉన్న సమాచారం బట్టి తెలుస్తున్నది. అయితే ఇక్కడి సభ్యుల మూడ్ చూసిన తరువాత, అదే విధంగా గౌరవ ప్రతిపక్షనాయకులు, నోముల నరసింహయ్య, కృష్ణారావు, రంగారెడ్డిగారు అందరూ చెప్పిన దానిని బట్టి చూస్తే, నాకు అర్థమవుతున్నది గతంలో హౌజింగ్ కార్యక్రమంలో అవకతవకలు, అవినీతి జరిగిందని, అది ఎక్కడ జరిగింది, ఎంతెంత జరిగింది, ఎంత మేరకు జరిగింది ఇవన్నీ బయటకు తీసి పేద వాళ్ల గుడిసెలు ఈ రాష్ట్రంలో లేకుండా పక్కా ఇళ్లు కట్టించి, భవిష్యత్‌లో ఇటువంటి దుర్వినియోగం జరగకుండా, పేద వాళ్లకు చెందవలసిన ప్రజా ధనం దుర్వినియోగం కాకూడదనే ఆలోచన గౌరవ సభ్యుల్లో కనపడుతున్నది. అదే విధంగా ఇంకా కొన్ని నియోజకవర్గాలకు చెందిన రిపోర్టులు కూడా ఉన్నాయి. అదే విధంగా కిరణ్‌కుమార్‌రెడ్డిగారు కుప్పం గురించి అడిగారు. ఆ వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. అయితే ఎక్కడైనా సరే భవిష్యత్‌లో ఇటువంటి తప్పులు జరగకుండా హౌజింగ్ కార్యక్రమాన్ని సజావుగా నడపడానికి ఈ సంవత్సరం బడ్జెట్‌లో 417 కోట్ల రూ.లు ఆరు లక్షల ఇళ్లు కట్టడానికి గాను కేటాయించడమయింది. ఇది కేవలం 8 నెలల కొరకే. అంటే రేపు ఆగస్టు ఫస్ట్ నుండి వచ్చే సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు మాత్రమే. అంటే ఈ 8 నెలల్లోనే ఆరు లక్షల ఇళ్లు కట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువగా ఇళ్లు కట్టాలనుకుంటున్నాము. మొత్తం అయిదు సంవత్సరాల్లో 40 లక్షల ఇళ్లు కట్టి, తద్వారా ఈ రాష్ట్రంలో పేదవాడి గుడిసె లేకుండా పక్కా ఇళ్లు కట్టించాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉంది. అయితే సభ్యులు వ్యక్తం చేసినట్లుగా హౌజింగ్ కార్యక్రమంలో జరిగిన అవినీతి, అక్రమాల మీద విచారణ జరగవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షనాయకులతో సహా గౌరవ సభ్యులందరూ కోరిన విధంగా అన్ని జిల్లాలను తిరిగి, విచారణ జరిపి, ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌ను నియమించడం జరుగుతుందని తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మినిస్టర్‌గారు ఏదయితే ఎంక్వయిరీ వేస్తామంటున్నారో, ఆ ఎంక్వయిరీని 1989 నుండి 2004 వరకు జరిపిస్తే బాగుంటుంది. దానిని ఆమోదిస్తారా? స్ట్రేయిట్ క్వశ్చన్.

(మంత్రిగారి నుండి ఎటువంటి సమాధానం రాలేదు)

ఓ.కే. అధ్యక్షా . ఇప్పుడు మినిస్టర్‌గారు వెనక్కి వెళ్లిపోతున్నారు. ఆయన్ని ఒకటే అడిగాను--1989 నుండి 2004 వరకు హౌజింగ్ పైన ఎంక్వయిరీ చేయడానికి సిద్ధంగా ఉన్నారా?

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు తొమ్మిది సంవత్సరాలు పాటు అంటే ఈ రాష్ట్రంలో ఎవరూ పరిపాలించనంత కాలం పాటు ముఖ్యమంత్రిగా ఆయన పరిపాలించారు. వారి పరిపాలన కాలంలోనే ఈ అవకతవకల మీద విచారణ చేయించి ఉండవలసింది. ఎవరూ ఆయన్ని వద్దనలేదే ! మేము ఎప్పుడూ అడ్డు రాలేదు. వారికి అడ్డమే లేదు. 1995, జనవరి నుండి హౌజింగ్ కార్యక్రమంలో జరిగిన అవకతవకల మీద విచారణ చేయించడానికి ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌ను నియమించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఈ ప్రభుత్వం ఎట్లా తయారయింది అంటే, పేద వాళ్లకు కేటాయించిన ఇళ్ల మీద కూడా విచారణ చేసి, వారిని ఇళ్లు లేని పరిస్థితికి తీసుకుని వస్తున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను-- అధికారం మీ చేతుల్లో ఉంది. ఏవైనా కంప్లయింట్స్ వస్తే, వాటిని వెరిఫై చేయండి, యాక్షన్ తీసుకోండి. ఎవరయితే దుర్వినియోగం చేశారో, వారి దగ్గర నుండి అమౌంట్ రికవరీ చేయండి, పనిష్‌మెంట్ ఇవ్వండి, మాకేమి అభ్యంతరం లేదు. ఈ ప్రభుత్వం ఎంక్వయిరీల ప్రభుత్వం . ఇప్పటికే ఆరు ఎంక్వయిరీలు వేశారు. మొన్న పనికి ఆహార పథకం సంబంధించి జనార్దనరెడ్డిని స్పెషల్ రెఫరెన్స్‌గా చూపిస్తూ ఎంక్వయిరీ కమిటీ వేశారు. ఈ రోజున కుప్పం నియోజకవర్గాన్ని స్పెషల్ రెఫరెన్స్‌గా తీసుకున్నారు. రేపొద్దున దేవేందర్‌గౌడ్‌ను కూడా స్పెషల్ రెఫరెన్స్‌గా చూపిస్తూ కమిటీ వేయవచ్చు. అంటే ఈ హౌజ్‌లో ఎవరయితే సమర్థవంతంగా గట్టిగా మాట్లాడుతారో, వారి మీద మీరు రాజకీయ కక్ష తీర్చుకోవాలనుకుంటున్నారు. దానికే మీ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు తప్ప, అధికారాన్ని మంచి కార్యక్రమాలకు ఉపయోగించుకోలేకపోతున్నారు. మీకు అధికారాన్ని ఇచ్చింది ప్రజలకు మంచి కార్యక్రమాలు చేపట్టడానికి తప్ప, కక్ష సాధింపు చర్యలకు కాదనే విషయం తెలుసుకోవాలి. మీరు ఏ ఎంక్వయిరీ కావాలంటే ఆ ఎంక్వయిరీ వేసుకోండి. మేము భయపడే సమస్యే లేదు. మీరేమి చేసుకున్నా మేము భయపడము. మేము అడిగింది ఒక్కటే --ఈ రోజున స్థానిక సంస్థలు ఉన్నాయి. 1989 నుండి 94 వరకు మీరు తప్పు చేశారని మేము, 1994 నుండి 2004 వరకు మేము తప్పు చేశామని మీరు మాట్లాడుతున్నారు. ఎం.ఎల్.ఏ.లకు కోటా ఇచ్చే సంప్రదాయము మీ సి.ఎం. దగ్గర నుండే వచ్చింది. అందుకనే అడుగుతున్నాను, గతంలో కూడా ఒక మాట చెప్పారు, ఇళ్లు క్యాన్సిల్ చేస్తామని. ఒక విషయం ఆలోచిస్తే, రాష్ట్రంలో ఎవరికైతే ఇళ్లు కావాలో, ఎవరికయితే అవసరం ఉందో, ఆ పేద వారి లిస్టును తయారుచేయండి, ఆర్డర్ ఆఫ్ ప్రయార్టీ పెట్టండి, ఆ విధంగా పెట్టి, ఈ ఆరోపణలకు ఫుల్ స్టాప్ పెట్టి, ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని స్థానిక సంస్థలకు ఇవ్వండి. ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా చాలా స్పష్టంగా చెప్పారు. స్థానిక సంస్థలకు మేము అన్ని అధికారాలు ఇస్తామని చెప్పి మీరు మాట్లాడారు. మేమూ మాట్లాడాము. దానికి కట్టుబడి ఉందాము. ఇద్దరము కలిసి స్థానిక సంస్థలను బలోపేతం చేద్దామని మనవి చేస్తున్నాను.....

(అంతరాయం )

రెండవ విషయము, పేద వారికి ఇళ్లు ఇస్తామని ఒక ఎగ్జాంపుల్ కూడా చెప్పారు. ఆనాడు నవంబర్‌లో గవర్నమెంట్ వస్తే, మార్చి నాటికి ఇళ్లను క్యాన్సిల్ చేశారని చెప్పారు. నేను ముఖ్యమంత్రిగా ఉండి వాటిని క్యాన్సిల్ చేయించానని చెప్పారు. వాస్తవమే. ఎవరయితే ఇళ్లు కట్టుకోలేదో, అటువంటి వాటిని క్యాన్సిల్ చేశాము. ఈ రోజు మీరు వచ్చి రెండు నెలలే అయింది. ఈ రెండు నెలల్లో పేద వారికి కేటాయించిన ఇళ్లు రద్దు చేసి, 2 లక్షల 26 వేల మందికి మీరు అన్యాయం చేస్తున్నారు. పేదవారు ఆందోళనలు చేస్తున్నారు. నేను మళ్లీ మిమ్మల్ని ఒకసారి కన్సిడర్ చేయని కోరుతున్నాను. పేద వారి ఇళ్ల కేటాయింపును స్థానిక

సంస్థలకు ఇవ్వనందుకు, అదే మాదిరిగా 2 లక్షల 26 వేల మంది పేద వారికి ఇళ్లను కేటాయించేందుకు నిరాకరించినందుకు, ఇచ్చిన ఇళ్లను క్యాన్సిల్ చేసినందుకు నిరశనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ కె. రోశయ్య : దీని మీద చాలా డిటేల్డ్‌గా చర్చ జరిగింది. ఎవరి అభిప్రాయాలు వారు చెప్పారు. వారొక మాట అన్నారు, మా మీద కోపంతో ఇళ్లు రద్దు చేయబోకండని. పొరపాటున కూడా అటువంటి కోపతాపాలతో ఆలోచించే ధోరణి ఈ ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను అధ్యక్షా .

మ. 2.10

కోపంతో కాదు. మామూలుగా గైడ్ లైన్సు ప్రకారం ఇళ్లు కట్టుకోవాలి. ఎలాట్‌మెంటు ఇచ్చారు. కట్టుకోలేదు. కట్టుకోని వాళ్లకు ఇంట్రెస్టు లేదని, కాబట్టి రద్దు చేసి, అర్హులైన పేదవారికి ఇస్తామన్నాం. ఇంకోటి కాదు. సభ్యులు తిరిగి ఎన్నిక అయి, నియోజకవర్గాలలో శాసనసభ్యుల కోటా కింద ఇచ్చేది మీరే ఇవ్వండన్నాము. కాని మేమే తీసుకుని పంచుకుంటామని అనలేదు. రీజనబుల్‌గా ఉండమని అంటున్నాము. పేద వారి మీద కోపం కాదు. బాధ ఏమిటంటే, తల దాచుకునే పేద వారి వద్ద కూడా వెయ్యో, రెండు వేలో రూపాయలను గుంజారన్న ఆరోపణలు పుంఖానుపుంఖాలుగా వస్తున్నాయి. కాబట్టి ఆ దుర్మార్గం మీద విచారణ చేస్తామని అంటున్నాం. పేద వాళ్ల నోట్లో మట్టి కొట్టే దళారుల మీద ఎంక్వయిరీ వేస్తున్నాం. అంతే కాకుండా పేద వారికి న్యాయం జరగడానికి ముందు కాలంలో ఇటువంటి తప్పిదాలు జరగకుండా ఉండటానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఎవరి మీదా కోపం కాదు. 1989 నుంచి విచారణ అన్నారు. 1989 కాదు, మరో 6 సంవత్సరాలు ముందుకు వెళ్లి, 1983 నుంచి విచారణ చేయిస్తాము. ప్రభుత్వం అందుకు సంసిద్ధంగా ఉంది. ఆ అధికారికి చెబుతాము. హౌసింగ్ లోపల ఉండే ఈ అవకతవకల గురించి విచారణ చేయమని ఆ అధికారికి చెబుతాము. ఈ ప్రోగ్రాములో పేద వాళ్లకు న్యాయం జరగాలి. ఆ డిమాండు మేము అంగీకరిస్తున్నాము. మంచి ఇళ్లు కట్టి ఇవ్వాలని, దోపిడీ ఉండకూడదన్నది ఉద్దేశ్యం . 1989 అన్నారు, 1983 నుంచి అంగీకరిస్తున్నాము. 1983 నుంచి హౌసింగులో జరిగిన వ్యక్తుల పైన, దోపిడీ పైన, అక్రమాల పైన, డబ్బు ఉన్న వాళ్లు పేద వాళ్లుగా నమోదు చేసుకుని, రెండంతస్తులు కట్టుకుని, ఒకే పేరుతో నలుగురు అన్నదమ్ములు, జుబ్లీహిల్సులో బంగళాలు కట్టుకున్న వాళ్లని అన్నీ విచారణ చేయిస్తాము.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 19th of July, 2004.

(Then the House adjourned at 2.12 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 19th of July, 2004.)